ప్రజాహితమే మా అభిమతం
సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
గురువారం, 01 మే 2025
సంపుటి: 16 | సంచిక: 122
పేజీలు: 08 | వెల: రూ.2:00
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
WWW.SAKSHYAM.COM



## సింగిల్ బెంచ్ ఉత్తర్వులు రద్దుచేయం

### టీజీపీఎస్సీ పిటిషన్‌పై హైకోర్టు స్పష్టీకరణ

హైదరాబాద్,ఏప్రిల్30(సాక్ష్యం): తెలంగాణలో గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపి వేయాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. గ్రూప్ 1 వ్యవహారంపై టీజీపీఎస్సీ అప్పీల్‌పై హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులును రద్దు చేయాలంటూ టీజీపీఎస్సీ

మిగతా 2 లో..



## సీఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ


### అభినందనలు తెలిపిన మాజీ సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్,ఏప్రిల్30(సాక్ష్యం): రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి పదవీవిరమణ చేయడంతో.. రామకృష్ణారావును ప్రభుత్వం నూతన సిఎస్ గా నియమించింది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు

మిగతా 2 లో..

# జనాభా లెక్కలతోనే కులగణన

- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం
- వివరాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్
- పలు రాష్ట్రాల్లో సర్వే అస్పష్టతగా ఉందని వ్యాఖ్య
- సరిహద్దు ఉద్రిక్తతతో పాటు పలు అంశాలపై చర్చ



న్యూఢిల్లీ,ఏప్రిల్30(సాక్ష్యం): దేశంలో కులగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని నిర్ణయించింది. జనాభా లెక్కల్లోనే కులగణను చేర్చుతామని కేంద్రం ప్రకటించింది. కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించిందని, ఆయా రాష్ట్రాల్లో చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నేడు కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీనిసూపర్ కేబినెట్‌గా వ్యవహరిస్తారు. బుధవారం జరిగిన భేటీలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ.. కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించా యన్నారు. ముఖ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజకీయ

మిగతా 2 లో..

## కులగణనకు తెలంగాణ రోల్ మోడల్

- తమ డిమాండ్‌కు కేంద్రం తొలగ్గింది
- విపక్ష నేత రాహుల్ వ్యాఖ్యలు
- కులగణనపై తెలంగాణ మాట చెల్లింది
- కేంద్ర నిర్ణయంతో రాహుల్ విజన్ సాకారం
- కేంద్రానికి సీఎం రేవంత్ కృతజ్ఞతలు

న్యూఢిల్లీ,ఏప్రిల్30(సాక్ష్యం): కులగణన చేపట్టాలన్న తమ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదని విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కింపుతో పాటు- కుల గణన చేస్తామని బుధవారం సంచలన ప్రకటన చేసింది. అయితే, ఈ నిర్ణయంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కాంగ్రెస్ ఒత్తిడి మేరకే కేంద్రం తలొగ్గిందని, కుల గణనకు అంగీకరించిందని ఆయన అన్నారు. మేము కుల గణన నిర్వహిస్తామని పార్లమెంట్‌లో చెప్పాము. 50 శాతం రిజర్వేషన్ పరిమితిని కూడా రద్దు చేస్తామని అన్నాము. నరేంద్రమోడీ కేవలం 4 కులాలు ఉన్నాయని మాత్రమే చెప్పేవారు. ఏం జరిగిందో తెలియదు కానీ, 11 ఏళ్ల తర్వాత కులగణనను ప్రకటించారని అన్నారు. కులగణనపై ఎంత -టైమ్ పడుతుందో కావాలని, దీనిపై మరింత తెలుసుకోవాలని అనుకుంటున్నామని అన్నారు. ఇది మొదటి అడుగు మాత్రమే అని, తెలంగాణ కుల గణన కేంద్ర ప్రభుత్వానికి ఒక నమూనాలా, బ్లూ ప్రింట్‌గా

మిగతా 2 లో..






## తెలంగాణ ఇస్తే పదేళ్లు దోపిడీ చేశావ్

- మళ్లీ మమ్మల్నే విలన్ అంటావా?
- ఏం చేస్తున్నామో.. చేస్తలేమో సభకు వస్తే కదా తెలిసేది
- కేసీఆర్ విమర్శలను తిప్పికొట్టిన సీఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్30(సాక్ష్యం: భారాస రజతోత్సవ సభకు తాము సంపూర్ణంగా సహకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ఇలా ఎప్పుడూ చేయలేదన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన బసవేశ్వర 892 జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. పదో తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల భారాస రజతోత్సవ వేడుకల్లో మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలపై సీఎం దీటుగా స్పందించారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల వద్దకు ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ పథకాలు నిలిపివేసినట్లు కేసీఆర్ చెబుతున్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, ప్రజాపాలన ఆగిందా? అని

మిగతా 2 లో..

## బంకర్‌లో దాక్కున్న ఉగ్రవాది హాఫీద్ సయీద్

- భారీగా భద్రత కల్పించిన పాక్ ప్రభుత్వం
- ఎల్‌వోసి వద్ద వరుసగా పాక్ కవ్వింపులు
- ధీటుగా జవాబు ఇస్తున్న భారత్ సైన్యం



ఇస్లామాబాద్,ఏప్రిల్30(సాక్ష్యం: భారత మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, లష్కరే తోయిబా చీఫ్, ముంబై దాడుల సూత్రధారి హాఫీజ్ సయీద్‌కి పాకిస్తాన్ భారీ ఎత్తున భద్రత కల్పిస్తోంది. తన ఇంట్లోనే ఉన్న బంకర్లో అతను దాక్కున్నాడు. అతనికి ప్రభుత్వం కూడా భారీగా భద్రత కల్పించింది. పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడింది లష్కరే ప్రాక్సీ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాదులే అని తేలింది. . పహల్గామ్ దాడి తర్వాత భారత టార్గెట్‌లో ఖచ్చితంగా హాఫీజ్ సయీద్ ఉన్నాడని తెలిసి పాకిస్తాన్ ప్రభుత్వం, ఐఎస్ఐ అతడికి హై లెవల్

మిగతా 2 లో..



## బాలికలదే పైచేయి..

- తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల
- 92.78శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత
- ఫలితాల్లో 94.26 శాతంతో బాలికల పైచేయి
- మహబూబాబాద్ ఫస్ట్.. వికారాబాద్ లాస్ట్
- ఫలితాలు విడుదల చేసిన సీఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్30(సాక్ష్యం: తెలంగాణలో పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. టెన్త్ ఫలితాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బుధవారం రవీంద్రభారతిలో విడుదల చేశారు. 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గతేడాది కంటే 1.47 శాతం అధికంగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరిగిన పది పరీక్షలకు దాదాపు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. రవీంద్రభారతిలో నిర్వహించిన

మిగతా 3 లో..

## తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు

### విభజన చట్టం ప్రకారం పెంచాలన్న పిటిషనర్
### విచారణ చేసి తీర్పు రిజర్వ్‌చేసిన సుప్రీంకోర్టు



**తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య పెంపు విషయంలో సుప్రీంకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ విషయంపై దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టి, తీర్పును రిజర్వు చేసింది. ఈ కేసు రాజకీయ, రాజ్యాంగ దృష్ట్యా రెండు రాష్ట్రాలకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్, 2014లోని సెక్షన్ 26 ప్రకారం, ఏపీ, తెలంగాణలో అసెంబ్లీ సీట్ల సంఖ్యను పెంచాలని చట్టం సూచిస్తుంది. ఈ నిబంధన అమలు చేయాలని కోరుతూ డాక్టర్ కె. పురుషోత్తమ్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ చట్టం ప్రకారం, రెండు రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల, రాజకీయ ప్రాతినిధ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గాల సంఖ్యను సమీక్షించి పెంచాల్సి ఉంటుంది.**

న్యూఢిల్లీ,ఏప్రిల్30(సాక్ష్యం): గత కొన్నేళ్లుగా ఈ నిబంధన అమలు కాకపోవడంతో ఈ పిటిషన్ దాఖలైంది.డాక్టర్ పురుషోత్తమ్ రెడ్డి తన పిటిషన్‌లో కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం సెక్షన్ 26ను అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఈ నిబంధనను అమలు చేయాలని కేంద్రానికి, ఎన్నికల సంఘానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. ఈ విషయంపై గతంలో కూడా సుప్రీంకోర్టులో చర్చలు జరిగినప్పటికీ, తాజా విచారణ అంశం చర్చనీయాంశంగా మారింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కె.సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌పై విస్తృతంగా వాదనలు చేసింది. పిటిషనర్ తరఫున వాదిస్తూ, రెండు రాష్ట్రాల్లో జనాభా వృద్ధి, భౌగోళిక అవసరాల ఆధారంగా అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంచడం తప్పనిసరి అని ప్రస్తావించారు. ఏపీలో ప్రస్తుతం 175 అసెంబ్లీ సీట్లు-, తెలంగాణలో 119 సీట్లు- ఉన్నాయి. ఈ సంఖ్యను పెంచితే, ప్రజాప్రతినిధుల సంఖ్య పెరిగి, రాజకీయ ప్రాతినిధ్యం మరింత సమర్థవంతంగా ఉంటుందని వాదించారు.

## నగర పోలీసు కమిషనరేట్ పునః వ్యవస్థీకరణ

- పలు కీలక నిర్ణయాలు తీసుకున్న పోలీస్ శాఖ
- రెండు అదనపు లా అండ్ ఆర్డర్ జోన్‌ల ఏర్పాటు
- పలు పోలీస్‌స్టేషన్ల పేర్లు మార్పు
- వివరాలు వెల్లడించిన సీపీ సీవి ఆనంద్

హైదరాబాద్,ఏప్రిల్30(సాక్ష్యం): హైదరాబాద్ నగర పోలీసు కమిషనరేట్ పునః వ్యవస్థీకరణలో భాగంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కొత్త నిర్ణయాలు, వాటి వివరాలను నగర పోలీస్ కమిషన్ సివి ఆనంద్ తెలిపారు. హైదరాబాద్ నగర పోలీసు కమిషనరేట్‌ను 35 సంవత్సరాల తర్వాత పోలీసు పునః వ్యవస్థీకరణ చేయడానికి ఉత్తర్వులు చేసారు. ఈ క్రమంలో పలువురు సిఐలను భారీగా బదిలీ చేశారు. కొత్త ఉత్తర్వుల ప్రకారం రెండు అదనపు లా అండ్ ఆర్డర్ జోన్‌లు (సౌత్ ఈస్ట్,సౌత్ వెస్ట్), 11 కొత్త లా అండ్ ఆర్డర్ డివిజన్‌లు, ఒకటి అదనపు ట్రాఫిక్ జోన్ (ట్రాఫిక్ 3),

మిగతా 3 లో..



## జాతీయ భద్రతా సలహా బోర్డు ఏర్పాటు

### అలోక్ జోషి ఛైర్మన్‌గా నియామకం

న్యూఢిల్లీ,ఏప్రిల్30(సాక్ష్యం): కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రతా సలహా బోర్డును ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బోర్డు దేశ భద్రతా వ్యవహారాలపై సలహాలు, సిఫార్సులు అందించే ఉన్నత స్థాయి సంస్థగా పనిచేయనుంది. ఈ బోర్డుకు మాజీ రా చీఫ్ అలోక్ జోషిని ఛైర్మన్‌గా నియమించారు.

మిగతా 2 లో..

# సంపాదకీయం

## కార్మికుల స్వేదానికి వెలకట్టని చట్టాలు !

మేడే అనగానే గుర్తుకు వచ్చేది కార్మిక వర్గమే. వారు లేనిదే పరిశ్రమలు లేవు..జీవనం లేదు.. అయినా ఏటా మేడేలు జరుపుకుంటున్నా వారిని ఆదరించే తీరులో మాత్రం చిత్తశుద్ధి కానరావడం లేదు. వారిని నేటికి బానిసలు గానే చూస్తున్న తీరు దారుణం. కార్మిక వర్గాన్ని అక్కున చేర్చుకోవాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. చట్టాలు పరిశ్రమల యాజమాన్యాలకు చుట్టాలుగా మారుతున్నాయి. కనీస వేతనాలు, అమలు కావడం లేదు. పనిదినాలు, పనిగంటలు అన్నవి లేకుండా పోతున్నాయి. దేశంలో కార్మికులను అణచివేసే రాక్షస యాజమాన్యాలకే ప్రభుత్వాలు అండగా ఉంటున్నాయి. వారికి ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్న కారణంగా, కార్మికసంక్షేమం అన్నది మేడిపండు చందంగా మారింది. కార్మికుల పోరాటాల్లో నుంచి మేడే పుట్టినా...నిత్యం వారికే అన్యాయం జరుగుతోంది. వారినే యాజమాన్యాలు చులకన చేస్తున్నాయి. ఏటా మేడేలు జరుపుకుంటున్నా స్వేదం చిందిస్తున్న కార్మికులను ఇంకా బానిసలుగా చూస్తున్న ఘటనలు కోకొల్లలు. ముఖ్యంగా కార్పొరేట్ రంగం విస్తరించిన తరవాత కార్మికుల జీవితాలకు, జీతాలకు విలువ లేకుండా పోయింది. ప్రధానంగా పనిదినాలు, పనిగంటలు అన్నవి మృగ్యం అయ్యాయి. నిబంధనల మేరకు అనే పద్దతి పోయింది. కంపెనీల నిబంధనల మేరకు పనిచేయాల్సి వస్తోంది. కార్మికచట్టాలు అన్నీ చూడడానికి ఉన్నా, అమలు మాత్రం కావు. ఏవైనా ఫిర్యాదులు చేసినా పట్టించుకోరు. ఇకపోతే శ్వేదం చిందిస్తూ మిద్దెలు,మేడెలు కడుతున్నా..వారికి కనీసం గూడు ఉండడం లేదు. వారి పిల్లలకు చదువూసంధ్యా దక్కడం లేదు. వ్యవసాయం నుంచి అన్నిరంగాల్లో వారి చెమట లేకుండా ఏ పనీ జరగడం లేదు. సర్వసంపదలు సృష్టించే శ్రామికవర్గం అన్నది గుర్తింపు లేకుండా పోయింది. శ్రమజీవులు ప్రపంచ వ్యాప్తంగా తమ సత్తా ఏమిటో చాటారు.కార్మికులు తమ స్వేదాన్ని రక్తంగా చిందించి లాభాలు తెచ్చి పెడుతున్నా, నేటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదు.ఎన్నో పోరాటాల ద్వారా కార్మిక హక్కులు సాధించుకున్నా.. నేటికీ అవి అమలు కావడం లేదు. 8 గంటల పని హక్కు కోసం ఆనాటి ప్రభుత్వాల మెడలు వంచి పని గంటల హక్కు సాధించారు. తమ హక్కుల సాధన కోసం వందలాది మంది ప్రాణాలు అర్పించారు. పని ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు ఉండడం లేదు. తమ డిమాండ్లపై నినదించిన వారిని తక్షణం ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారు. ఉద్యోగాలు తొలగించినా... నోటీసులు ఇవ్వకున్నా కార్మిక సంక్షేమ శాఖ చూసీచూడనట్లుగా ఉంటోంది. ఇకపోతే మరీముఖ్యంగా ఆడవాళ్లు వేధింపులు ఎదుర్కోవాల్సి వస్తోంది. తమపై అధికారులు వారిని సెక్స్ బానిసలుగా చూస్తున్నారు. ఇది చాలా తీవ్రమైన విషయం దీని ఇంకా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే కార్మికుల పిల్లలకు విద్యా,ఉద్యోగ సౌకర్యాల కల్పన లేదు. వారికి ఆరోగ్య సమస్యలపై పెద్దగా స్పందించడం లేదు. అలాగే అర్థాంతరంగా కంపెనీలను, సంస్థలను మూసేసి కార్మికలు నోట్లో మట్టికొడుతున్నా కార్మిక చట్టాలు పనిచేయడం లేదు. నేటికీ ఇంకా ఫ్యూడల్ భావాల నుంచి యాజమాన్యాలు బయటపడడం లేదు. మారిన ప్రపంచ పటంలో మారుతున్న కాలంలో ఇంకా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నారు. కార్మికులను అణచివేసేందుకు యాజమాన్యాలు కొత్తకొత్త పద్ధతులను అనుసరిస్తున్నాయి. యాజమాన్యాలకు వత్తాసు పలికే బూర్జువా విధానాలను ప్రభుత్వాలు విడనాడాలి. అప్పుడే మేడేకు సార్థకత చేకూరుతుంది. పారిశ్రామికీకరణ తరవాత కూడా మార్పులు రావడం లేదు. కార్మికులకు హక్కులు లేకుండా చేస్తున్న యాజామన్యాలకు అనుగుణంగా చట్టాలు తీసుకుని రావడం దారుణం. ఈ పరిస్థితులనుంచి బయటపడాలి. పక్కాగా శ్రామిక చట్టాలు అమలు చేసి వారికి అండగా నిలవాలి. కార్మిక హక్కులు, పోరాటాలు, త్యాగంతోనే సాధ్యం అయ్యాయి. కానీ ప్రభుత్వాలు కార్పోరేట్ కంపెనీల మోచేతి నీళు తాగుతూ..కార్మికులకు ద్రోహం చేస్తున్నాయి. ఇవాళ మనం చూస్తున్న ఈ ప్రపంచం, అభివృద్ధి అంతా కూడా కార్మికుల శ్వేదం చిందిస్తేనే సాధ్యం అయ్యిందన్న విషయం మరచిపోతున్నాం. కార్మికవర్గం లేకుంటే తమకు పురోగతి లేదన్న భావనలో లేరు. పారిశ్రామిక విప్లవం ప్రారంభదినాల్లో కార్మికులను బానిసల వలే పని చేయించారు. కార్మికులు రోజుకు 16 నుంచి 20 గంటల వరకు పని చేసేవారు. అయితే చైతన్యం పెరగడంతో మెల్లగా 19వ శతాబ్దం ప్రారంభం నుంచి కార్మికులు తిరుగుబాట్లు ప్రారంభించారు. ఆనాడు కార్మికులకు ఎటువంటి భద్రత గాని, సౌకర్యాలు గాని వుండేవి కాదు. ఫ్యాక్టరీల్లో గాలి, వెలుతురు సౌకర్యాలు మృగ్యం. కార్మికులకు యంత్రాల నుండి రక్షణ లేదు. తరచుగా ప్రమాదాలకు గురై మరణించే వారు. కార్మికులు అమానుష శిక్షలకు గురవుతుండేవారు. కార్మికులు తమ పీడనకు వ్యతిరేకంగా యంత్రాలను ధ్వంసం చేసేవారు. ఈ విధ్వంసకాండ బ్రిటన్లో ప్రారంభమైంది. యంత్రాలను విచ్ఛిన్నం చేసేవారికి మరణశిక్ష విధిస్తూ బ్రిటన్లో చట్టం చేసారు. ఈ దుస్థితి నుంచి బయట పడడానికి పోరాటం సల్పడం ఒక్కటే మార్గమని కార్మికవర్గం అర్థం చేసుకుంది. కార్మిక వర్గం చైతన్యవంతంగా వున్న దేశాల్లో ట్రేడ్ యూనియన్ల నిర్మాణం ప్రారంభ మైంది. 1806లో అమెరికాలోని ఫిలడెల్ఫియా కార్మికులు సమ్మె చేశారు. ఫిలడెల్ఫియా నగరంలో 'మెకానిక్స్ యూనియన్' పేరుతో కార్మిక సంఘాన్ని స్థాపించారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల్లో కార్మికులు సంఘాలను నిర్మించుకొని పోరాటాలు సాగించారు. ట్రేడ్ యూనియన్ల మహత్తర శక్తిని చూసి పాలకులు హడలెత్తిపోయారు. 1886 చికాగో కార్మికుల పోరాటం,884 అక్టోబర్లో అమెరికా, కెనడాల ఆర్గనైజ్డ్ ట్రేడ్ అండ్ లేబర్ యూనియన్ల నాలుగవ మహాసభ జరిగింది. 1886 మే నుండి 8 గంటల పని చట్టబద్ధమైన పనిదినంగా వుంటుందని తీర్మానం చేసింది. మే 1వ తేదీన సమ్మె చేయాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చింది. 'మనిషి జీవితంలో రోజులో 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల దినచర్య' అనే శాస్త్రీయ పద్ధతి కోసం పోరాడాలని నిర్ణయించారు. ఈ పిలుపుకు అశేషమైన స్పందన వచ్చింది. వేలాది మంది కార్మికులు అనేక సంస్థలు '8 గంటల పని దినం' కోసం మే1వ తేదీన సమ్మెలో పాల్గొన్నారు. 1889లో ప్యారిస్లో జరిగిన సోషలిస్టు ఇంటర్నేషనల్ మొదటి కాంగ్రెస్ మేడేను అంతర్జాతీయ కార్మికదినంగా అమలు చేయాలని తీర్మానాన్ని రూపొందించింది. అప్పటి నుంచి మేడేను అధికారికంగా కార్మికలోకం జరుపుకుంటోంది. ఆతరవాత జరిగిన పరిణామాల నేపథ్యంలో కార్మికవర్గ కార్యక్రమాలు బాగా పెరిగాయి. ఈ అనుభవాను గుర్తించినా రానురాను ఈ ఆధునిక యుగంలో కార్పోరేట్ కంపెనీలన్నీ ప్రభుత్వాలతో కుమ్మక్కయి కార్మికులను అణచి వేస్తున్నారు. ఈ క్రమంలో మరో కార్మికోద్యమానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. ప్రభుత్వాలు మేల్కొని అప్రమత్తంగా ఉండకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదు.

## పాక్ ఆక్రమి కాశ్మీర్ స్వాధీనమే సమస్యకు పరిష్కారం

### బ్రిటిష్ ఎంపీ లార్డ్ మేఘనాథ్ దేశాయ్ అభిప్రాయం

**న్యూఢిల్లీ,ఏప్రిల్30(సాక్ష్యం):** పాక్ ఆక్రమిత కాశ్మీర్ను స్వాధీనం చేసకోవడమే కాశ్మీర్ సమస్యకు పరిష్కారమని భారత సంతతికి చెందిన బ్రిటిష్ ఎంపీ లార్డ్ మేఘనాథ్ దేశాయ్ అభిప్రాయపడ్డారు. ఉగ్రవాదులను శిక్షించడానికి, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే.. భారత్ కఠినంగా జవాబివ్వాలని కోరారు. పీఓకే ఎప్పటికీ భారత్దే అని మేఘనాథ్ దేశాయ్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడిని దేశ ప్రజలంతా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై తాజాగా భారత సంతతికి చెందిన బ్రిటిష్ ఎంపీ లార్డ్ మేఘనాథ్ దేశాయ్ స్పందించారు. కశ్మీర్ వివాదాన్ని పూర్తిగా రూపుమాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్ను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని భారత ప్రభుత్వానికి సూచించారు. అదొక్కటే అన్ని సమస్యలకు పరిష్కారమన్నారు. పహల్గాంలో పర్యాటకులపై జరిగిన దాడి చాలా క్రూరమైనదని ఆవేదన వ్యక్తంచేశారు. కశ్మీర్ వివాదంలో ఈ ఘటనే చివరిది కావాలని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తాను నమ్ముతున్నానని అన్నారు. కశ్మీర్లో ఉన్న సమస్యల్ని శాశ్వతంగా పరిష్కరిస్తానని ప్రధాని ఇప్పటికే పలుమార్లు చెప్పారని గుర్తు చేశారు. పహల్గాం ఉగ్రదాడి నేరస్థులకు కఠిన శిక్ష విధించాలని తాము భారత్ను కోరుతున్నట్లు– బ్రిటన్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ పేర్కొంది. ఉగ్రవాద నిర్మూలనలో న్యూఢిల్లీకి తాము ఎప్పటికీ అండగా ఉంటామని తెలిపింది. పహల్గాం ఘటనకు వ్యతిరేకంగా ఇటీవల లండన్లో భారతీయులు నిరసన చేపడుతున్న సమయంలో అక్కడి పాకిస్థాన్ హైకమిషన్ అధికారి వారిని బెదిరిస్తున్నట్లు– ఉన్న వీడియో తమను ఆందోళనకు గురి చేసిందని తెలిపింది. దీనిపై విచారణ జరుపుతున్నామని వెల్లడించింది. ఇరుదేశాలతో తమకు సత్సంబంధాలు ఉన్నందున వారి మధ్య ఉద్రిక్తతలు చెలరేగాలని తాము కోరుకోవట్లేదని పేర్కొంది. కశ్మీర్ ప్రజల నిర్ణయాన్ని పరిగణనలోకి తీసుకొని.. వారు ఎదుర్కొంటు–న్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడాన్ని భారత్–పాక్ తమ బాధ్యతగా భావించాలని సూచించింది.

# జనాభా లెక్కలతోనే కులగణన

**మొదటిపేజీ తరువాయి..**

కారణాల వల్ల వాటిని చేపట్టారని విమర్శించారు. ఇందులో పారదర్శకత లేదన్నారు. కేవలం రాజకీయకారణాలతో చేసినందున స్పష్టత లేదన్నారు. అందుకే తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల పక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. దేశ రక్షణకు సంబంధించి ముఖ్యంగా దృష్టిపెట్టిన కేంద్ర మంత్రివర్గం ఈ అంశంతో పాటు, దేశ వ్యాప్తంగా, వివిధ రాష్ట్రాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి కూడా నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. జనాభా లెక్కల్లో భాగంగా కులగణన కూడా చేస్తామని కేంద్రం పేర్కొంది. పారదర్శకంగా కులగణన జరగాలని కేంద్రం భావిస్తోంది. ఇందు కోసం సర్వేలపై ఆధారపడకుండా జనాభాలెక్కలలోనే ఈ విషయం నిర్ధారణ చేసుకుంటే సామాజిక సమతుల్యతకు ఆస్కారం లభిస్తుందని కేంద్రం నిర్ణయానికి వచ్చింది. వివిధ రాష్ట్రాల్లోని కాంగ్రెస్ సర్కార్లు తీసుకొచ్చే సర్వేలు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయని, దీని వల్ల సమాజ శ్రేయస్సు దెబ్బతినే అవకాశం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. అందుకే తదుపరి జనాభా లెక్కల్లో కుల సర్వేను కూడా చేర్చాలని కేబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడిన విషయం తెలిసింది. భారత్–పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. గత రెండు రోజులుగా దిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో రక్షణమంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధ దళాధిపతులతో సమావేశం జరిగింది. ఇదే క్రమంలో బుధవారం భద్రతపై కేబినెట్ కమిటీ, అనంతరం రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ జరిగింది.

## బంకర్లో దాక్కున్న ఉగ్రవాది హఫీద్ సయీద్

**మొదటిపేజీ తరువాయి..**

సెక్యూరిటీని కల్పించినట్లు– తెలుస్తోంది. పాకిస్తాన్ పంజాబ్ రాజధాని లాహోర్లోని జన సాంద్రత ఎక్కువగా ఉండే ఒక ఏరియాలో హఫీజ్ సయీద్ నివసిస్తున్నాడు. సాధారణంగా, ఉగ్రవాదులు మారుమూల ప్రాంతాల్లో ఉంటారు. అయితే, హఫీజ్ సయీద్ మాత్రం బిజీ ఏరియాలో నివసిస్తున్నాడు. అతడి నివాసంలో మసీదు, మదర్సా ఉన్నాయి. అతడి కోసం ఒక ప్రైవేట్ పార్కు కూడా ఉన్నట్లు– నిఘా వర్గాలు గుర్తించాయి. పాకిస్తాన్ ప్రభుత్వ భద్రతలో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది అత్యంత విలాసవంతమైన జీవితం గడుపుతున్నాడు. హఫీస్ సయీద్ ఉంటున్న భవనం కింద బంకర్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇన్నాళ్లు హఫీజ్ సయీద్ జైలు ఉన్నాడని పాకిస్తాన్ బుకాయిస్తూ వస్తోంది. కానీ, అతను మాత్రం దర్జాగా అతడి నివాసం నుంచే ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగిస్తున్నాడు. గత నెలలో, హఫీజ్ సయీద్ సన్నిహితుడు అబూ ఖతల్ హత్య తర్వాత పాకిస్తాన్ హఫీజ్ సయీద్కి భద్రతను కట్టు–దిట్టం చేసింది. పహల్గామ్ దాడి నేపథ్యంలో ఈ భద్రతను మరింత పెంచినట్లు– తెలుస్తోంది. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ అతడి నివాసాన్నే సబ్ జైలుగా మార్చింది. సయీద్ బాహ్య ప్రాంతాలకు వెళ్లకుండా ఐఎస్ఐ



అతడిని నిరోధిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు తెలిపాయి.జమ్మూకశ్మీర్లో పాకిస్తాన్ కవ్వింపు చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎల్వోసీ వెంబడి పాక్ సైన్యం కాల్పులకు తెగబడుతున్నది. దీంతో అప్రమత్తమైన భారత సైన్యం పాక్కు ధీటుగా బదులిస్తున్నారు. ఈ నెల మంగళ–బుధ వారాల్లో నౌషేరా, సుందర్బానీ, అఖ్నూర్ సెక్టార్లలో నియంత్రణ రేఖ వెంబడి పాకిస్తాన్ ఆర్మీ రెచ్చగొట్టేలా కాల్పులు జరిపాయి. భారత ఆర్మీ సైనికులు వేగంగా స్పందించి ధీటు–గా బదులిచ్చిందని సైన్యం పేర్కొంది. భారత్ – పాకిస్తాన్ మధ్య జమ్మూకశ్మీర్ ప్రాంతంలోని సరిహద్దును వేరు చేసే సైనిక నియంత్రణ రేఖ లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద పాక్ వరుసగా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడం ఇది ఆరోసారి. ఈ నెల ఏప్రిల్ 22న పహల్గాంలో పాక్ ఉగ్రవాదులు 26మంది పర్యాటకులపై కాల్పులు జరిపి అత్యంత కిరాతకంగా చంపారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఎలోవోసీ వెంబడి పాక్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉన్నది. ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ భయాందోళనకు గురవుతున్నారు. ప్రతిరోజూ ఆ దేశానికి చెందిన మంత్రలు భారత్తో పాటు– దాడుల గురించే మాట్లాడుతూ వస్తున్నారు. ఈక్రమంలో ఆ దేశ సైన్యం సైతం సరిహద్దుల వెంట నిరంతరం కాల్పులు విరమణను ఉల్లంఘిస్తూ వస్తున్నది. ఈ క్రమంలోనే వరుసగా ఆరవ రోజు కాల్పులు జరుపుతూ వచ్చింది.

## కులగణనకు తెలంగాణ రోల్ మోడల్

**మొదటిపేజీ తరువాయి..**

మారవచ్చని ఆయన అన్నారు. కుల గణనకు ఈ ప్రభుత్వానికి మేము మద్దతు ఇస్తున్నామని, కుల గణనకు రెండు ఉదాహరణలు ఒకటి తెలంగాణ, రెండోది బీహార్ అని, ఈ రెండింటి మధ్య చాలా తేడా ఉందని రాహుల్ చెప్పారు. కుల గణన ద్వారా రిజర్వేషన్లు మాత్రమే కాదని, కొత్త అభివృద్ధి నమూనాను తీసుకురావడమే తమ దృక్పథమని అన్నారు. దేశంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు వారి భాగస్వామ్యం ఎంత అనేది కుల గణన ద్వారా కనుగొనబడుతుందని చెప్పారు. ఆర్టికల్ 15(5) ప్రకారం, ప్రైవేట్ విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు ఇప్పటికే చట్టంగా ఉందని, ఎన్డీయే బీజేపీ ప్రభుత్వం దీనిని అమలు చేయాలని రాహుల్ గాంధీ కోరారు. ఉగ్రవాదంపై కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ కేంద్రాన్ని కోరారు. పెహల్గామ్ దాడికి పాల్పడినవారు సరైన మూల్యం చెల్లించుకోవాలని, ఉగ్రవాదంపై పోరుకు తమ మద్దతు ఉంటు–ందని చెప్పారు. ప్రధాన మంత్రి ఊగిసలాడకూడదని, అరకొర చర్యలు తీసుకోరాదని, పెహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారిని అమరవీరులుగా గుర్తించాలని కోరారు. ఈ విషయాన్ని బాధిత కుటు–ంబీకులు తన ద్వారా తెలియజేయాలని విజ్ఞప్తి చేసినట్లు– వెల్లడించారు. కుల గణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర క్యాబినెట్కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం నిర్ణయంతో రాహుల్ గాంధీ విజన్ సాకారం కాబోతోందని పేర్కొన్నారు. రాహుల్ విపక్షంలో ఉండి కూడా కేంద్ర విధానాన్ని ప్రభావితం చేశారు. దేశంలో కులగణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే. రాహుల్ విజన్తో రాష్ట్రంలో కులగనణ చేపట్టాం. కులగణన కోసం కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాడింది. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు దిల్లీలోనూ ఆందోళన చేశారు. తెలంగాణ చేసింది.. దేశం అనుసరిస్తోందని మరోసారి రుజువైందని అన్నారు.కులగణనపై కేంద్రం తీసుకున్న నిర్ణయంపై తాజాగా స్పందించారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా కులగలను చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని, భారత్ జోడో యాత్రలో చెప్పిన మాట ప్రకారం కులగణన చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం అసెంబ్లీ తీర్మానం చేశామని, ప్రతిపక్షంలో ఉన్న రాహుల్ గాంధీ విజన్ అమలులోకి వచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ నిర్ణయాన్ని దేశం అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందని, కులగణన చేయాలని కేంద్ర నిర్ణయించడానికి స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. ఈ విషయమై సీఎం ప్రధాని మోడీకి, కేంద్ర మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే జాతీయ జనగణన లో కుల గణన చేర్చడం తెలంగాణ ప్రభుత్వ విజయం అని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కుల గణన రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరిగి చట్టం చేసి 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి పంపింది. కేంద్ర ప్రభుత్వం బీసీ లకు తెలంగాణ లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశామని పొన్నం తెలిపారు. కులగణన చేసి తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారిందని, ఇప్పుడే కేంద్ర ప్రభుత్వ జన గణన ద్వారా జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని ప్రకటించింది. ఇది తెలంగాణ ప్రభుత్వ, ప్రజల విజయమని ఆయన అన్నారు. 1931లో బ్రిటిష్ కాలంలో జాతీయ స్థాయిలో కుల గణన జరిగిందని.., ఇది రాష్ట్ర ప్రభుత్వ విజయం సహకరించిన ముఖ్యమంత్రికి ,ఉప ముఖ్యమంత్రికి సహచర మంత్రులకు, పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయం ఆలస్యమైన చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలని, రాబోయే జనగణనలో కుల గణన చేస్తామని చెప్పడం బలహీన వర్గాల మంత్రిగా మీకు అభినందనలు కృతజ్ఞతలు అంటూ వ్యాఖ్యానించారు.

## తెలంగాణ ఇస్తే పదేళ్లు దోపిడీ చేశావ్

**మొదటిపేజీ తరువాయి..**

ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా? అని మండిపడ్డారు. విప్లవకారుడు అంటే తుపాకీ పట్టుకోవాల్సిన అవసరం లేదని, విప్లవాత్మక మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ పై బసవేశ్వరుడు ప్రభావం ఎక్కువని సీఎం అన్నారు. ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్దేలా ప్రతిపక్ష వ్యవస్థ ఏర్పాటు–చేసుకున్నామని అలాగే, ప్రజల అభివృద్ధి జీవన ప్రమాణాలు పెంచేలా రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నట్లు– ఆయన తెలిపారు. శాసన సభలో సభ నాయకుడిగా నేను, మంత్రులం అంతా పాల్గొన్నామని తెలిపారు. అయితే, నిన్నగాక మొన్న ఒకాయన వరంగల్ లో సభ పెట్టిండని, అయితే మాకేం అభ్యంతరం లేదన్నారు. ఇక సభకు ఎన్ని వందల బస్సులు అడిగితే అన్ని ఇవ్వండి అని మంత్రి పొన్నంకి చెప్పానని, అధికార పక్షమే కాదు.. ప్రతిపక్ష పార్టీ కూడా ఉండాలని అందుకు సహకరించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయితే, సభలో ప్రజల సమస్యలు ఏదైనా ప్రస్తావించారా..? మా లోపాలు చెప్పినవా..? మంచిని అభినందించావా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి జీత భత్యాలు తీసుకుంటు–న్నారు.. ఏ చట్టంలో ఉన్నది, జీతాలు తీసుకుని పని చేయడం అని అంటూనే.. అన్ని వసతులు అనుభవిస్తూ, ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా అంటూ మండి పడ్డారు. అసెంబ్లీకి తాను రాను.. పిల్లల్ని పంపిస్తా అంటాడని సీఎం పేర్కొన్నారు. అయితే, మీరెందుకు మరి ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం..? మీకు ఎక్కడిది మమ్మల్ని అడిగే హక్కు.. ప్రతిపక్ష హోదా నీకు ఎందుకు? ఫార్మ్ హౌస్ లో పడుకుని ఏం సందేశం ఇస్తున్నారు? అధికారంలో ఉంటే చెలాయిస్తాం.. లేదంటే అసెంబ్లీకే రాను అంటే ఎట్లా? మేము ఇచ్చినవి అగినయి అంటున్నావు.. ఏమి అగినయని సీఎం ప్రశ్నించారు .మీరు సభకు రారు... కాబట్టి మేం ఏం చేస్తున్నామో ఎట్లా తెలుస్తుంది? మీరు ఏ మత్తులో జోగుతున్నారో తెలియదు.. విద్వేష పూరిత ప్రసంగం చేసి.. ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారాని సీఎం రేవంత్ ఆగ్రహించారు. పదేళ్లు మేమే అధికారంలో ఉంటాము.. అదే పదేళ్లు ఫార్మ్ హౌస్ లోనే ఉంటావు.. తర్వాత నీ చరిత్ర ఫార్మ్ హౌస్ లోనే పరిసమాప్తం అంటూ ఎద్దేవా చేసారు. మీ కుటుంబం పదేళ్లు దోచుకోలేదా..? దేని మీద చర్చ చేద్దామో చెప్పు, సభ పెడదాం రా.. ప్రతిపక్ష నాయకుడిగా నిర్ణయాల్లో తప్పులు ఉంటే చెప్పండి సరిదిద్దుకుంటామని సీఎం మాట్లాడారు. అలాగే విషం చిమ్మే మాటలు వద్దు, ఆయన మాటల్లో, కండ్లల్లో విషం.. విచక్షణ ఉండాలి కదా... ఏం మాట్లాడుతున్నామో అని అన్నారు. మేము తెలంగాణ ఇస్తే.. పదేళ్లు దోచుకుని మమల్ని విలన్ అంటున్నావని ఫైర్ అయ్యారు. ప్రజలు అనాలి.. మీరు తెలంగాణ ఇస్తే... ఆయన ఆగం చేశారని మమ్మల్ని అనాలి, నువ్వు కాదని సీఎం అన్నారు.



## సింగిల్ బెంచ్ ఉత్తర్వులు రద్దుచేయం

**మొదటిపేజీ తరువాయి..**

పిటిషన్ దాఖలు చేయగా.. అందుకు సీజే ధర్మాసనం నిరాకరించింది. సింగిల్ బెంచ్లో విచారణ దృష్ట్యా జోక్యం చేసుకోలేమని సీజే ధర్మాసనం స్పష్టం చేసింది. అనంతరం విచారణను గురువారానికి వాయిదా వేసింది. గ్రూప్ 1 మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం సరిగా చేయలేదని, పరీక్ష కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని పిటిషనర్లు ఆరోపించారు. దీనిపై ఇటీ-వల విచారణ చేపట్టిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ధర్మాసనం.. నియామకాలు తాత్కాలికంగా నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ధ్రువపత్రాల పరిశీలన చేసుకునేందుకు మాత్రం అవకాశం కల్పించింది. అయితే, ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ సీజే ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేసింది.

## సీఎస్గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

**మొదటిపేజీ తరువాయి..**

నిర్వర్తిస్తున్నారు. వచ్చే ఆగస్టులో ఆయన పదవీ విరమణ చేయనున్నారు. ఆయన తన సర్వీసులో నల్లగొండ జాయింట్ కలెక్టర్గా, గుంటూరు జిల్లా కలెక్టర్గా, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ జనరల్గా, 2016 నుంచి ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. 2021 నుంచి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న కుడ్లిగి రామకృష్ణారావు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సిఎస్ శాంతికుమారితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. కొత్త సిఎస్కు ఆమె అభినందనలు తెలిపారు.



## జాతీయ భద్రతా సలహా బోర్డు ఏర్పాటు

**మొదటిపేజీ తరువాయి..**

జాతీయ భద్రతా విషయాల్లో అనుభవం ఉన్న అలోక్ జోషి నాయకత్వంలో ఈ బోర్డు దేశ భద్రతా వ్యూహాలను మరింత బలోపేతం చేయనుంది. ఈ బోర్డులో మొత్తం ఏడుగురు సభ్యులు ఉంటారు, వీరంతా తమ రంగాల్లో అనుభవజ్ఞులైన రిటైర్డ్ అధికారులు. సైనిక సేవల నుంచి రిటైరైన మాజీ వెస్టర్న్ ఎయిర్ కమాండర్ ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, మాజీ సదరన్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఏకే సింగ్, రియర్ అడ్మిరల్ మాంటీ– ఖన్నా ఈ బోర్డులో సభ్యులుగా నియమితులయ్యారు. వీరి సైనిక నైపుణ్యం, వ్యూహాత్మక దృష్టి బోర్డు నిర్ణయాలకు బలాన్ని చేకూర్చనుంది. అలాగే, ఇండియన్ పోలీస్ సర్వీస్ నుంచి రిటైరైన రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్ కూడా బోర్డు సభ్యులుగా ఎంపికయ్యారు. వీరు దేశీయ భద్రత, లా అండ్ ఆర్డర్ విషయాల్లో తమ అనుభవాన్ని అందించనున్నారు. ఇండియన్ ఫారిన్ సర్వీస్ నుంచి రి–టైరైన బీ వెంకటేష్ వర్మ కూడా ఈ బోర్డులో సభ్యుడిగా ఉంటారు. ఆయన అంతర్జాతీయ వ్యవహారాలపై నైపుణ్యం బోర్డుకు అదనపు సేవలను అందించనున్నారు. అలోక్ జోషి వంటి అనుభవజ్ఞులైన నేత ఛైర్మన్గా ఉండటం వల్ల ఈ బోర్డు నిర్ణయాలు బహుముఖ సభ్యుల నైపుణ్యం ఉన్న ఈ బోర్డు విభిన్న దృక్కోణాలతో సమస్యలను పరిశీలించే సామర్థ్యాన్ని కల్గి ఉంటుంది. సైనిక, పోలీస్, విదేశాంగ వ్యవహారాల్లో అనుభవం ఉన్న ఈ సభ్యులు కలిసి దేశ భద్రతా విధానాలను రూపొందించడంలో, అమలు చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ బోర్డు ఏర్పాటు– ద్వారా కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రతపై తన నిబద్ధతను మరోసారి గుర్తు చేస్తుందని చెప్పవచ్చు.ఈ బోర్డు ఏర్పాటు దేశ భద్రతా వ్యవస్థలో ఒక కీలక నిర్ణయంగా చెప్పవచ్చు. ఎందుకంటే దేశం ఎదుర్కొంటు–న్న సవాళ్లు, అంతర్జాతీయ రాజకీయాలు, సైబర్ భద్రత, ఉగ్రవాద బెదిరింపులు వంటి అంశాలపై ఈ బోర్డు సమగ్ర విశ్లేషణలు, సలహాలు అందించనుంది.



## కార్మికుల శ్రేయస్సు, అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

### మేడు శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్30(సాక్ష్యం): అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 'మే' డే సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వ పాలనలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ స్ఫూర్తి అన్ని రంగాలకు విస్తరిస్తుందని, కార్మికులకు సముచిత గౌరవం లభిస్తుందని అన్నారు. శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వామ్యులని.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం శ్రామికుల అభ్యున్నతికి దోహదపడుతుందని ఆయన అన్నారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. 'మే' డే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. అధికారం చేపట్టిన వెంటనే అసంఘటిత రంగంలో పని చేస్తున్న గిగ్ వర్కర్ల కోసం 5 లక్షల ప్రమాద బీమా అమలు చేసిందన్నారు. తెలంగాణ గిగ్, ఎ÷-లాట్ ఫాం వర్కర్స్ సంక్షేమ బిల్లు - 2025 త్వరలో తీసుకవస్తామన్నారు. ఉత్పత్తి, సేవారంగాలను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం, ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలను అందుకుంటూ విజయవంతంగా అమలవుతుందని చెప్పారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తున్నదని సీఎం పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను భర్తీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ దేశానికే తలమానికంగా ఉన్న సింగరేణి కార్మికులకు దసరా, దీపావళి పండుగలకు ముందే బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 5 వేలు చొప్పున బోనస్ ఇవ్వడంతో పాటు-, పలు బ్యాంకుల సహకారంతో కార్మికులకు కోటి రూపాయల బీమా సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. గల్ఫ్ దేశాల్లో పని చేసే తెలంగాణ కార్మికుల సంక్షేమానికి ప్రవాసీ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. తెలంగాణ కార్మికులు ఆయా దేశాల్లో ఏ కారణంతో మరణించినా.. వారి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. చేనేత కార్మిక కుటుంబాలను ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు రుణమాఫీ అమలు చేశామన్నారు.

## కులగణన నిర్ణయం కాంగ్రెస్‌కు చెంపపెట్టు

### 48 ఏళ్ల పాలనలో కులగణను పట్టించుకోని కాంగ్రెస్

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ బిజెపి ఎంపి ఈటెల రాజేందర్

హైదరాబాద్,ఏప్రిల్30(సాక్ష్యం): కేంద్రం చేపట్టబోతున్న కులగణన కాంగ్రెస్ రాజకీయాలకు చెప్పపెట్టులాంటిదని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఈ ప్రకటన బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు గౌరవాన్ని కలిగించడమే కాకుండా.. చరిత్రాత్మక నిర్ణయంగా పేర్కొన్నారు. ఈటల మాట్లాడుతూ.. స్వతంత్ర భారతదేశంలో 48 ఏళు పాలించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ బీసీల జనగణన చేపట్టలేదని, అణగారిన వర్గాలకు ఛాంపియన్‌లా నటిస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీల ఓట్లను మాత్రమే కొల్లగొట్టారని కాంగ్రెస్ ను విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు తగిన చర్యలు తీసుకోకుండా, ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత కంటతడి పారిస్తుండటం దారుణమని ఆయన వ్యాఖ్యానించారు. భారతీయ జనతా పార్టీ 2014లో ఓబీసీ వర్గానికి చెందిన వ్యక్తిని ప్రధాని చేయడం ద్వారా చరిత్ర సృష్టించింది. అలాగే 2021లో ఆదివాసి వర్గానికి చెందిన బిడ్డను రాష్ట్రపతిగా నియమించింది. ఇది బీజేపీ అణగారిన వర్గాల పట్ల ఉన్న కట్టుబాటుకు నిదర్శనం అని అన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ కేంద్ర మంత్రివర్గంలో సామాజిక న్యాయం ఎలా ప్రతిబింబించిందో వివరించారు. 27 మంది ఓబీసీలు, 12 మంది ఎస్సీలు, 8 మంది ఎస్టీలు, 5 మంది మైనారిటీ-లు ఇలా మొత్తం 60 శాతం మంది అణగారిన వర్గాలకు చెందిన వారే మంత్రివర్గంలో ఉన్నారని వివరించారు. దేశవ్యాప్తంగా కులగణన జరగడం కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు- లాంటిదే అని విమర్శించారు. ఇది ఓబీసీలకు గుర్తింపు కలిగించే చర్యగా అభివర్ణించారు. రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగ అవకాశాల్లో ఈ వర్గాలకు మరింత ప్రాధాన్యం కలుగుతుందని తెలిపారు. కేంద్రం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులకి కృతజ్ఞతలు తెలుపుతూ, బీజేపీ మాత్రమే అణగారిన వర్గాలకు నిజమైన అండగా నిలుస్తోందని ఈటల రాజేందర్ స్పష్టంగా తెలిపారు. ఇది ఒక దృఢమైన రాజకీయ ప్రకటనగా మాత్రమే కాకుండా, సామాజిక న్యాయానికి మార్గదర్శకంగా నిలిచే చర్యగా విపక్షాలపై విమర్శలు చేస్తూ ఈటల అభిప్రాయపడ్డారు.

## కాళేశ్వరంపై విమర్శలు మానండి

### నిరుపయోగ ప్రాజెక్టుగా చిత్రీకరణ తగదు

### ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్,ఏప్రిల్30(సాక్ష్యం): తెలంగాణ అంటేనే ఒక గొప్ప చరిత్ర.. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యాక రాష్ట్రానికి మరో చరిత్ర సృష్టించిందని, కానీ కాంగ్రెస్ పాలకులు దీనిని విఫల ప్రాజెక్టుగా చూపాలని చేస్తున్న ప్రయత్నాలు ఫలించవని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. కాళేశ్వరం ద్వారా మన సత్తా ఏమిటో కెసిఆర్ రుజువు చేశారని అన్నారు. రాష్ట్రంలో ఒక అద్భుతం కాళేశ్వరంతో సాక్షాత్కరించిందని, ఎండా కాలంలోనూ చెరువుల్లో నీటిని నింపిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. రాష్ట్ర ప్రజలను ఉన్నత స్థాయిలో నిలబెట్టాలన్న కేసీఆర్ ఆకాంక్షకు ప్రతిరూపంగా ప్రాజెక్టు నిర్మాణం సాగిందని అన్నారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుతోనే 70 ఏళ్లు దరిద్రం వదలిందని అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ఉత్తర తెలంగాణలో 37 లక్షల ఎకరాలకు సాగునీరు నిరంతరం అందుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కడుతుంటే కాంగ్రెస్ వాళ్లు అప్పులు చేసి కట్టడం కూడా గొప్పేనా అంటూ హేళన చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు నీటిని చూసి కళ్లు కుడుతున్నాయని అన్నారు. భవిష్యత్ తరాలు కేసీఆర్‌ను అపర భగీరథుడిగా చెప్పుకుంటాయని అన్నారు. అన్నారం, మేడిగడ్డ, కన్నెపల్లి, సుందిళ్ల ఈ మారుమూల గ్రామాలు నిన్నటి వరకు బాహ్య ప్రపంచానికి తెలియదని, ఈరోజు ఆ పల్లెల గురించి ప్రపంచం చెప్పుకుంటుందంటే ఆ గొప్పతనమంతా కేసీఆర్‌దే అన్నారు. 70 ఏళ్లుగా ఈ ప్రాంతాల మీదుగా గోదావరి జలాలు వృథాగా వెళ్లి సముద్ర గర్భంలో కలుస్తుంటే చూసుకుంటూ కూర్చున్న కాంగ్రెసోళ్లు ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు కడితే.. విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా మత్స్యకారులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నారని, ఇప్పుడు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి ప్రాంతాలు ఎలా ఉన్నాయో అంతకంటే ఎక్కువ రెట్టింపు కాళేశ్వరంతో రూపురేఖలు మారుతాయన్నారు. రాష్ట్రంలోని అన్ని కుల వృత్తులకూ ఆర్థిక వనరులను సమకూర్చాలన్నదే కేసీఆర్ లక్ష్యమ న్నారు. అందులో భాగంగానే రూ. 5 వేల కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేశారన్నారు. ఎండాకాలంలో గొర్రెలు వాతావరణాన్ని తట్టుకునేలా ఈ దాణా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక విమర్శకు పదను పెట్టిందని అన్నారు. కాళేశ్వరంపై విమర్శలు మాని ఆ నీటిని ఉపయోగించాలని అన్నారు. ఏవైనా రిపేర్లు ఉంటే చేయాలని అన్నారు. అంతేగాని దానిని నిరుపయోగం చేసి నీటి సమస్యకు కారణం కారాదని అన్నారు.

## మోహన్ బాబుకు సుప్రీం షాక్

న్యూఢిల్లీ,ఏప్రిల్30(సాక్ష్యం: సినీనటుడు మంచు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో షాక్ తగిలింది.. 2019 ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కేసులో స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.. అయితే, ఈ కేసు విచారణకు హాజరుకాకుండా స్టే ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్‌లో దాఖలు చేశారు మోహన్‌బాబు.. మే 2న విచారణాధికారి ముందు ఖచ్చితంగా హాజరు కావాలని జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.. ఇక, ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.. ధర్నా జరిగినప్పుడు వ్యక్తిగతంగా అక్కడ ఉన్నారు కదా..? అని మోహన్‌బాబు తరపు న్యాయవాదిని జస్టిస్ బేలా త్రివేది ప్రశ్నించారు.. అయితే, తాను కాలేజీ నడుపుతున్న 75 సంవత్సరాల వ్యక్తి అని.. ప్రైవేట్ వ్యక్తులపై ఎన్నికల ప్రవర్తనా నియామవాళి వర్తించదని మోహన్ బాబు వాదించారు.. ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం తాము చేసిన ధర్నా ఎంసీసీ పరిధిలోకి రాదని.. చార్జ్‌షీట్‌లోనూ ఎంసీసీ ఉల్లంఘన కేసు తమపై మోపారని సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు మోహన్ బాబు తరపు న్యాయవాది.. అయితే, ఈ కేసులో తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది సుప్రీంకోర్టు..

# బాలికలదే పైచేయి..

మొదటిపేజీ తరువాయి..

కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులతో కలిసి సీఎం విడుదల చేశారు. ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గతేడాది కంటే ఈసారి 1.47



శాతం అధికంగా ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. 94.26 శాతం మంది బాలికలు ఉత్తీర్ణత కాగా.. 91.32 శాతం మంది బాలురు పాసయ్యారు. అత్యధికంగా గురుకుల పాఠశాలల్లో 98.7 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. ప్రైవేటు- పాఠశాలల్లో 94.21 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఈసారి సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లను ఎస్ఎస్‌సీ బోర్డు ఇచ్చింది.పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు జరుగుతాయని ఎస్ఎస్‌సీ బోర్డు ప్రకటించింది. ఫీజు చెల్లింపునకు తుది గడువు మే 16గా నిర్ణయించారు. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు మే 15వరకు అవకాశం కల్పించారు. ఇందుకోసం సబ్జెక్టుకు రూ.500 చొప్పున చెల్లించి రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. సబ్జెక్టుకు రూ.వెయ్యి చొప్పున చెల్లించి రీవెరిఫికేషన్‌కు దరఖాస్తుకు అవకాశం కల్పించారు. ఈ ఏడాది రెండు ప్రైవేటు- పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా పాస్ కాలేదు. ఈ ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లాలో అత్యధికంగా 99.29శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. వికారాబాద్‌లో అతి తక్కువగా 73.97శాతం ఉత్తీర్ణత నమోదైంది.

పదో తరగతిలో ఈసారి కొత్తగా సబ్జెక్టుల వారీగా మార్కులతో పాటు గ్రేడింగ్ కూడా ఇచ్చారు. ఈ విధనంగా మార్కుల మెమోలు జారీ చేయనున్నారు. మార్కుల మెమోలపైనా సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడ్ పొందుపరిచారు విద్యార్థి పాసయ్యారా..? ఫెయిల్ అయ్యారా...? అనేది మాత్రమే ఫలితాలలో కనిపిస్తుంది. ఇంకా బోధనేతర కార్యక్రమాల (కో కరిక్యులర్ యాక్టివిటీ-స్)లో విద్యార్థులకు గ్రేడ్లు ఇస్తారు. ప్రస్తుతం సిబిఎస్ఇలో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లను ముద్రిస్తున్నారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రించారు.

## కులగణన సర్వే చారిత్రక నిర్ణయం

### కాంగ్రెస్ ఏనాడూ నిర్వహించలేక పోయింది

### మోడీ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు

### కేంద్రమంత్రి బండి సంజయ్



హైదరాబాద్,ఏప్రిల్30(సాక్ష్యం): దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు- కుల గణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సాహసోపేత నిర్ణయం తీసుకున్న ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలగబోతోందని, అత్యంత శాస్త్రీయంగా కేంద్రం నిర్వహించే ఈ సర్వేలో కులాల వారీగా ఎంత జనాభా ఉందో నిక్కచ్చిగా తెలుతుందని.. తద్వారా ఏ కులానికి నష్టం వాటిల్లకుండా రిజర్వేషన్ల అమలులో న్యాయం జరిగే అవకాశముందని వివరించారు.ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ విజయమంటూ ఆ పార్టీ నేతలు ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటని అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ కుల గణనకు వ్యతిరేకి. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఏనాడూ దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించకపోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. జనగణన సమయంలో కూడా కులాన్ని చేర్చలేదుని.. కులగణన చేపట్టాలంటూ 2010లో దేశవ్యాప్తంగా చాలా రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తే ఈ అంశంపై మంత్రుల బృందాన్ని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. కానీ, కుల గణనకు బదులుగా సర్వే మాత్రమే నిర్వహించాలని నిర్ణయించిందే తప్ప శాస్త్రీయ పద్దతిలో కులగణన నిర్వహించనే లేదు. కేవలం ఓటు- బ్యాంకు రాజకీయాల కోసమే కులగణన అంశాన్ని కాంగ్రెస్ లేవనెత్తుతుందే తప్ప ఆ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు. మోడీ సర్కార్ నిర్ణయం కాంగ్రెస్ ఘనతే అయితే డూప్లికేట్ గాంధీల ఏలుబడిలో కులగణన ఎందుకు చేయలేదో సమాధానం రాహుల్ గాంధీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు.తెలంగాణసహా కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన ఈ కులగణన సర్వేలో పారదర్శకత లేనేలేదని అన్నారు. రాజకీయ లబ్ది కోసమే సర్వేలు నిర్వహిస్తూ తమకు అనుకూలమైన కులాల జనాభా పెంచుతూ, ఇతర కులాల జనాభాను తగ్గించే చూపే ప్రయత్నం చేశాయని.. తద్వారా సమాజంలో కులాల మధ్య కుమ్ములాటలు, అస్థిర పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ- రాబోయే జనాభా లెక్కింపులో కుల గణనను చేర్చాలని ఈరోజు నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. కేంద్ర నిర్ణయాన్ని రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, కుల సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు స్వాగతిస్తూ సహకరించాలని విజ&ఞప్తి చేస్తున్నట్లు- తెలిపారు.

## డిగ్రీలు వస్తున్నా... స్కిల్స్ ఉండడం లేదు

### అందుకే స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం

### న్యాక్ కార్యక్రమలో మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్30(సాక్ష్యం): ప్రస్తుత పోటీ ప్రపంచంలో కష్టపడి చదివి డిగ్రీ తీసుకొని బయటకు వచ్చిన యువతకు స్కిల్స్ ఉండటం లేదని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన చెందారు. యువతలో స్కిల్స్ పెంచేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని అందు కోసమే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని అన్నారు. నేషనల్ అకాడమి ఆఫ్ కన్స్ట్రక్షన్ న్యాక్ లోబుధవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కోమటి రెడ్డి ముఖ్య అథిదిగా హాజరయ్యారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీ÷-న్ ను, సోలార్ రూఫ్ టాప్, స్పేస్ అకాడమి డబ్బింగ్ స్టూడియో ను, సి ఎస్ ఆర్ కింద ఐసీఐసీఐ బ్యాంక్ ఏర్పాటు చేసిన 100 కె వి సోలార్ ప్లాంట్ ను మంత్రి ప్రారంభించారు. సినిమా కోర్సులు నేర్చుకున్న 22 మంది బ్యాచ్ కు ఆయన సర్టిఫికెట్ లు అందచేశారు. ఈ సందర్భంగా కోమటి రెడ్డి మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగుమే పెద్ద సమస్యగా మారిందని, ఉద్యోగాలు లేక యువత మాదక ద్రవ్యాలకు బానిస అవుతుందని అన్నారు. నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనేందుకు యువతకు వివిధ రంగాలలో స్కిల్ యూనివర్సిటీ- శిక్షణ ఇస్తుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కి సీఎం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మహిళలకు ఇళ్ళ నిర్మాణంలో మేస్త్రి ట్రైనింగ్ ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ళ స్కీమ్ కింద చేపట్టే నిర్మాణాలు వారితోని చేయిస్తున్నామని కోమటిరెడ్డి అన్నారు. సినిమా టెక్నీషియన్ కు న్యాక్ లో శిక్షణ ఇస్తామని ఈ విషయంలో త్వరలో దిల్ రాజు , సినిమా వాళ్ళ తో సమావేశం ఏర్పాటు చేస్తున్నారన్నారు. నల్గొండ లో స్కిల్ -ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు- చేశామని ప్రతి ఏటా 10 వేల మందికి -ట్రైనింగ్ ఇస్తూ 100 శాతం జాబ్ ప్లేస్ మెంట్ కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. న్యాక్ ఎండి ఆర్ అండ్ బి స్పెషల్ సెక్రటరీ హరిచందన మాట్లాడుతూ స్కిల్ - ట్రైనింగ్ అనేది డిగ్రీ కాదని ఇది ఒక కోర్స్ అనే విషయం గమనించాలని నిత్యం స్కిల్స్ నేర్చుకుంటూ ఉండాలని అన్నారు. గత ఏడాది లో వివిధ కోర్స్ లో 25 వేల మందికి ట్రైనింగ్ ఇచ్చామని ఈ సంఖ్య ను రానున్న రోజుల్లో పెంచు తమని హరిచందన అన్నారు. ఇందులో 99 శాతం మందికి పెద్ద కంపెనీలు ఉద్యోగాలు ఇచ్చాయని తెలిపారు. రాష్ట్రంలో 10 ఉమ్మడి జిల్లా లో న్యాక్ రీజనల్ కేంద్రాలు కూడా ఏర్పాటు- చేశామన్నారు. ఇతర రాష్ట్రాలు, దేశాల కు చెందిన వాళ్ళు న్యాక్ లో శిక్షణ తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఐసీఐ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## నగర పోలీసు కమిషనరేట్ పునః వ్యవస్థీకరణ

మొదటిపేజీ తరువాయి..

మరో 11 లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లు (మొత్తం 71), 13 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లు (మొత్తం 31) ఏర్పాటు చేసినట్లు- తెలిపారు. అలాగే నగరంలో ఉన్న 7 జోన్‌లకు 7 మహిళా పోలీస్ స్టేషన్‌లతో మహిళా భద్రతా విభాగం, ప్రత్యేక సైబర్ క్రైమ్ యూనిట్, ఐటీ- వింగ్, నార్కోటిక్స్ వింగ్ ఏర్పాటు చేసారు. ఈ మార్పుల కోసం అదనంగా 1200 మంది సిబ్బందిని మంజూరు చేసారు. గత 2 సంవత్సరాలుగా, పోలీసు స్టేషన్ హద్దులపై అలాగే కొత్త పోలీస్ స్టేషన్‌లకు వెళ్లడంలో ఎదురవుతున్న సమస్యలపై ప్రజల నుండి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. ట్రాఫిక్ పోలీసులకు, లా అండ్ ఆర్డర్ పోలీసులకు కొన్ని ప్రాంతాలలో అధికార పరిధిపై గందరగోళం ఉండటం, సైబర్ క్రైమ్ వింగ్‌ను మరింత బలోపేతం చేయవలసిన అవసరం ఉందని చర్చించి నివేదించడంతో ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రభుత్వం పై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా మొత్తం హైదారాబాదు సిటీ పోలీసుకు మంజూరైన 17,020 మంది సిబ్బందిని అంతర్గత సర్దుబాటు, పునః కేటాయింపులు మార్పులతో ప్రతి పాదనలు ప్రభుత్వానికి పంపారు. అందుకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదించింది. ఈ మార్పుల వలన రాబోయే పదేళ్ల వరకు హైదరాబాద్ నగర పోలీసులు బాగా పనిచేయటానికి అనుకూలంగా ఉంటుందని సిపి తెలిపారు. హైదరాబాద్ నగర పోలీసు పరిధిలో 72వ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌గా టోలిచౌకి పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసారు. ఇంతకు ముందు ఉన్న ఫిల్మ్‌నగర్ పిఎస్, మెహదీపట్నం పిఎస్ , గోల్కొండ పిఎస్ పరిధిలో ఉన్న కొన్ని ప్రాంతాలను ఇప్పుడు కొత్తగా ఏర్పాటు- చేసిన టోలిచౌకి పోలీస్ స్టేషన్ పరిధిలోకి తీసుకువచ్చారు. స్థానిక ప్రజలు తొందరగా గుర్తు పట్టడానికి వారికి అనువుగా ఒకటి లా అండ్ ఆర్డర్ డివిజన్ పేరు, మూడు లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లకు స్థానికంగా ప్రసిద్ధి చెందిన అలాగే స్థానిక సూచనలను ప్రతిబింబించేలా పేర్లు మార్చారు. గోల్కొండ డివిజన్‌ను ఇప్పుడు టోలిచౌకి డివిజన్ గాను, సెక్రటేరియట్ పిఎస్‌ను లేక్ పిఎస్‌గా ను, హుమాయున్ నగర్ పిఎస్‌ను మెహదీపట్నం పిఎస్ గాను, షాహినాయత్ గంజ్ పిఎస్‌ను గోషామహల్ పిఎస్‌గా పేరు మార్చారు.లా అండ్ ఆర్డర్ డివిజన్ల ప్రకారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల హద్దులు ఉండాలని ప్రస్తుతము ఉన్న మారేడ్‌పల్లి, బోయిన్‌పల్లి, నారాయణగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను తీసేశారు. ఆగాగే ప్రస్తుతం ఉన్న లా ఆండ్ ఆర్డర్ పోలీసు స్టేషన్ల పరిధి ప్రకారం వాటికి సంబంధించిన ఏరియాల్లో పనిచేయడానికి ట్రాఫిక్ నాంపల్లి



పీఎస్, ట్రాఫిక్ అంబర్‌పేట్ పీఎస్, ట్రాఫిక్ లంగర్ హౌస్ పీఎస్, ట్రాఫిక్ బహదూర్‌పుర పీఎస్, ట్రాఫిక్ నల్లకుంట పీఎస్‌ల పేర్లు మార్చి ట్రాఫిక్ గాంధీ నగర్ పీఎస్, ట్రాఫిక్ ఉస్మానియా యూనివర్సిటీ- పీఎస్, ట్రాఫిక్ కుల్సుంపుర పీఎస్, ట్రాఫిక్ ఛత్రినాకా పీఎస్, ట్రాఫిక్ సైదాబాద్ పీఎస్ లుగా పేర్లు మార్చారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఏర్పాటు చేసారు. ఇందుకోసం ఒక ఇన్స్పెక్టర్, 8 సిబ్బంది ఏర్పాటు- చేయగా.. జువెనైల్ బ్యూరో యూనిట్ కు - ఒక ఇన్స్పెక్టర్ తో 7 మంది సిబ్బంది ఉంటారు అని తెలిపారు. అలాగే ప్రతి లా అండ్ ఆర్డర్ జోన్‌లో ఒక సైబర్ క్రైమ్ సెల్‌లను ఏర్పాటు- చేసారు. ప్రస్తుత, భవిష్యత్ పోలీసింగ్ అవసరాలకు తగిన విధంగా లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగాలకు మంజూరైన సిబ్బంది సంఖ్యతో బలోపేతం చేశారు. పునర్వ్యవస్థీకరణలో జరిగిన మార్పులు అధికార పరిధి పటాలు, సంప్రదింపు, పోలీసు స్టేషన్ వివరాలు, పోలీస్ స్టేషన్ స్థానాలు త్వరలో హైదరాబాద్ సిటీ- పోలీస్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచబడతాయని ఆనంద్ తెలిపారు.


**బహిరంగ ప్రకటన**

నా క్లయింట్ M/s యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుద్రారం బ్రాంచ్, దాని బ్రాంచ్ మేనేజర్ శ్రీ. అవినాష్ వేముల ద్వారా తెలియజేసినట్లుగా, శ్రీ. కె. శివశంకర్ చారి S/o కె. ఈశ్వరయ్య R/o ఫ్లాట్ నెం. 402, రోహిణి రాయల్, హుడా మయూరి కాలనీ, మియాపూర్, హైదరాబాద్, ఫ్లాట్ నెం. 205, రెండవ అంతస్తులో, కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్‌తో సహా 1175.0 చదరపు అడుగుల బిల్ట్ అప్ ఏరియాతో. 20 మార్చి 2014 తేదీ M.O.D డాక్యుమెంట్ నం. 2036 / 2014, తేదీ 20 మార్చి 2014 ద్వారా ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 2034 / 2014 డిపాజిట్ చేయడం ద్వారా బ్యాంకు రుణం పొందారు. పైన పేర్కొన్న ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 2034 /2014, తేదీ 20 మార్చి 2014 బ్యాంకులో తప్పిపోయిందని మరియు నా క్లయింట్ ఎంత ప్రయత్నించినా అది కనుగొనబడలేదని నా క్లయింట్ తెలియజేశారు. నా క్లయింట్ వెంటనే మార్చి 26, 2025న పి.ఎస్. పటాన్‌చెరులోని ఎస్‌హెచ్‌ఓకు ఆ డాక్యుమెంట్ తప్పిపోయినందుకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన తర్వాత ఆ డాక్యుమెంట్ తప్పిపోయిన విషయాన్ని కనిపెట్టడానికి ప్రయత్నాలు జరిగాయి కానీ ఆ డాక్యుమెంట్ జాడ తెలియలేదు. పైన పేర్కొన్న ఆస్తికి సంబంధించి పైన పేర్కొన్న అసలు డాక్యుమెంట్‌ను కనుగొన్న ఎవరైనా/వ్యక్తులు దానిని కింద పేర్కొన్న చిరునామాలో ఉన్న కింద సంతకం చేసిన వారికి వెంటనే అందజేయాలని అభ్యర్థించారు. వారికి తగిన విధంగా రివార్డులు అందజేయ బడతాయి.

సం/-
**ఎం. గోవర్ధన్‌రావు**
న్యాయవాది
ఇం.నం. 3-4-15, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెనుక
కోర్ట్ స్ట్రీట్ బ్రాంచ్, సంగారెడ్డి-502 001
**ఫోన్: 9849085159**



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఏఆర్‌బి,** వర్ధమాన్ బిల్డింగ్, 2వ అంతస్తు, సెవెన్ లవ్స్ చౌక్, శంకర్‌షేఠ్ రోడ్, పూణే-42.
ఫోన్: 020 -26446043/44 ఇమెయిల్: sbi.10151@sbi.co.in.

**చరాస్తుల అమ్మకానికి నోటీసు**
**NCLT హైదరాబాద్ బెంచ్ I నుండి స్వాధీన రసీదు**

**చరాస్తి అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు**

క్రింద వివరించిన చరాస్తి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క సెక్యూర్డ్ క్రెడిటర్‌కు హైపోథెకేటెడ్/చార్జ్ చేయబడిందని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి నోటీసు ఇవ్వబడింది, దీని భౌతిక స్వాధీనం అధీకృత అధికారి, సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా NCLT హైదరాబాద్ బెంచ్-I నుండి 07.05.2024 నాటి ఆర్డర్ ద్వారా **M/s టాల్సన్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ IA No.1671 of 2023 CP(IB) No. 199/7/HDB/2021**లో స్వీకరించబడింది. రికవరీ **రూ. 1,06,77,848.00 (రూపాయలు ఒక కోటి ఆరు లక్షల డెబ్బై ఏడు వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది)** కోసం ఆస్తిని 'ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా', 'ఉన్నది ఉన్నట్లుగా' 'ఏదయితే ఉందో అది' ఆధారంగా 14.05.2025న విక్రయించబడుతుంది. **28-10.2024** నాటికి రూ. **M/s. టాల్సన్ మోటార్స్** నుండి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు చెల్లించాల్సిన వడ్డీ యాదృచ్ఛిక ఖర్చులు మరియు వ్యయాలతో సహా. **రిజర్వ్ ధర రూ. 48,00,000/- (రూపాయలు నలభై ఎనిమిది లక్షలు మాత్రమే మరియు ముందస్తు డబ్బు డిపాజిట్ రూ. 4,80,000/- (రూపాయలు నాలుగు లక్షల ఎనిమిది వేలు మాత్రమే) ఉంటుంది.**

ఈ-వేలం బ్యాంకు ఆమోదించిన సర్వీస్ ప్రొవైడర్ M/s SISL ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా వారి వెబ్ పోర్టల్ **https://baanknet.com**లో నిర్వహించబడుతుంది. ఆసక్తిగల బిడ్డర్లు **https://baanknet.com**లో అందించిన మార్గదర్శకాల ప్రకారం ఈ-వేలం వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని, సర్వీస్ ప్రొవైడర్ సృష్టించిన వర్చువల్ వాలెట్‌లో ఎర్నెస్ట్ మనీ డిపాజిట్‌ను డిపాజిట్ చేయాలి.

లాగిన్ ఐడి పాస్‌వర్డ్‌ను క్రియేట్ చేయడం, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్ పత్రాలను సమర్పించడం, శిక్షణ/ ప్రదర్శన, ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్‌పై నిబంధనలు & షరతులు మొదలైన వాటిలో సహాయం అవసరమైన ఆసక్తిగల బిడ్డర్లు **https://baanknet.com** వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్ **https://www.sbi.co.in/** మరియు వెబ్‌సైట్ **https://baanknet.com**లో అందించిన లింక్‌ను చూడండి.

**పబ్లిక్ ఇ-వేలం తేదీ & సమయం 14.05.2025 మధ్యాహ్నం 12.00 నుండి 3.00 వరకు, ఒక్కొక్కటి 10 నిమిషాల అపరిమిత పొడిగింపు నిబంధనతో.**

ప్రాపర్టీ ఐడి నం. : SBIN10151102024002

**ఆస్తి వివరాలు:**

వెహికల్ టైప్ - మోటారు కారు, రిజిస్ట్రేషన్ నంబర్. TS09FH2250, రిజిస్ట్రేషన్ తేదీ- 20/09/2019,
మేక్/మోడల్ - VOLVO-XC-90-D5 BSIV, Mfg తేదీ- 03/2019, ఛాసిస్ నంబర్. YV1LF68ACK1480602,
ఇంజిన్ నంబర్. 2946405, రంగు- ఒనిక్స్ బ్లాక్

**రిజర్వ్ ధర (రూ.) 48,00,000/-**
**ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (రూ.) 4,80,000/-**
**బిడ్ పెరుగుదల మొత్తం (రూ.) 25,000/-**
**తనిఖీ తేదీ & సమయం : 06.05.2025 ఉదయం 12.00 గంటల నుండి మ॥ 3.00 గంటల వరకు ఎంక్వైరీ- అభయ్ సోమ్‌కువర్, మొబైల్ నంబర్ 8275130684**
**శ్రీ జయరాముడు, 9494431902 & ప్రవీణ్ దల్వీ, CCO మొబైల్ నంబర్ 9881110809**

**స్థలం: పూణే**
**తేదీ: 25.04.2025**

**అధీకృత అధికారి,**
**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**



**ICICI Home Finance** | కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా
బ్రాంచి కార్యాలయం: గ్రౌండ్ ఫ్లోర్, ఉషా కిరణ్ కాంప్లెక్స్, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500003

**ప్రైవేట్ ఒప్పందం ద్వారా స్థిరాస్తుల అమ్మకానికి నోటీసు**

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(8)r/w రూల్ 9 (1)తో చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద ప్రైవేట్ ఒప్పందం ద్వారా స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు
క్రింద పేర్కొన్న తనఖా పెట్టిన ఆస్తి అమ్మకం కోసం ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ICICI HFC) అనేక ఇ-వేలాలను నిర్వహించింది, అయితే, అటువంటి ఇ-వేలాలన్నీ విఫలమయ్యాయి. ఇప్పుడు, ఆసక్తిగల కొనుగోలుదారు కొనుగోలు చేయడానికి రూ. 15,75,000/- ఆఫర్‌తో ICICI HFCని సంప్రదించారు. ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, క్రింద ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం ప్రైవేట్ ఒప్పందం ద్వారా **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి నోటీసు ఇవ్వబడింది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేది & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (డి) | (సి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | అయూబ్ అలీ(రుణగ్రహీత) సుల్తానా బేగం (సహ రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. LHDSK00001499590 & LHDSK00001499606 | ఫ్లాట్ నం. G 2, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ నిలయ టవర్స్, ఇం.నం. 2-206/G2, ఇం.నంబు. 2-206 & 2-204 ఆవరణలో, ప్లాట్ నంబు. 71 & 73/3, ఎస్.నం. 886, వాణినగర్, మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లా, ప్రస్తుతం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా | రూ. 26,14,875/- ఏప్రిల్ 04, 2025 | రూ. 15,75,000/- / రూ. 1,57,500/- | మే 13, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | మే 20, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | మే 19, 2025 సా॥ 04:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in)లో నిర్వహించబడుతుంది.
కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో మే 19, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ (ఇ) ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో మే 19, 2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
పైన పేర్కొన్న ఆసక్తిగల కొనుగోలుదారు అందించే మొత్తం కంటే ఎక్కువ బిడ్‌లను సమర్పించమని సాధారణ ప్రజలను ప్రజలను కోరడం జరుగుతుంది. పైన పేర్కొన్న ఆసక్తిగల కొనుగోలుదారు అందించే మొత్తం కంటే ఎక్కువ బిడ్‌లు ICICI HFCకి అందకపోతే, తనఖా పెట్టిన ఆస్తిని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(8) r/w రూల్ 9 (1) ప్రకారం సదరు ఆసక్తిగల కొనుగోలుదారుకు విక్రయించడం జరుగుతుందని ఇందుమూలంగా తెలియజేయబడింది.
తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.

తేదీ : మే 01, 2025
ప్రదేశం : రంగా రెడ్డి

**అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
CIN Number:- U65922MH1999PLC120106

# బసవేశ్వరుడితోనే సమాజంలో మార్పు :అదనపు కలెక్టర్ నగేష్

ఘనంగా బసవేశ్వర. 892 జయంతి ఉత్సవాలు

మెదక్ జిల్లా ప్రతినిధి, సాక్ష్యం న్యూస్, 30 ఏప్రిల్: బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ నగేష్, ముఖ్య అతిథిగా



పాల్గొని బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మార్పులకు శ్రీకారం చుట్టిన గొప్ప సంస్కర్త మహాత్మా బసవేశ్వరుడని పేర్కొన్నారు. ఆయన బోధించిన అభ్యుదయవాద సంప్రదాయమే నేడు లింగాయత్ ధర్మంగా మారిందన్నారు. 12వ శతాబ్దంలోనే మహిళలకు సముచిన స్థానం కల్పించారని చెప్పారు.బసవేశ్వరుని సేవలను కొనియాడారు సమాజ స్థాపన కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి బసవేశ్వరుని మరి ఆయన చూపిన మార్గంలో మనమందరం నడవాలని కోరారు. మహాత్మ బసవేశ్వరుని జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాయత్ సమాజం ప్రధాన కార్యదర్శి వీరేశం, గౌరవాధ్యక్షులు ఆనందం ,కోశాధికారి ప్రభు ,సలహాదారు సిద్దన్న ,సంగమేశ్వర్,మరియు జంగమ సమాజం గౌరవ అధ్యక్షులు బసవలింగం కోశాధికారి పరమేశ్వర్ ,పట్టణ అధ్యక్షులు భీమప్ప ,సలహా దారులు బసవరాజ్, మహలింగం, మహేష్ సతీష్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో ప్రాధాన్యత ఇవ్వాలి

**ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతికి వినతి**

నర్సంపేట ఏప్రిల్ 30(సాక్ష్యం న్యూస్ ) :
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అర్హులైన నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి మంజూరు చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలో పేదలను నివసించే కాలనీలకు ప్రత్యేక నిధులు కేటాయించి కనీస వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. ఎం సి పి ఐ (యు) ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కలిసి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణం మున్సిపాలిటీగా అప్గ్రేడ్ చెంది జనాభాపరంగా విపరీతంగా పెరుగుతున్నదని అదే స్థాయిలో కనీస వసతులు లేవన్నారు. అందులో ముఖ్యంగా పేదల నివసించే కారల్ మార్క్స్ కాలనీ జ్యోతి బస్ నగర్ తదితర ఏరియాల్లో అంతర్గత రోడ్లు డ్రైనేజీ కాలువలు మంచినీటి నల్లాలు లేక అనేక అవస్థలు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన పేదల కాలనీలో ఈ ప్రభుత్వంలోనైనా మెరుగుపడతాయని ఆశపడితే ఇంతవరకు కనీస



దృష్టి పెట్టకపోవడం ఆందోళనకరమని అలాగే ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో సైతం పారదర్శకత లోపించిందని అర్హులైన నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వకుండా తమ ఇష్టానుసారంగా ప్రక్రియ చేపట్టారన్నారు. ఇది సరైన చర్య కాదని ప్రభుత్వానికి ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్న అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి ప్రాధాన్యత క్రమంలో నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ యుపిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి పట్టణ నాయకులు ముప్పారపు రాజేందర్ బైరబోయిన నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు ఎంతో అభినందనీయం

**లైవ్ బంజారా రాష్ట్ర చీప్ కో ఆర్డినేటర్ గుగులోత్ రమేష్ నాయక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 (సాక్ష్యం న్యూస్)
వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చడంకోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినదనియమని లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర చీప్ కో ఆర్డినేటర్ గుగులోత్ రమేష్ నాయక్ అన్నారు. బుదవారం



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని కూరగాయాల మార్కెట్ రోడ్డు పోస్ట్ ఆఫీస్ దగ్గర బీఎస్పీ జిల్లా ఇంచార్జీ తేజావత్ అభినాయక్ తన తండ్రి తేజావత్ కీమా నాయక్ జ్ఞాపకార్థం తన స్వంత ఖర్చులతో తన కుటుంబ సభ్యులతో కలిసి చలివేంద్రం ఏర్పాటు చేశారు ఈకార్యక్రమానికి గుగులోత్ రమేష్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా గుగులోత్ రమేష్ నాయక్, తేజావత్ అభినాయక్ లు మాట్లాడుతూ నిత్యం వివిధ ప్రాంతాలనుండి మరిపెడ టౌన్ కు ఎన్నో పనుల నిమిత్తం రోజుకు వేలాది మంది వస్తూ పోతూ ఉంటారని ప్రస్తుత వేసవిలో మండుటెండల కారణంగా తాగునీటికి ఇబ్బందులు పడుచున్నారని వారందరి దాహార్తి తీర్చడం కోసం చలివేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో జినక క్రిష్ణమూర్తి, సీతారాం సాదు, బాలోజి సాధు,భాస్కర్, శ్రీకుమార్ , రవి, ప్రవీణ్,సంతోష్, కుటుంబ సభ్యులు విజయ,రంజాన్,చందు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పదవ తరగతి పరీక్ష ఫలితాలు విడుదల

**ఉత్తమ ఫలితాల దిశగా మెదక్ జిల్లా**
**పదవ తరగతి ఫలితాలలో మెదక్ జిల్లాకు 12వ స్థానం**
**జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో 96.87 % తో ఉత్తీర్ణత**

మెదక్ జిల్లా ప్రతినిధి, సాక్ష్యం న్యూస్ 30 ఏప్రిల్:
మంగళవారం పదో తరగతి పరీక్షా ఫలితాలు విడుదలైనాయి ఇందులో మెదక్ జిల్లా గత సంవత్సరం 92.97 శాతం ఉత్తీర్ణత సాధించగా 18 స్థానంలో నిలవగా ఈ సంవత్సరం 96.87 శాతం ఉత్తీర్ణత సాధించి ఇతర జిల్లాలకు పోటీగా 12 స్థానంలో నిలవడం ఉత్తమ ఫలితాల దిశగా సరికొత్త వరవడి దిశగా ముందుకు. పోవడం జరిగిందన్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాలపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ చదువుకునే రోజుల్లో 10వ తరగతి చాలా ముఖ్యమైనదని అందుకే విద్యార్థులు విద్యాసంవత్సరం మొదటి నుంచే సన్నద్ధం అవుతారని అటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ విద్యార్థులకి మంచి విద్యను అందించే ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు . ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి ఉత్తమ ఫలితాలు మెదక్ జిల్లా విద్యాశాఖకు గర్వకారణం అని నవంబర్ ఒకటో తేదీ నుండి ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ నాణ్యమైన గుణాత్మక విద్య బోధించి రోజులో ఒక పూట ప్రత్యేక తరగతుల ద్వారా విద్యాబోధన చేపట్టినట్లు వివరించారు.పదవ తరగతి సిలబస్ డిసెంబర్లో పూర్తి చేసుకోవడం జరిగిందని.జనవరి ఒకటో తేదీ నుండి రెండు పూటలా ప్రత్యేక తరగతులు నిర్వహించడం, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో



ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాలు, సలహాలు సూచనలు పదవ తరగతి ఫలితాలు మెరుగుకు ఎంతగానో ఉపయోగపడ్డాయని అన్నారు..సబ్జెక్టులలో వెనుకబడిన పిల్లలను గుర్తించి ప్రత్యేక తరగతుల ద్వారా ఇంగ్లీష్, గణితం సబ్జెక్టులు బోధించడం జరిగిందని తెలిపారు. ఓటమి గెలుపుకు నాంది అని. 300 ఫెయిల్ అయిన విద్యార్థులు అధైర్య పడకుండా చింతించకుండా ప్రత్యేక తరగతులకు హాజరై రాబోవు సప్లమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించవచ్చు అని మనోధైర్యాన్ని కల్పించారు. పదో తరగతి పాసైన విద్యార్థులను ఇంటర్లో జాయిన్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అత్యుత్తమ ఫలితాల దిశగా విద్యా విధానాలలో సమూల మార్పులు చేసుకుంటూ ముందుకు పోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## హెచ్ఎంఏటి ఆధ్వర్యంలో ఘనంగా హోమియో ఫెస్ట్

హైదరాబాద్(సాక్ష్యం):
హోమియో వైద్య పితామహుడు డా.శామ్యూల్ హనిమన్ 270 వ జయంతిని పురస్కరించుకొని , హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ( హెచ్.ఎం.ఎ.టి ) హైదరాబాద్ వారు నిర్వహించిన ఒక్క రోజు ' హోమియో ఫెస్ట్ 2కె25 ' కార్యక్రమం బుధవారం రోజు ఖైరతాబాద్ లోని ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ ఆడిటోరియం లో ఘనంగా జరిగింది హోమియో ఫెస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కె.ఎన్.ఆర్.ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డా. పి.వి. నందకుమార్ రెడ్డి మరియు సి.బి.ఐ మాజీ ఉప సంచాలకులు శ్రీ వి.వి.లక్ష్మీనారాయణ హాజరయి దీప ప్రజ్వలన చేసి డా.హానిమన్ మరియు డా.ఎన్.రామయ్య చిత్రపటాలకు నివాళులు అర్పించారు.హోమియో వైద్య విద్యార్థుల్లో క్లినికల్ సామర్థ్యాలతో పాటు , సృజనాత్మక శక్తిని పోటీ తత్వాన్ని అలవాటు చెయ్యడమే ఈ హోమియో ఫెస్ట్ ఉద్దేశం అని హెచ్. ఎం.ఎ.టి అధ్యక్షులు డా.కె.గోపాలకృష్ణ , ప్రధాన కార్యదర్శి డా.జి.దుర్గాప్రసాద్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత హోమియో వైద్యుడు , పూర్వ హోమియో అదనపు సంచాలకులు డా.శివశంకర్ కూనపరెడ్డిని సన్మానించారు. ప్రముఖ హోమియో వైద్యుడు , పూర్వ హోమియో అదనపు సంచాలకులు డా.జి.జనార్దన్ రెడ్డి , గెస్చర్స్ ద్వారా హోమియోపతిక్ రెమెడీస్ సెలెక్ట్ చేసే అంశం పై ప్రత్యేక ప్రసంగం చేయగా , అనంతరం ఇండోర్ నుండి వచ్చిన ప్రముఖ హోమియో వైద్యుడు డా. వైభవ్ జైన్ ఆగ్రో హోమియోపతి పై డా.ఎన్ రామయ్య స్మారక ఉపన్యాసం చేసారు. ఈ హోమియో ఫెస్ట్ లో



సైంటిఫిక్ సెషన్స్ , పోస్టర్ ప్రెజెంటేషన్ , రీల్స్ , లైవ్ మెటీరియా మెడికా , స్లోగన్ లు మరియు క్విజ్ పోటీలకు తెలంగాణలోని అన్ని హోమియో వైద్య కళాశాలల వైద్య విద్యార్థులు పాల్గొనగా , విజేతలకు బహుమతులు అందజేశారు.
అదే విధంగా హెచ్.ఎం.ఎ.టి తరపున ప్రతి హోమియో కళాశాల నుండి బి.హెచ్.ఎం.యస్. ఫైనల్ ఇయర్ టాపర్ లకు డా.హనీమన్ అవార్డు అందజేసారు.సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమానికి పూర్వ కేంద్ర మంత్రి డా.సముద్రాల వేణుగోపాలాచారి మరియు ప్రముఖ సినీ దర్శకుడు , స్క్రీన్ ప్లే రైటర్ , మారుతి ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.
ఆయా హోమియో వైద్య కళాశాలల ప్రిన్సిపాల్స్ గౌరవ అతిథులుగా హాజరయిన ఈ కార్యక్రమం లో, హెచ్.ఎం.ఎ.టి . ఉపాధ్యక్షులు డా.కె.యస్.గుప్త, డా. ఆనందరావు మెన్లి , డా.మధు వారణాశి , డా. మాణిక్ ప్రభు, కోశాధికారి డా.వేణుగోపాల్ గౌరి , ఆర్గనైజింగ్ సెక్రటరీలు డా.ఆర్.గౌతమ్ , డా.చాముండేశ్వరి , డా.ఎన్.రామయ్య స్మారక ఉపన్యాసం స్పాన్సర్ డా.ఎన్. యస్.రఘురాం , సాంకేతిక సలహాదారుడు డా.సి.వి.స్వామి , డా.గణేష్ ఆచార్య ,డా.సతీష్ కృష్ణ ఎం.అన్నపూర్ణ ,డా.ఆర్. సాయి శృతి ల తోపాటు ఇతర గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు , వైద్య విద్యార్థులు , ఫ్యాకల్టీ , హోమియో ప్రాక్టీషనర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆన్ లైన్ పోర్టల్ సారధిని ప్రారంభించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కంటోన్మెంట్ ఏప్రిల్ 30 (సాక్ష్యం న్యూస్)
తిరుమలగిరి ఆర్టీఏ కార్యాలయంలో రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ కు చెందిన ఆన్ లైన్ పోర్టల్ సారథి ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. రాష్ట్రం లో మొదటి సారి పైలెట్ ప్రాజెక్ట్ గా సారధి పోర్టల్ తిరుమలగిరి లో ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఆర్టీఏ కార్యాలయంలో అందించే డ్రైవింగ్ లైసెన్స్, రెన్యువల్స్, ఇంటర్నేషనల్ డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్స్ అన్ని ఆన్ లైన్ లోనే చేసుకోవచ్చని ఆర్టీఏ కార్యాలయానికి రావల్సిన అవసరం తగ్గుతుందని ఎమ్మెల్యే అన్నారు. దేశ వ్యాప్తంగా రవాణా శాఖ డేటా మొత్తం ఒకే చోట అందుబాటులో ఉండేలా ఈ పోర్టల్ ను ఏర్పాటు చేయడం వలన దేశం లోని ప్రజలందరికి ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఒక రాష్ట్రం నుంచి ఇంకో రాష్ట్రానికి వలస వెళ్లే వారికి కి లైసెన్స్ తీసుకోవడం, వాహనాల రిజిస్ట్రేషన్ పనులు సులువుగా వేగంగా జరుగుతాయి



అని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యంగా విదేశాలలో ఉండే వారికి ఇంటర్నేషనల్ డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవడం ఇక పై చాలా సులువుతుందని, ఆర్టీఏ కార్యాలయంలో ఇక పనులు వేగంగా జరగడంతో పాటు మధ్యవర్తుల ప్రమేయం తగ్గి అవినీతికి కూడా చోటుదొరకదని ఎమ్మెల్యే అన్నారు. సారథి పోర్టల్ లాంచింగ్ సంధర్భంగా మంత్రి పొన్నం, ఎమ్మెల్యే శ్రీగణేష్, అతిధుల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో అగ్నివీర్, ఎన్సీసి కాడెట్లకు లైసెన్స్, హెల్మెట్ లను పంపిణీ చేశారు. ఇంత మంచి కార్యక్రమాన్ని తన నియోజకవర్గంలో ప్రాంభించినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎమ్మెల్యే శ్రీగణేష్ ధన్యవాదాలు తెలియచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్, ట్రాన్స్పోర్ట్ కమీషనర్ సురేంద్ర మోహన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కంటోన్మెంట్ బోర్డ్ సిఇవో మధుకర్ నాయక్, బోర్డ్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద. ఇతర రవాణ శాఖ అధికారులు, ఎన్ఐసి సభ్యులు, ఎన్సిసి కాడెట్స్, అగ్నివీర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ :
నిజాంబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి





చైతన్య, ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం ఉదయము ఆర్మూర్ పట్టణంలోని స్థానిక కమలనెహ్రూకాలనీ,టీచర్స్ కాలనీ నందు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొబేషనరీ ఐపీఎస్ సాయికిరణ్ పాల్గొని ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్రజలు ఎలాంటి సందర్భంలోనూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ రాదని, రాత్రి సమయాలలో అనవసరంగా తిరగరాదని. ముఖ్యంగా యువకులు రాత్రి పొద్దుపోయే వరకు పట్టణంలో తిరగరాదని సూచించారు ఈవ్ టీజింగ్ మహిళలను వేధించడం లాంటివి చేయకూడదని. గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అయినా ప్రజలకు సూచించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, హెల్మెట్ ధరించే ద్విచక్ర వాహనాలను నడపాలని ఆయన సూచించారు. బయటి రాష్ట్రాల నుండి బయట దేశాల నుండి వచ్చిన వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఇళ్లను అద్దెకు ఇవ్వాలని, వారు ఎలాంటి నేరాలకుపాల్పడినయజమానులపై కూడా కేసులు నమోదు అవు తాయని గుర్తుంచుకోవాలని సూచించారు. దాదాపు 110 మంది పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొని కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 160 ఇండ్లు సోదాలు చేసి సరైన ధ్రువపత్రాలు లభించని 55 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలు,1కార్ తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవడం జరిగింది 9 మంది అనుమనితులను గుర్తించి ఆయా వ్యక్తులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగినది. అంతేకాకుండా అనుమానిత వ్యక్తుల చేతి ముద్రలనుఫింగర్ ప్రింట్ పరికరం ద్వారా 20 మందిని గుర్తించారు. నంబర్ ప్లేట్ ట్యాంపరింగ్,మోడిఫైడ్ సైలెన్సర్లను బిగించిన వాహనాలు, నెంబర్ ప్లేట్ లేని వాహనాలు 10, 2 ఆటోలు పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొబేషనరీ ఐపీఎస్ సాయికిరణ్ %జీ%. ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్లు రెడ్డి , సిఐలు %ూ%.సత్యనారాయణ, శ్రీధర్ రెడ్డి ఆర్మూర్ డివిజన్ 9 మంది ఎస్సైలు, ఏఎస్ఐలు, స్పెషల్ పార్టీ, రిజర్వ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎండాకాలంలో జాగ్రత్తలు అవసరం

ప్రజలకు వైద్యుల సూచన

ఆదిలాబాద్,ఏప్రిల్30
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. అయితే అకాల వర్షాలతో కొంత తగ్గినా మేలో ఎండలు మండిపోనున్నాయి. రానున్న రోజుల్లో పగటి ఉష్ణోగ్రతల స్థాయి పెరుగుతుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఇటీవలి ఎండలకే సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భానుడి ప్రభావంతో బయటకు రావడానికే జంకుతున్నారు. ఎండ వేడిమి తట్టుకోలేక ప్రజలు ఇళ్ల నుంచి బయటికి వచ్చే పరిస్థితి లేదు. వేసవి కాలంలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీటిని, ఓఆర్ఎస్ ద్రావకాన్ని, మజ్జిగను అధిక మోతాదులో తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వేడి ఎక్కువగా ఉంటోంది. ఎండలతో పాటు వడగాల్పుల ప్రభావం అధికంగా ఉండటంతో ఉదయం 11 గంటల తర్వాత ప్రధాన రహదారిపై ప్రజలు తిరగలేని పరిస్థితి ఉంది. భానుడి ప్రతాపానికి రహదారులపై జన సంచారం లేక నిర్మానుష్యంగా మారింది. చిన్న చిన్న పనిచేసే కార్మికులు వేడికి తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. వేడి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు శీతల పానీయాలను సేవిస్తున్నారు. ఇళ్లల్లో శీతల యంత్రాలు, కూలర్ల వినియోగం విపరీతంగా పెరిగింది.

## జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలి

బీజేపీ అద్వర్యంలో మహాధర్నా

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ ఆధ్వర్యంలో హన్మకొండ కలెక్టరెట్ వద్ద నిర్వహించిన జర్నలిస్టుల డబుల్ బెడ్





రూమ్ ఇండ్ల కోసం మహాధర్నా కార్యక్రమంలో డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు , వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే బిజెపి సీనియర్ నాయకులు వన్నాల శ్రీరాములు , మాజీ మహబూబాద్ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్ , వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ , బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ , వన్నాల వెంకటరమణ , రత్నం సతీష్ షా , గురుమూర్తి శివకుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరి శంకర్ గారు, మల్లాడి తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్న జర్నలిస్టు సోదరులందరినీ గత 11 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వాలు నయవంచనకు గురి చేస్తు డబల్ బెడ్ రూంలు కేటాయించి కట్టించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని అర్హులైన జర్నలిస్టు సోదరులందరికీ వెంటనే డబుల్ బెడ్ రూమ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నిధులు కేటాయించినప్పటికీ ప్రభుత్వాలు ఉపయోగించుకోవడంలో విఫలమై పేద మధ్యతరగతి జర్నలిస్టుల సోదర కుటుంబాల జీవితాలతో చలగాటమాడుతూ కాలక్షేపం చేస్తున్నారు అని అన్నారు అంతే కాకా జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ పరిమితి రెండు లక్షల నుండి 10 లక్షలకు పెంచాలి. అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో హెల్త్ స్కీం పనిచేయడంతో పాటు అన్ని వ్యాధులకు వర్తింపజేయాలి.వరంగల్ ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## యువత ఉపాధి అవకాశాలు సృష్టించుకోవాలి

**చేతి వృత్తులవారు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి.**

**మరిపెడలో ఉడ్ క్రాఫ్ట్ షాప్ ను ప్రారంభించిన**

**మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థచైర్మన్ గుడిపూడి నవీన్ రావు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్30( సాక్ష్యంన్యూస్): యువత ఉద్యోగాల సాధన పైనే కాకుండా వ్యాపారాల నిర్వహణపై కూడా దృష్టి సారించి, ఆర్థికంగా పరిపుష్టి సాధించాలని మాజీజిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు.బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలో చోడోజు వీరభద్రా చారి





నూతనంగా ఏర్పాటుచేసుకున్న ఉడ్ క్రాఫ్ట్ ఫర్నిచర్ షాప్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు జిల్లాల సరిహద్దు కేంద్రమైన మరిపెడ పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతోందనన్నారు. పట్టణంలో యువత సరైన ప్రణాళికతో వ్యాపార రంగంలోకి దిగితే సులువుగా విజయం సాధించవచ్చని తెలిపారు.వ్యాపారాల నిర్వహణతోనే త్వరగా ఆర్థిక అభివృద్ధి ఉ ంటుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే అనేక రకాలైన వ్యాపార సంస్థలు పట్టణంలో నెలకొని ఉన్నాయని,నూతనంగా ఏర్పాటైన శ్రీ వీరభద్ర ఉడ్ క్రాఫ్ట్ వర్క్ షాప్ వినియోగదారుల ఆదరణ పొంది వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు.మారుతున్న కాలానికి అనుగుణంగా చేతి వృత్తుల వారు టెక్నాలజీ ని అందిపుచ్చుకొని వృద్ధిలోకి రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న,బీఆర్ ఎస్ జిల్లా నాయకులు తేజావత్ రవీందర్, మాసబత్తిని సతీష్,రేఖ వెంకటేశ్వర్లు,పానుగోతు వెంకన్న, కత్రోజు వెంకటాచారి ,మాజీ ఎంపీటీసీ శ్రీరాముల రాములు,కట్టోజు అంజయ్య,రాగి సైదాచారి,బుచ్చయ్య,సీతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు పోరాట ఫలితం ఫలించింది

రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30,(సాక్ష్యం న్యూస్): ఐసిడిఎస్ డైరెక్టర్ ఆఫీసులో డైరెక్టర్ కాంతివేస్లీ సంబంధిత అధికారులు అంగన్వాడీ యూనియన్లతో జాయింట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు యూనియన్ నుండి రాష్ట్ర అధ్యక్షురాలు కే.సునీత ప్రధాన కార్యదర్శి పి. జయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు కే.సమ్మక్క పాల్గొన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు మే నెలంతా సెలవులు ఇస్తున్నామని తెలియజేశారు. ఇతర



సేవలు అందించటం కోసం అంగన్వాడి ఉద్యోగులందరూ కృషి చేయాలని అన్నారు. ఈ నిర్ణయం వెలువడిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి సిఐటియు తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. సిఐటియు సంఘం ఆధ్వర్యంలో మే నెలంతా సెలవులు ఇవ్వాలని నిరంతరం అనేక పోరాటాలు నిర్వహించాము. మార్చ్ 4 న ప్రజావాణి ముట్టడి చేశాము.మార్చి 17,18 తేదీల్లో 48 గంటల ధర్నా నిర్వహించాము. ఏప్రిల్ 24 న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ ఆఫీస్ ల ముందు ధర్నాలు నిర్వహించాము.నిన్న ఏప్రిల్ 29న ములుగు జిల్లాలో మంత్రి క్యాంపు ఆఫీసు ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించాము.ఈ ధర్నా ఫలితంగానే ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ మీటింగ్ నిర్వహించి మే నెలంతా సెలవులు ఇస్తూ నిర్ణయం చేయాల్సి వచ్చింది. ఇది పోరాట ఫలితం.అట్లాగే రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఐసిడిఎస్ 50 సంవత్సరాల చరిత్రలో ఈ ప్రభుత్వం ఆధ్వర్యంలో మే నెలంతా సెలవులు నిర్ణయం చేసినందుకు చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాము.ఇదే స్ఫూర్తితో పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో మరిన్ని సమరశీల పోరాటాలకు అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ మినీ టీచర్స్ అందరు సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాము.

## నీట మునిగి గుర్తు తెలియని వ్యక్తి మృతి

సాక్ష్యం (పాపన్నపేట ఏప్రిల్ 30)

ప్రమాదవశాత్తూ నీట మునిగి ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల ఆలయం సమీపంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది.ఏఎస్సై గాలయ్య తెలిపిన వివరాల ప్రకారం...సుమారు 55-60 ఏళ్ల వయస్సు ఉన్న ఓ గుర్తు తెలియని వ్యక్తి ఆలయం ముందు ఉన్న నదీపాయ వద్దకు వెళ్లాడు.ప్రమాదవశాత్తూ నీట మునిగి పోయాడు.అక్కడే ఉన్న స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.వారు ఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సాయంతో మృతదేహాన్ని వెలికి తీసి పంచనామా నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.మృతుడి ఒంటిపై బ్రౌన్ కలర్ నిక్కరు మాత్రమే ఉందని ఎస్సై తెలిపారు.మద్యం మత్తులో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తూ నీట ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు.సంబంధీకులు ఎవరైనా ఉంటే ఎస్సై శ్రీనివాస్ గౌడ్ 8712657920 సంప్రదించాలని సూచించారు.



# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రూపొందించిన చట్టం భూభారతి

నర్సంపేట ఏప్రిల్ 30(సాక్ష్యం న్యూస్ ) : రాష్ట్రంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన చట్టం భూభారతియని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ, నర్సంపేట, నల్లబెల్లి మండల కేంద్రాల్లోని రైతు వేదికలలో బుధవారం రైతులు, ప్రజలకు నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సు లో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూభారతి- నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్థకత ఏర్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికీ మంచి జరగాలనే సదుద్దేశంతో భూభారతి పోర్టల్‌ను తీసుకొచ్చామని తెలిపారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు.ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు.హౌ రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించిందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా రైతులు తమ భూముల సమస్యలు సులువుగా పరిష్కరించుకోవచ్చన్నారు. భూ భారతి చట్టంపై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికే అవగాహన సదస్సులు నిర్వహిస్తుస్తున్నట్లు తెలిపారు.అంబేద్కర్ జయంతి రోజున భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం- 2025 ను ప్రారంభించిందని, జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. వారసత్వ భూముల విరాసత్ సమయంలో కింద ఎంపిక చేసి, పరిశీలించిన పిదప జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి అక్కడికక్కడే




ఈ చట్టంలోని అంశాల ద్వారా రైతు భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఈ చట్టంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉ ండాలని తెలిపారు. ముఖ్యంగా భూభారతిలో అప్పీలు వ్యవస్థ చాలా కీలకమని తెలిపారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని కలెక్టర్ అన్నారు. తహసిల్దార్ జారీ చేసిన ఉత్తర్వులపై రైతుకు న్యాయం జరగకపోతే రాజస్వ మండల అధికారి / సబ్ కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, అక్కడ న్యాయం జరగకపోతే కలెక్టర్ ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. భూమి కొనుగోలు, పాలు పంపకం, వారసత్వ భూమి మార్పిడిలో సర్వేయర్ రూపొందించిన కమతం నక్షను సంబంధిత కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ వ్యవస్థ ఉందని, గత ధరణి చట్టంలో ఈ అవకాశాలు లేకపోవడం వల్ల అనేక వివాదాలు తలెత్తాయని అన్నారు. ప్రతి కమతానికి భూధార్ కార్డును కేటాయించి దీనిలో హద్దులతో కూడిన మ్యాప్ పొందుపరచనున్నట్లు చెప్పారు.ఈ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ఓఆర్ కరెక్షన్, నాలా, అప్పీల్, భూముల వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూములు, ఈ చలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వివరాలు, ప్రత్యేక మాడ్యూల్స్, సెక్షన్స్ గురించి కలెక్టర్ కూలంకషంగా వివరించారు. త్వరలో జిల్లాకు ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్ సమస్యలు పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూతన చట్టం, తమ భూ సమస్యల గురించి ఆయా గ్రామాల రైతులు, ప్రజలు అభిప్రాయాలను వెల్లడించారు. సదస్సులలో రైతులు, ప్రజల భూ సమస్యలకు సంబంధించిన సందేహాలను రెవిన్యూ అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి గోవింద రాజన్,వ్యవసాయ సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, తహసీల్దార్ లు ఎంపిడివో లు , పిఏసీఎస్ చైర్మన్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## పకడ్బందీ వ్యూహంతో అత్యుత్తమ విద్యా ఫలితాలు

జిల్లాలో (162) పాఠశాలలలో 100% ఉత్తీర్ణత

జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఆంధ్రూ రవీందర్ రెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 (సాక్ష్యం న్యూస్) జిల్లా లోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు 201 లో 162 పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించినవి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 582,580,579,574,563 మార్కులు సాధించినారు. మహబూబాబాద్ జిల్లా రాష్ట్రంలోనే పదవ తరగతి ఫలితాలలో మొదటి స్థానంలో రావడానికి గల కారణాలు నవంబర్ నెల నుండి ప్రత్యేక తరగతులు పదవ తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం వేళలో నిర్వహించడం, విద్యార్థులకు స్పెషల్ టెస్టులు, వీక్లీ టెస్టులు గ్రాండ్ టెస్టులు, ప్రీఫైనల్స్ నిర్వహించి, అట్టి పరీక్ష పేపర్లను వెంటవెంటనే వాల్యుయేషన్ చేసి వాటిలో విద్యార్థులు చేస్తున్న తప్పులని సరిచేసి విద్యార్థులు ఇంకా ఎక్కువ అభివృద్ధి కావడానికి సబ్జెక్టు టీచర్లు ,హెడ్మాస్టర్లు నిరంతర పరిశ్రమ పర్యవేక్షణ చేశారు, అదేవిధంగా ప్రతి ఒక్క విద్యార్థి పరీక్షల ముందు వరకు స్కూల్ కి హాజరయ్యేలా విద్యార్థులని, వారి తల్లిదండ్రులని ప్రోత్సహించి రేపు ఎగ్జామ్ అనే వరకు కూడా జిల్లాలోని ఏ విద్యార్థి కూడా పాఠశాలకు గైర్హాజరు కాకుండా తగిన చర్యలు చేపట్టడం జరిగినది. అదేవిధంగా ఏ విద్యార్థి అయినా ఏ కారణం చేత అయినా పాఠశాలకి రానియెడల అట్టి ప్రధానోపాధ్యాయులు వారి తల్లిదండ్రులను సంప్రదించి వారు పాఠశాలకు వచ్చేలా తగిన చర్యలు తీసుకున్నారు.

అంతేకాకుండా విద్యార్థులు కేవలం పుస్తకాలు మాత్రమే కాకుండా వారికి అదనపు సమాచారము నిమిత్తము స్టడీ మెటీరియల్స్ జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు దాతల సహాయంతో స్టడీ మెటీరియల్ అందింపచేసే కార్యాచరణ నవంబర్ నెలలోనే నిర్వహించడం జరిగింది. దానివలన విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలే కాకుండా అదనపు సమాచారం నిమిత్తం స్టడీ మెటీరియల్ ఉపయోగపడింది. ఇంకా సబ్జెక్టు



ఫోరమ్స్ తో సమావేశాలు నిర్వహించి ప్రతి సబ్జెక్టులో మెలకువలు,విద్యార్థులు సులభంగా పరీక్షలో విజయం సాధించే పద్ధతులు అందరు పాఠశాలల్లో ఉపయోగించేలా తగిన కార్యాచరణ చేపట్టబడినది. అంతేకాకుండా సబ్జెక్టు ఉపాధ్యాయులతో, ప్రధానోపాధ్యాయులు ప్రతి పరీక్ష తర్వాత సమీక్ష నిర్వహించి విద్యార్థుల పురోగతిని పరిశీలించి వెనుకబడిన విద్యార్థులకు కావలసిన సహాయాన్ని అందజేయడం జరిగినది. జిల్లా స్థాయిలో ప్రధానోపాధ్యాయుల సమావేశము, వాటిలో విద్యార్థుల యొక్క ప్రగతికి సంబంధించిన రివ్యూ కూడా గౌరవ కలెక్టర్ గారి పర్యవేక్షణ లో చేపట్టడం ఈ విజయానికి దోహద పడింది. జిల్లాలోని ప్రతి విద్యాసంస్థ వసతిగృహం పాఠశాలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగింది. వారు నిరంతరం పర్యవేక్షణ చేయడం ద్వారా ఇట్టి ఫలితాలు సాధ్యమైనవి. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, ల నిరంతర సమీక్షలు సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని, డిఈఓ రవీందర్ రెడ్డి తెలిపారు, ఫలితాలు వెలబడిన అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లను మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపిన విద్యాశాఖ అధికారులు, డిఈఓ రవీందర్ రెడ్డి, బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, సైన్స్ ఆఫీసర్ అప్పారావు, ఏడి రాజేశ్వరరావు, ఏసీజీఈ శ్రీరాములు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ పూర్ణచంద్రర్ , అజాద్ చంద్ర శేఖర్, విజయ కుమారీ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ హెల్త్ కేర్ హాస్పటల్ ప్రారంభం

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 30 (సాక్ష్యం న్యూస్): ములుగు జిల్లా కేంద్రములో అనిల్ ప్రైవేట్ హాస్పటల్ ను ప్రారంభించిన





రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ప్రైవేట్ వైద్యం అందుబాటులో ప్రవేట్ హాస్పటల్ ఉండాలి ములుగు జిల్లా వెనుకబడిన జిల్లా ఈ ప్రాంతం లో ఉన్న ప్రజలకు మెరుగైన వైద్యం కోసం పటానాలకు వెళ్లి చికిత్స చేసుకుంటున్నారు మన ములుగు జిల్లా లో నే మెరుగైన వైద్యం అందిస్తే పటానాలకు పోకుండా వైద్యం చేసుకోవచ్చు అని మంత్రి సీతక్క అన్నారు ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి.. కేంద్ర బలగాలు వెనక్కి రావాలి

మావోయిస్టు లతో శాంతి చర్చలు జరపాలి

ఆదివాసీలను రక్షించాలని కోరుతూ శాంతి ర్యాలీ

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 30(సాక్ష్యం న్యూస్): ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి అని కోరుతూ ములుగు డి ఎల్ ఆర్ ఫంక్షన్



హాల్ దగ్గర నుండి ర్యాలీ గా బయలు దేరి బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ కి పూల మాల వేయడం జరిగింది, అనంతరం ర్యాలీ గా ,కలెక్టరు కార్యాలయం వరకు శాంతి ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించి తెలంగాణ ప్రభుత్వానికి నివేదించాలని కోరడం జరిగింది. అనంతరం ర్యాలీ గా మినిస్టర్ క్యాంప్ కార్యాలయం నకు వెళ్ళి మంత్రి సీతక్క కి వినతి పత్రం సమర్పించి , చతిస్గడ్ ఆదివాసి ప్రాంతం లో నక్సలైట్ నిర్మూలన కోసం గాలింపు చర్యలు నిమిత్తం ఆపరేషన్ కగార్ పేరుతో సైనిక చర్యను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా అమలు చేస్తున్నది ఈ కారణంగా ఆదివాసీలు అనేక కష్టాలను అనుభవిస్తున్నారు పోలీసుల భయంతో అనేక గూడాలు లోతట్టు ప్రాంతాలు కు పారిపోయినారు అనేక మంది యువకులు ఇతర ప్రాంతాలకు వలస పోయారు కనీస జీవన సదుపాయాలు లేకుండా దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు ఈ ఎండాకాలం సమయంలో మంచినీరు దొరకక చిన్నపిల్లలు చనిపోయేటువంటి పరిస్థితి అక్కడ నిలబడి ఉన్నది చతిస్గడ్ అభివృద్ధి కోసం అక్కడ మావోయిస్టు పార్టీ చర్చలకు



సిద్ధం అని ప్రకటించింది ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి చర్చలు జరిపి ఆదివాసులకు జీవన భద్రత కల్పించాలని అందుకోసం తమరు తమ ప్రభుత్వం చొరవ తీసుకొని సమస్యని పరిష్కరించడానికి కృషి చేయాలని కోరడం జరిగింది,ఆపరేషన్ కగార్ నిలిపివేసేలా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని విన్నవించడం జరిగింది, మంత్రి సీతక్క సానుకూలం గా స్పందిస్తూ ప్రభుత్వం తో చర్చించి కేంద్రానికి లేఖ రాస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా పలు డిమాండ్స్ వారికి తెలియ జేయడం జరిగింది. తెలంగాణ సరిహద్దు గ్రామాలలో కేంద్ర పోలీసు బలగాల కూంబింగ్ నిలిపివేతకు చర్యలు తీసుకోవాలి సరిహద్దులోని లోతు ప్రాంతాలలోని ఆదివాసి గ్రామాల ప్రజలకు ఉపాధి ఆహార భద్రత వైద్య సదుపాయాలు కల్పించుటకు చొరవ తీసుకోవాలి అక్కడి ప్రజల ఆకలి సమస్య పరిష్కారానికి అంతర్గత వలసల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమనాల లక్ష్మయ్య, గోర్ సభ జాతీయ అధ్యక్షుడు జై సింగ్ రాథోడ్,తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాక శ్రావణ్ కుమార్, శాంతి చర్చల కమిటీ సభ్యులు సోమ రామ్మూర్తి, ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ముంజాల భిక్షపతి , ట్రైబల్ డెమోక్రాటిక్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉదయ్ సింగ్,తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంపిడి వెంకటేశ్వర్లు, ఎల్ యచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమ్మయ్య రాథోడ్, ఏం ఆర్ పి ఎస్ జాతీయ నాయకులు నెమలి నర్సయ్య, భారత రాజ్యాంగ పరిరక్షణ నాయకులు జన్ను రవి, మేడారం ట్రస్టు బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్, ఏ యస్ యు రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి, ఏ యస్ యు నాయకులు ఇర్ప సునీల్,తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వట్టం కన్నయ్య, రాష్ట్ర కార్యదర్శులు చింత కృష్ణ, పునేం బాలకృష్ణ, న్యూ డెమోక్రసీ ములుగు ఇంచార్జి కోడి సోమన్న,ములుగు, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్, దుగ్గారపు వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న సన్నిధిలో అపశృతి

**గోడకూలి ఏడుగురు భక్తుల మృతి**

**నిజరూప దర్శనంకోసం వచ్చి మృత్యువాత**

**భారీ వర్షంతో తడిసిన గోడ కూలడంతో ప్రమాదం**

**సహాయ కచర్యలను పర్యవేక్షించిన మంత్రులు**

**మృతదేహాలు కెజిహెచ్‌కు తరలింపు**

**క్షతగాత్రులకు ఆస్పత్రుల్లో చికిత్స**

**సింహాచలం ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి**

**మృతులు కుటుంబాలకు సానుభూతి**

**2లక్షల పరిహారం ప్రకటించిన ప్రధాని మోడీ**

**ఘటన విచారకరమన్న కిషన్‌రెడ్డి, సిఎం రేవంత్**

విశాఖపట్నం,ఏప్రిల్30(సాక్ష్యం): సింహాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. చందనోత్సవం వేళ అప్పన్న సన్నిధిలో అపశృతి చోటుచేసుకుంది. రూ. 300 టికెట్ కౌంటర్ దగ్గర గాలి, వానకు గోడ కూలిపోయింది.ఈ ఘటనలో ఏడుగురు భక్తులు మృతి చెందారు. మరో 10 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. శిథిలాల కింద మరికొందరు ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. సంఘటన ప్రదేశానికి చేరుకున్న సహాయకసిబ్బంది ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సహాయక చర్యలు చేపట్టారు. ఘటనా స్థలానికి చేరుకున్న హోంమంత్రి అనిత, జిల్లా కలెక్టర్ పరిస్థితిని సమీక్షించారు. వెంటనే మృతదేహాలను కేజీహెచ్ ఆస్పత్రికి తరలిస్తున్నారు. సింహాచలం చందనోత్సవం వేళ భారీ వర్షం కురియడంతో గోడ కూలింది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందారు.

ప్రసాదం స్కీం కింద అక్కడ గోడ నిర్మించారు. అక్కడ అభివృద్ధి పనులు చేస్తున్నారు. అందులో భాగంగా గోడ కట్టారు. ఆ గోడ పక్కనుంచే రూ. 3 వందల టిక్కెట్ లైన్ ఉంది. బుధవారం తెల్లవారుజాము 2:30 గంటల సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో గోడ కూలింది. ఆ ప్రక్క నుంచి



క్యూ లైన్ నుంచి వెళుతున్న భక్తులపై గోడ పడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఏడుగురు మృతి చెందినట్లు- సమాచారం. క్షతగాత్రుల తరలింపుకు 17 అంబులెన్సులు ఏర్పాటు చేశారు. సహాయక చర్యలు కొనసాగు తున్నాయి. వరాహ లక్ష్మీనరసింహస్వామి భక్తులకు నిజరూపంలో దర్శనమిస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఇప్పటికే భారీ ఎత్తున సింహగిరికి పోటెత్తారు. వేకువజామున ఒంటిగంటకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. అనంతరం స్వామివారి దేహంపై ఉన్న చందనాన్ని వెండి బొరిగెలతో అత్యంత సున్నితంగా వేరుచేశారు. నిజరూపంలోకి వచ్చిన స్వామికి విశేష అభిషేకాలు నిర్వహించారు. వైదిక కార్యక్రమాల అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, ఆయన కుటుంబ సభ్యులకు నిజరూప దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి తొలి చందనాన్ని సమర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తరఫున రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, తితిదే పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉదయం 3 గంటల నుంచి 6 గంటల వరకు ప్రొటోకాల్, అంతరాలయ దర్శనాలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడ కూలడంతో ఏడుగురు మృతి చెందారు. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సింహాచలంలో భారీ వర్షం కురిసింది. దీంతో సింహగిరి బస్టాండ్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ క్యూలైన్‌పై సిమెంట్ గోడ కూలింది. వెంటనే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. హోంమంత్రి వంగలపూడి అనిత, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీ ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షించారు. మృతదేహాలను విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరిలో సాఫ్ట్‌వేర్ దంపతులు పిళ్లా ఉమామహేశ్వరరావు, శైలజ, ఆమె తల్లి పైలా వెంకటరత్నం, మేనత్త గుజ్జరి మహాలక్ష్మి ఉన్నట్లు నిర్ధరించారు. వీరంతా విశాఖపట్నం నగరానికి చెందిన వారు. మృతుల వివరాలు..ఇలావున్నాయి. పత్తి దుర్గాస్వామి నాయుడు (32), మాచవరం, తూర్పుగోదావరి జిల్లా, ఎడ్ల వెంకటరావు (48) అడవివరం, విశాఖపట్నం, కుమ్మపట్ల మణికంఠ (28), మాచవరం, తూర్పు గోదావరి జిల్లా, గుజ్జరి మహాలక్ష్మి (65), హెచ్‌బీ కాలనీ, వెంకోజీ పాలెం, విశాఖపట్నం, పైలా వెంకటరత్నం (45), ఉమానగర్, వెంకోజీ పాలెం, విశాఖపట్నం, పిళ్లా ఉమామహేశ్ (30), చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం, పిళ్లా శైలజ (26) చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం. ఘటనపై రాష్ట్రపతి ద్రౌది ముర్ము,ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనుకోని ఘటనలో ఏడుగురు మృత్యువాత పడడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలుపుతూ వారికుంబాలకు సానుభూతి ప్రకటించారు.. ప్రాణనష్టం జరగడం చాలా బాధాకరమని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రధాని మోడీ రూ. 2 లక్షల పరిహారం ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి రూ. 50,000 అందజేస్తామని ప్రధాని మోదీ వెల్లడించారు. సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలి.. పలువురు మృతిచెందిన ఘటనపై పార్లమెంట్ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. పలువురు మృతి చెందడం తనను తీవ్ర దిగ్భ్రాంతికిగురిచేసిందని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేసినట్లు సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా ఆయన పేర్కొన్నారు. సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలిన ఘటనలో పలువురు మృతి చెందిన ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పవిత్రమైన అక్షయతృతీయ సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు రావడం, ఈ సందర్భంలో గోడ కూలి ప్రాణనష్టం జరగడం విచారకరమని అన్నారు. మృతుల కుటు-ంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని కిషన్ రెడ్డి అన్నారు. ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇదో దురదృష్టకర ఘటన అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢసానుభూతి తెలియచేశారు.

# సింహాచలం ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి

**ఘటనపై మంత్రులు.,అధికారులతో టెలికాన్ఫరెన్స్**

**సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశం**

**మృతుల కుటుంబాలకు 25లక్షల పరిహారం ప్రకటన**

**ప్రమాదంపై విచారణకు ముగ్గురు సభ్యులతో కమిటీ**

**78 గంటల్లో నివేదిక ఇవ్వాలని సిఎం ఆదేశం**

అమరావతి,ఏప్రిల్30(సాక్ష్యం): సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను కలచివేసిందన్నారు. భారీ వర్షాలతో గోడ కూలడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు.



మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అక్కడి పరిస్థితిపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో మాట్లాడినట్లు చెప్పారు. గాయపడిన వారికి చికిత్స అందించాలని ఆదేశించామన్నారు. సహాయకచర్యలపై ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి కేజీహెచ్‌కు వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు పోలీసులు భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. మరోవైపు సింహాచలం ఘటన పై మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల కుటుంబాలకు రూ.25లక్షలు, గాయపడిన వారికి రూ.3లక్షల చొప్పున పరిహారం అందజేయాలని సీఎం ఆదేశించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రులు అనిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, సింహాచల దేవస్థాన అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రమాదం జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయంపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు ఆయన ఆదేశించారు. మరోవైపు గోడ కూలిన ప్రదేశంలో శిథిలాలను వెంటనే తొలిగించి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. సింహాచలం ఘటనపై ఉండవల్లిలోని నివాసంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి డీజీపీ, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఘటన జరిగిన తీరు, బాధితులకు అందుతున్న సాయంపై అధికారులు సీఎంకు వివరించారు. దీనిపై విచారణకు ముగ్గురు ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ-లో పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఈగల్ చీఫ్ ఆకె రవికృష్ణ, ఇరిగేషన్ శాఖ ఇంజినీరింగ్ ఇన్‌చీఫ్ వెంకటేశ్వరరావును సభ్యులుగా చేర్చారు. 72 గంటల్లో ప్రాథమిక నివేదిక అందజేయాలని కమిటీని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# దేశం గర్వించేలా అమరావతి నిర్మాణం

**అత్యుత్తమ రాజధానిగా నిలిచేలా అమరావతి**

**మోడీ కార్యక్రమానికి భారీగా తరలిరావాలి**

**పార్టీ శ్రేణులతో టెలి కాన్ఫరెన్స్‌లో బాబు**

అమరావతి,ఏప్రిల్30(సాక్ష్యం): రాష్ట్ర ప్రజలు గర్వంగా చెప్పుకొనేలా, దేశం గర్వించేలా రాజధాని అమరావతిని నిర్మిస్తామని



సీఎం చంద్రబాబు అన్నారు. దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా అమరావతి నిర్మాణం కానుందని అన్నారు. ప్రధాని మోడీ సమక్షంలో 2న జరిగే అమరావతి పనుల పునఃప్రారంభానికి పెద్ద సంఖ్యలో తరలిరావాని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు తెదేపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బూత్‌స్థాయి నేతలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలతో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. మే 2న అమరావతి పనుల పునః ప్రారంభానికి ప్రధాని మోదీ వస్తున్నారు. రూ.49,040 కోట్ల పనులకు ఆయన శంకుస్థాపనలు చేస్తారు. వీటితో పాటు- వర్చువల్ విధానం ద్వారా రాష్ట్రంలో డీఆర్‌డీవో, డీపీఐపీ, నాయ్, రైల్వే ప్రాజెక్టులకు మరో రూ.57,962 కోట్ల మేర శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుగుతాయి. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల ప్రజలు, యువత ఆకాంక్షలు నెరవేర్చేలా రాజధాని నిర్మాణం ఉంటుందని అన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అమరావతి నిర్మాణం ద్వారా వచ్చే ఆదాయంతో రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చన్నారు.. రాజధాని స్వయం ఆధారిత ప్రాజెక్టు. వచ్చే మూడేళ్లలో అమరావతిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం అని చంద్రబాబు అన్నారు. గత పాలకులు మూడు రాజధానుల ముసుగులో అమరావతిని నిర్వీర్యం చేశారు. రాజధాని రైతుల పోరాటానికి ఫలితం లభించింది. ఆర్థిక కష్టాలు ఎన్ని ఉన్నా.. పది నెలల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమతుల్యం పాటిస్తూ ముందుకు సాగుతాం. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తాం. అభివృద్ధి అమరావతికే పరిమితం కాదు.. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి జరుగుతుంది. విశాఖలో టీసీఎస్ రాకతో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయి. భోగాపురం విమానాశ్రయాన్ని శరవేగంగా నిర్మిస్తున్నాం. శ్రీసిటీలో ఎల్జీ కంపెనీ రూ.5వేల కోట్లు- పెట్టబడులు పెట్టనుంది. దేశంలో అత్యధిక పెట్టుబడులు మన రాష్ట్రానికే వస్తున్నాయని కూడా చంద్రబాబు నేతలకు తెలిపారు. సింహాచలంలో గోడకూలి ఏడుగురు భక్తులు చనిపోవడం పట్ల సీఎం చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనా స్థలానికి వెళ్దామనుకుంటే.. భక్తుల దర్శనాలకు అంతరాయం ఏర్పడు తుందనే అమరావతి నుంచి సమీక్షిస్తున్నట్లు చెప్పారు. ఉదయం నుంచి ఇతర కార్యక్రమాలన్నీ రద్దు చేసుకొని కేవలం ఈ ఘటనకు సంబంధించిన అంశాలను పర్యవేక్షిస్తున్నట్లు చంద్రబాబు నేతలతో అన్నారు. అలాగే, క్యాడర్‌ని నిర్లక్ష్యం చేయొద్దని పార్టీ నేతలకు సూచించారు. ప్రభుత్వానికి సంబంధించి ఏ కార్యక్రమం జరిగినా మూడు పార్టీల నేతలు తప్పనిసరిగా పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు. వచ్చే నెలలోనే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు ప్రారంభించనున్నట్లు- సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కష్టపడే కార్యకర్తలను గుర్తించేందుకు నామినే-టెడ్ పదవులు భర్తీ చేసుకున్నామన్నారు. మహానాడు కడపలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఏ ఎన్నిక జరిగినా ఎన్డీయే గెలవాలని నేతలకు సూచించారు. సాక్షి మీడియాలో వస్తోన్న కథనాలపై సీఎం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వైకాపా నేతలు చేసేవన్నీ తప్పులేనని.. ఆ పార్టీ చేసినన్ని తప్పులు మరెవరూ చేయలేదని మండిపడ్డారు. ఆ పత్రికలో ప్రచారం చేసినవన్నీ అసత్యాలేనని అసహనం వ్యక్తం చేశారు.య ప్రధాని మోదీ పర్యటన విజయవంతం చేయడంలో పార్టీ క్యాడర్ కృషి చేయాలన్నారు.

## పారిశుధ్య కార్మికులకు వేధింపులు

### వారి సమస్యలు తీర్చాలి

గుంటూరు,ఏప్రిల్30(సాక్ష్యం): గ్రామ పంచాయతీల్లో అనేక ఏళ్ల నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల్ని కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. గ్రామాల్లో రోడ్లు శుభ్రం చేయటం, మలినాలు తొలగించటం, మంచినీటి సరఫరా, వీధి దీపాల రిపేర్లు తదితర విభాల్లో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న వర్కర్లను ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని యూనియన్ నాయకులు అన్నారు. ఏనాటికైనా తమ ఉద్యోగాలు రెగ్యులరైజ్ అవుతాయని ఆశగా ఉన్న వారికి ప్రతి ఏటా నిరాశే ఎదురవుతుందన్నారు. మేడే రోజు ఘనంగా ఉపన్యాసాలు ఇస్తున్న నాయకులు కార్మికులను మాత్రంపట్టించుకోవడం లేదన్నారు. పాలకపార్టీలు ఎన్నికల్లో రెగ్యులరైజ్ చేస్తామని వాగ్ధానం చేసి ఎన్నికల తర్వాత హామీలు గాలికొది లేస్తున్నారని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నాయని, కరెంటు బిల్లులు పెరుగుతున్నాయని, కానీ వర్కర్ల వేతనాలు మాత్రం పెరగట్లేదన్నారు. పంచాయతీరాజ్ కమిషనర్ పంచాయతీ కార్మికులకు అభద్రత లేకుండా చర్యలు తీసుకోవాలనిజిల్లాల కలెక్టర్లు, డిపిఓలకు ఆదేశాలు ఇచ్చినా ఇప్పటి వరకూ అవి ఆచరణ రూపం దాల్చలేదన్నారు. జిల్లాలో బకాయి వేతనాలు ఒకేసారి ఇవ్వట్లేదన్నారు. కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేనియోడల పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు.

**సింహాచలం ఘటనలో ఓ కుటుంబంలో తీరని వేదన**

విశాఖపట్టణం,ఏప్రిల్30(సాక్ష్యం): సింహాచలం ఘటనలో మృతిచెందిన వారిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్న దంపతులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరిని విశాఖపట్నంలోని మధురవాడ చంద్రంపాలెం గ్రామానికి చెందిన దంపతులు పిళ్లా ఉమామహేశ్వరరావు (30), శైలజ (26)గా నిర్ధరించారు. వీరు హైదరాబాద్‌లోని సాఫ్ట్‌వేర్ సంస్థల్లో విధులు నిర్వర్తిస్తూ.. ప్రస్తుతం వర్క్ ఫ్రమ్ హోం చేస్తున్నారు.

## చున్నీ మెడకు చుట్టుకుని యువతి దుర్మరణం

అనకాపల్లి,ఏప్రిల్30(సాక్ష్యం: చున్నీ మెడకు చుట్టుకుని బిగుఉకు పోవడంతో యువతి మృతి చెందింది. భర్తకు ఉద్యోగం వచ్చిందన్న ఆనందం ఆవిరయ్యింది. వివరాల్లోకి వెళితే..భర్తకు ఉద్యోగం రావడంతో కొత్త జీవితం ప్రారంభించాలని కలలుగన్న యువతిని చున్నీ రూపంలో మృత్యువు కబళించింది. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన ప్రకారం..
తూర్పుగోదావరి జిల్లా కేసనకుర్రుకు చెందిన కళ్యాణపు రామదుర్గ (28)కు కోనసీమ జిల్లా పోలవరానికి చెందిన విన్నకోట మోహన్‌కృష్ణతో 9 నెలల క్రితం వివాహం జరిగింది. మోహన్‌కృష్ణకు అచ్యుతాపురం సెజ్‌లో ఉద్యోగం రావడంతో దంపతులు ఇక్కడకు సమీపంలోనే ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నారు. సోమవారం రామదుర్గకు చెవి నొప్పిగా ఉండటంతో రాత్రి 7 గంటలకు భర్త ఆమెను ఆసుపత్రికి బయలుదేరారు. వారి బైక్ హరిపాలెం వచ్చిన సమయంలో రామదుర్గ వేసుకున్న చున్నీ బైక్ వెనుకచక్రంలో పడి మెడను చుట్టేసింది. స్థానికులు గమనించేటప్పటికే ఆమె కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్నారు. వారు వెంటనే చున్నీని కత్తిరించి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పెళ్లయిన 9 నెలలకే నూరేళ్లు నిండాయా అంటూ తల్లిదండ్రులు రోదించిన తీరు చూపరులను కన్నీరుపెట్టించింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మూడు రాష్ట్రాల్లో ప్రధాని రెండ్రోజుల పర్యటన

### ముంబై, కేరళ, ఎపిల్లో బిజీబిజీగా కార్యక్రమాలు ఎపిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

న్యూఢిల్లీ,ఏప్రిల్30(సాక్ష్యం: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల్లో మూడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. మే 1,2 తేదీల్లో మహారాష్ట్ర, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లలో ప్రధాని పర్యటించనున్నారు. ముంబైలో వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను పీఎం ప్రారంభిస్తారు. దాదాపు 25 దేశాలకు చెందిన మంత్రుల భాగస్వామ్యంతో గ్లోబల్ మీడియా డైలాగ్ సదస్సు జరుగనుంది. అలాగే కేరళలోని విజింజం అంతర్జాతీయ డీప్ వాటర్ మల్టీపర్పస్ ఓడరేవును ప్రధాని మోదీ జాతికి అంకితం చేయనున్నారు. ఇది భారతదేశపు మొట్టమొదటి పూర్తిస్థాయి కంటైనర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్ట్. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అమరావతిలో 58,000 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు మోడీ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఏపీ బహుళ రోడ్డు , రైలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి.. అక్కడ నిర్వహించే బహరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొంటారు. మే 2న ఏపీలో పర్యటించనున్న ప్రధాని మోదీ.. రాజధాని అమరావతిలో చేపట్టే రూ.49,040 కోట్ల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. హైకోర్ట్, సెక్రటేరియట్, అసెంబ్లీ భవనాలతో పాటు- న్యాయమూర్తుల నివాస సముదాయాలకు పీఎం శంకుస్థాపన చేస్తారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఆలిండియా సర్వీసెస్ అధికారుల గృహ సముదాయం నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. రాజధాని ప్రాజెక్టులతో పాటు పెద్ద ఎత్తున కేంద్ర ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు మోదీ. డీఆర్‌డీవో, డీపీఐఐటీ-, ఎన్‌హెచ్‌ఐ, రైల్వేస్‌కు సంబంధించి రూ.57,962 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. నాగాయలంకలో దాదాపు రూ.1,500 కోట్లతో నిర్మించే మిసైల్ టెస్ట్ రేంజ్ కు ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన వైజాగ్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్మించే యూనిటీ- మాల్‌కు శంకుస్థాపన రూ.293 కోట్లతో గుంతకల్ వెస్ట్ నుంచి మల్లప్ప గేట్ వరకు చేపట్టిన రైల్వే ప్రాజక్టుకు శంకుస్థాపన చేస్తారు. ఇవి కాకుండా... రూ. 3176 కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులకు కూడా అమరావతి వేదికగా వర్చ్యువల్ పద్ధతిలో శంకుస్థాపనలు చేస్తారు. అలాగే రూ.3680 కోట్ల విలవైన పలు నేషనల్ హైవే పనులను ప్రారంభించనున్నారు. రూ.254 కోట్లతో పూర్తి చేసిన ఖాజీపేట - విజయవాడ 3వ లైన్, గుంటూరు గుంతకల్ డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన బుగ్గనపల్లి, కేయిఎఫ్ పాణ్యం లైన్‌లను ప్రధాని ప్రారంభించనున్నారు. మొత్తం రూ.57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను ప్రధాని మోదీ చేయనున్నారు. ఎపి పర్యటనకు సంబంధించి భారీగా ఏర్పాట్లు చేశారు. ప్రధాని రాకకోసం అమరావతి ముస్తాబు అవుతోంది.

## అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన

### మే2న మోడీ పర్యటకు భారీగా ఏర్పాట్లు మరోమారు ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి

అమరావతి,ఏప్రిల్ 30(సాక్ష్యం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 2న అమరావతి పునర్నిర్మాణ పనులకు పీఎం శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు భారీగా ఏర్పట్లు చేశారు. రోడ్ షోతో పాటు- బహిరంగ సభలో మోదీ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా సచివాలయం వెనుక ఏర్పాటు- చేసిన



ప్రధాని బహిరంగ సభ వేదిక వద్ద ఏర్పాట్లను బుధవారం పురపాలక శాఖ మంత్రి నారాయణ, అధికారులు పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రధాని పర్యటన ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయన్నారు. ఈ సాయంత్రానికి మొత్తం ఏర్పాట్లు- పూర్తవుతాయని తెలిపారు. రవాణా, పార్కింగ్ ఎంతో కీలకమని చెప్పుకొచ్చారు. వర్షం వస్తే పార్కింగ్‌కు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయం చూడాలని సీఎం చంద్రబాబు సూచించినట్లు- తెలిపారు. దీనిపై పోలీస్ అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. 3000 బస్సులు, 1000 కార్లకు పార్కింగ్ ఏర్పాట్లు- ముందుగా చేశారన్నారు. ఈ సభకు 5 లక్షల పైగా జనాభా వచ్చే అవకాశం ఉండటంతో పార్కింగ్‌కు మరిన్ని ప్రాంతాలు ఏర్పాటు- చేస్తున్నారని తెలిపారు. 6500 - 7000 బస్సులు, 3000 కార్లకు పార్కింగ్ ఏర్పాటు- చేస్తున్నట్లు- తెలిపారు. ప్రోటోకాల్ ప్రకారం అందరికీ ఆహ్వానం పలుకుతున్నామన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్తున్నాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా నోడల్ అఫిసర్ వీర పాండ్యన్ ఏబీఎన్‌తో మాట్లాడుతూ.. ఇతర జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు అన్ని ఏర్పాట్లు- చేస్తున్నామన్నారు. ఆహారం..మంచినీరు అన్ని బస్సు ల్లో అందిస్తామని తెలిపారు. సభా ప్రాంగణం లోకి వాటర్ బాటిల్ అనుమతించరని.. కేవలం సెల్ ఫోన్ ఒక్కటే అనుమతిస్తారని చెప్పారు. సభ జరిగే ప్రాంతంలో మంచి నీరు అందిస్తారని.. బాటిళ్లు తీసుకు రాకూడదని తెలిపారు. పార్కింగ్‌కు సంబంధించి కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయని వీర పాండ్యన్ వెల్లడించారు. కాగా.. ప్రధాని మోదీ అమరావతి సభకు వచ్చేవారి కోసం ఇప్పటికే అధికారులు రూట్ మ్యాప్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. సభకు చేరుకునేందుకు ఆరు మార్గాలను ఏర్పాటు- చేశారు. ఉమ్మడి కృష్ణా- గుంటూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాల నుంచి సభకు వచ్చేవారి కోసం 2400 బస్సుల ఏర్పాటు- చేశారు. ఆరు చోట్ల ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలు కల్పించారు. ప్రకాశం బ్యారేజ్ నుంచి కరకట్ట మీదగా సభా ప్రాంగణం వరకు వీఐపీ మార్గం కల్పించారు.వెస్ట్ బైపాస్ నుంచి కూడా సభా స్థలికి చేరుకునే విధంగా ఏర్పాట్లు- చేశారు. సభకు హాజరయ్యే వారికి, వీఐపీల కోసం వేరువేరుగా పార్కింగ్ స్థలాలను కేటాయించారు.

## ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలి : మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 30 (సాక్ష్యం న్యూస్):



ములుగు జిల్లా కేంద్రంలో ఆదివాసుల సంఘాల భారీ ర్యాలీ నిర్వహించారు. ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలనంటూ బ్యారీ ర్యాలీ నిర్వహించిన సంఘాలు. అనంతరం క్యాంపు కార్యాలయంలో మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం ఆదివాసి సంఘాల నేతలు. వినతి పత్రం అందించారు. మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్కను విజ్ఞప్తి చేసిన ఆదివాసి సంఘాల నేతలు. తక్షణం కేంద్ర బలగాలను ఉప సంహరింప జేసి ఆఫరేషన్ కగార్‌ను రద్దు చేయాలని ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేశాయి. ఆదివాస సంఘాల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగులో ఆదివాసి, గిరిజన,. బహుజన ప్రజా సంఘాలు బ్యారీ ర్యాలి నిర్వహించాయి. ఛతీస్‌ఘడ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ ప్రాంతాలు మధ్య భారతంలో భాగంగా ఉన్నాయి. షెడ్యూల్ 5 ప్రాంతాలు అయిన ఏరియాలో విస్తారంగా ఆదివాసులు నివాసం ఉంటున్నారు. గత సంవత్సర కాలంగా కేంద్ర బలగాలు పెద్ద ఎత్తున అక్కడ మోహరించినట్లు, ఆదివాసి సంఘాలు నా దృష్టికి తీసుకొచ్చాయి. కేంద్ర బలగాలు భారీ ఎత్తుగా మోహరించి ఆదివాసి జీవన ఆధారమైన అడవికి



వెళ్లకుండా వారి ఇంట్లో నుంచి బయటికి రాకుండా బంధించడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. బలగాలు మోహరించడం వల్ల ఆదివాసులకు తాగడానికి నీళ్లు, తినడానికి తిండి లేకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ఆదివాసుల జీవన ఆధారం కోల్పోయే విధంగా ఈ బలగాలు వ్యవహరించడం వారి రోజు వారి పనికూడ చేయనియకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలు జరిపి ఆదివాసుల జీవనానికి ఇబ్బంది లేకుండా చూడాల్సిన అవసరం ఉంది వేసవిలో ప్రకృతిలో లభించే ఫలాలు ఆదివాసులు సేకరించి జీవనం గడుపుకుంటారు. కానీ, ఇప్పుడు కేంద్ర బలగాలు మోహరించడం వల్ల వారు ఇండ్ల నుంచి కూడా బయటికి రాకుండా వారి ఆర్థిక పరిస్థితిని దెబ్బతీసే విధంగా ఉంది. ఆదివాసుల జీవనంపై దెబ్బతీసి, వారి మానసిక ఇబ్బందులను కేంద్ర ప్రభుత్వం గుర్తించి బలగాలను వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆపరేషన్ కగార్ వల్ల ఆదివాసులు మానసికంగా, ఆర్థికంగా దెబ్బతిన పరిస్థితి ఉంది. ఆదివాసుల ఆధారపడి ఉన్న అడవికి వెళ్లనీయకుండా, జీవన విధానంపై వారిని ఆర్థిక ఇబ్బందులకు గురి చేసే విధంగా ఉంది ఆదివాసుల జీవితాలపై వారి జీవనాన్నపై ఆపరేషన్ కంగారి దెబ్బతీసే విధంగా ఉంది దీనిని తక్షణమే ఆపాల్సిన అవసరం ఉంది అన్నారు

## ప్రతి భూ సమస్య పరిష్కారానికి చర్యలు

### సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 30(సాక్ష్యం న్యూస్):

ప్రతి భూ సమస్య పరిష్కారానికి చర్యలు. సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులపై పైలెట్ మండలాల జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్ కమీషనర్ ములుగు ప్రతినిధి ఏప్రిల్ 30(సాక్ష్యం న్యూస్) రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి భూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి సిసిఎల్ఏ కమీషనర్, భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులపై పైలెట్ మండలాలు ఉన్న 4 జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్





నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ములుగు జిల్లా రెవిన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి కిరణ్ ప్రకాష్, ఆర్డీఓ వెంకటేష్ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలులో భాగంగా ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకొని, రెవెన్యూ సదస్సులను నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించామని అన్నారు. పైలట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లకు సూచించారు. సాధా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించి పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెంకటాపూర్ మండలంలో ఉన్న 09 రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించామని తెలిపారు. సర్వే నెంబర్ సమస్యలు, విస్తీర్ణ సమస్యలు, సాదా బైనామ దరఖాస్తులు మొదలగు వివిధ రకాల భూ సమస్యలపై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం అందించిన మార్గదర్శకాలు, భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో తహసీల్దార్లు విజయ భాస్కర్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రంలో 8వ స్థానంలో నిలిచిన ములుగు జిల్లా: డీఈవో జి పాణిని

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 30(సాక్ష్యం న్యూస్):


తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసినటువంటి పదవ తరగతి ఫలితాలలో ములుగు జిల్లా రాష్ట్రంలో 8వ స్థానం సాధించినట్లుగా జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరం మార్చి వార్షిక పరీక్షలలో ములుగు జిల్లా నుండి 3134 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 3060 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 97.64% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 8వ స్థానంలో నిలవడం అభినందనీయం అని వారు అన్నారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం ఉత్తీర్ణత శాతం 3.19% అధికం. జిల్లాలో 1608 మంది బాలురు పరీక్షకు హాజరుకాగా 1560 మంది బాలురు ఉత్తీర్ణతతో 97.01% ఉత్తీర్ణత సాధించగా, 1526 మంది బాలికలు పరీక్షకు హాజరుకాగా 1500 మంది బాలికల ఉత్తీర్ణతతో 98.30% ఉత్తీర్ణత సాధించారు. గత విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో రాష్ట్ర వ్యాప్తంగా 13వ స్థానంలో ఉండగా ఈ విద్యా సంవత్సరం ములుగు జిల్లా ఎనిమిదో స్థానంలో నిలవడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని గారు హర్షం వ్యక్తం చేస్తూనే, ఉత్తమ ఫలితాల సాధన కోసం కృషి చేసినటువంటి డీసీఈబి కార్యదర్శి, ఏసిజిఈ, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, మండల విద్యాశాఖ అధికారులు మరియు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను వారు అభినందించడం జరిగింది. ఉత్తీర్ణత సాధించినటువంటి విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని గారితో పాటుగా డిసిఇబి కార్యదర్శి ఈ సూర్యనారాయణ, ఏసీజీఈ అప్పని జయదేవ్ మరియు సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అభినందనలు తెలియజేయడం జరిగింది. మరియు ఏసీజీఈ అప్పని జయదేవ్ మాట్లాడుతూ ఫెయిల్ అయినటువంటి విద్యార్థులు నిరుత్సాహపడకుండా జూన్ మూడవ తేదీ నుండి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించబడతాయని దానికి మే 16వ తేదీలోగా ఫీజు చెల్లించాలని విద్యార్థులను మరియు ప్రధానోపాధ్యాయులను కోరారు. ఫెయిల్ అయినటువంటి విద్యార్థులు రీ వెరిఫికేషన్ మరియు రీ కౌంటింగ్ కోసం అప్లై చేసినప్పటికీ వాటిపై ఆధారపడకుండా విధిగా సప్లమెంటరీ ఫీజు చెల్లించి పరీక్షలకు సిద్ధం అవ్వాలని అన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మకాలు

### సమస్యలు రాకుండా చూడాలి

కామారెడ్డి,ఏప్రిల్30 :

ఎన్నో కష్టాలు పడి పంట పండించిన రైతుకు గిట్టుబాటు, మద్ధతు ధర కల్పించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. మార్కెట్‌కు సరుకు తెచ్చే రైతుకు ఏలాంటి



కష్టం కలుగకుండా చూడాలని, కొనుగోళ్లలో జాప్యం లేకుండా, హమాలీల సమస్య రాకుండా చూడాలని అన్నారు. రైతు నుంచి సరుకులు కొనుగోలు చేసిన 24గంటల్లో బస్తాలను తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున పంటలకు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. మార్కెట్ యార్డుకు వచ్చే ఏ ఒక్క రైతుకూ నష్టం వాటిల్లకుండా మద్ధతు ధర లభించేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. తద్వారా రైతులకు ప్రభుత్వ మద్దతు, గిట్టుబాటు అందుతుందన్నారు.తేమ సాకుతో కొనుగోలు నిరాకరించవద్దని అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా కమిషన్ ఏజెంట్లు, ట్రేడర్లు రైతులకు తప్పనిసరి తక్‌పట్టీలు ఇచ్చే విధంగా చూడాలని, ప్రతీ కొనుగోలు నిబంధనల ప్రకారం జరగకుంటే కమిషన్ ఏజెంట్లకు నోటీసులు ఇవ్వాలని అన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వరి కొనుగోలు చేయాలి

### రైతులు ఆందోళన చెందవద్దు.. రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

### రైస్ మిల్లర్లు రైతులకు ఇబ్బంది పెట్టవద్దు: మంత్రి దనసరి అనసూయ సీతక్క

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 30 (సాక్ష్యం న్యూస్):

రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వరి కొనుగోలు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ,



శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి వరి కొనుగోలు పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. ధాన్యం మాత్రమే కొనుగోలు చేసి కేటాయించబడిన రైస్ మిల్స్ కు పంపాలని ఆదేశించినారు. ములుగు జిల్లా రైస్ మిల్లర్లు ధాన్యం తీసుకోకుండా రైతులని ఇబ్బందికి గురి చేయడం వలన హనుమకొండ జిల్లాకి కేటాయించబడిన మిల్లులోకి ధాన్యం పంపవలసిందిగా ఆదేశించినారు. ములుగు జిల్లా రైస్ మిల్లులోకి ఈ రబీ సీజన్లతో ధాన్యం కేటాయించవద్దని అధికారులని ఆదేశించినారు. రైతు పండించే ధాన్యాన్ని ప్రతి గింజ కొనుగోలు చేస్తామని రైతులు ఎవరు అధైర్య పడకూడదని హామీ ఇచ్చినారు. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం రైతు మేలుకోరే ప్రభుత్వం. ధాన్యం కొనుగోలులో ఏ రైతు కూడా ఎవరి ప్రలోభాలకు లొంగకుండా ధైర్యంగా ఉండాలని మంత్రి కోరారు. ఎలాంటి జాప్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేసి హన్మకొండ జిల్లా రైస్ మిల్లులోకి ధాన్యం పంపవలసిందిగా అధికారులని ఆదేశించినారు. ధాన్యం కొనుగోలు పై అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. తాలు, తరుగు పేరిట ఎటువంటి కోతలూ పెట్ట వద్దని రైతులకు ఇబ్బందులకు గురి చేయవద్దని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, డి ఎం సివిల్ సప్లయి రాం పతి, డి సి ఓ సర్దార్ సింగ్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వరుని ఆదర్శాలే ఆచరణీయాలు

### బసవ జయంతి వేడుకలో వక్తలు

### పాలకుర్తిలో సంప్రదాయంగా 882వ జయంతి

పాలకుర్తి, ఏప్రిల్ 30 (సాక్ష్యం న్యూస్):-

12వ శతాబ్దంలో ప్రభవించిన గొప్ప సంఘ సంస్కర్త, సమసమాజ




స్థాపకుడు బసవేశ్వరుని ఆదర్శాలే భారత దేశానికి సదా ఆచరణీయాలని వక్తలు ప్రస్తుతించారు. బసవేశ్వరుని 892 వ జయంతిని జనగామ జిల్లా పాలకుర్తి లోని సోమనాథ కవి స్మృతి వనంలో బుధవారం సోమనాథ కళాపీఠం, శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించారు. బసవ విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన అనంతరం వక్తలు మాట్లాడారు. బసవ పురాణం రచించిన సోమనాథుని జన్మస్థలంలో జరుపుకొన్న ఈ జయంతి వేడుక విశేషమైనది అన్నారు. వేమన, వీరబ్రహ్మం తాత్వికత మూలాలు బసవన్నయేనని, కార్ల్ మార్క్స్ కంటే ముందే సామ్యవాద స్థాపనకు బసవన్న కృషి చేశాడని, భారత రాజ్యాంగ మౌలికతకు బసవన్న ఆదర్శాలనే అంబేద్కర్ స్వీకరించాడని అన్నారు. అంతేకాదు ఈనాటి ప్రజాస్వామిక పార్లమెంట్ వ్యవస్థకు మూల పురుషుడు కూడా బసవన్నే అన్నారు. కార్యక్రమంలో సోమనాథ కళా పీఠం అధ్యక్షుడు డా. రాపోలు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు డా. మార్గం లక్ష్మీనారాయణ, దేవస్థానం పర్యవేక్షకుడు కె వెంకటయ్య, దేవాలయ ప్రధాన అర్చకుడు దేవగిరి లక్ష్మన్న, ఉప ప్రధాన అర్చకుడు దేవగిరి రమేష్, ఓం ప్రకాష్, మేరుగు మధుసూదన్, దాసరి యాకయ్య, కూరపాటి సుదర్శన్, సింగ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలి

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి**

**తాలు, తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు**

**ప్రభుత్వ పరిధిలో అత్యధికంగా రైస్ మిల్లులు మిల్లింగ్ చేసేలా చర్యలు**

**ధాన్యం కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్, మంత్రి తుమ్మల**

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 30(సాక్ష్యం న్యూస్):

యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్



దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, 137.10 ఎల్.ఎం.టి. ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70.13 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19.60 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. రానున్న 15 నుంచి 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోలు చేయడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలులేదని అన్నారు. రైస్ మిల్లులకు బ్యాంక్ గ్యారెంటీ అడిగామని, ఏ అంశంలో మినహాయింపులు ఇవ్వడం కుదరదని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల




మెట్రిక్ టన్నుల ఇంటర్మీడియట్ గోదాముల కేటాయింపు జిల్లాల వారీగా అవసరం బట్టి మంజూరు చేయాలని మంత్రి పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ రైతులకు సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలుపై వివిధ రాజకీయ పక్షాలు, పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న దుష్ప్రచారాన్ని అధికారులు తిప్పి కొట్టాలని, ఎక్కడైనా నిజంగానే ఇబ్బందులు ఉంటే వాటిని సత్వరమే పరిష్కరించాలని మంత్రి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, హెచ్ఎంటి, ఆర్ఎన్ఆర్, 1638 రకాల ధాన్యంలో నూకలు అధికంగా వస్తాయనే కారణంతో మిల్లర్లు తిరస్కరిస్తున్నట్లు గమనించడం జరిగిందని అన్నారు. రైస్ మిల్లు వద్ద క్వింటాల్ కు 5 కేజీలు తరుగు తీస్తున్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారని, కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగుల కొరత కూడా కొంత ఉందని అన్నారు. రాబోయే యాసంగి సీజన్ లో నూకలు అధికంగా వచ్చే వడ్ల విత్తనాలను పంట వేయకుండా రైతులలో అవగాహన కల్పించాలని మంత్రి అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌరసరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహన్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు నిబంధనలు ప్రకారంనడుచుకునేలా కలెక్టర్లు పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు. ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాలు అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నప్పటికీ వేగవంతంగా కొనుగోలు చేయడంలో కొంత ఆలస్యం జరుగుతుందని, వీటిని సంపూర్ణంగా నివారించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యంనింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లయిస్ రా%శీ%పతి, డిసిఓ సర్దార్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయాల ప్రవేశాల నోటిఫికేషన్

2025-26 విద్యా సంవత్సరానికి కేంద్రీయ విద్యాలయ సంగటన్ (కేవీఎస్) నోటిఫికేషన్ వచ్చేసింది. ఇందులో ఒకటో తరగతిలో ప్రవేశం పొందితే ఇంటర్మీడియట్ వరకు చదువుకోవచ్చు. ఇందులో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య ఉంటుంది. వీటితో పాటు ఫీజుల భారం ఉండదు. మొదట్లో కేవలం ఆర్మీ పిల్లలకు మాత్రమే అవకాశం ఉండగా, ఆ తర్వాత ఐదు కేటగిరీలుగా విభజించి ప్రవేశాలను కల్పిస్తున్నారు.

దరఖాస్తు చేయడం ఎలా : 2025-26 విద్యా సంవత్సరానికి అర్హులైన ఒకటో తరగతి ప్రవేశాలు

ఈ నెల 7వ తేదీ నుంచి 21 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరణ

ఈ నెల 31వ తేదీ నాటికి 6 నుంచి 8 ఏళ్ల మధ్యలో వయసున్న విద్యార్థులు అర్హులు

జనన, కుల ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి

దరఖాస్తులను పరిశీలించి, లాటరీలో ఎంపిక

ఎంపికైన విద్యార్థుల వివరాలను విద్యాలయం సంఘటన్ నేరుగా ఆయా కేవీఎస్‌లకు పంపుతుంది.

ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు లాటరీ పద్ధతిలో సీట్ల కేటాయింపు

విద్యార్థులకు ఎంపిక సంబంధించి తొలి జాబితా ఈనెల 25

రెండో జాబితా ఏప్రిల్ 2

మూడో జాబితా ఏప్రిల్ 7

ఈ అంశాలు ప్రాధాన్యం : నాలుగు ప్రాధాన్య అంశాలతో విద్యార్థుల ఎంపిక చేస్తారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు, మాజీ సైనిక ఉద్యోగుల పిల్లలకు తొలి ప్రాధాన్యం అనేది ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థల ఉద్యోగుల పిల్లలకు ద్వితీయ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు తృతీయ స్థానం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంస్థల ఉద్యోగుల చిన్నారులకు నాలుగో ప్రాధాన్యం కింద సీట్లు కేటాయింపు. విద్యాహక్కు చట్టం కింద 10 సీట్లు ఉంటాయి. ఇందుకు పాఠశాలకు ఐదు కిలోమీటర్ల పరిధిలోని వారు మాత్రమే అర్హులు.

ఎంపిక విధానం ఇలా : ముందుగా వచ్చిన ఆన్‌లైన్ దరఖాస్తులను పరిశీలించి కేంద్రీయ విద్యాలయ సంఘటన్ ఎంపిక జాబితా విద్యాలయాలకు పంపుతుంది. ఆ తర్వాత జాబితాను సంబంధిత వెబ్‌సైట్‌లో ప్రదర్శిస్తారు. జాబితాలో ఉన్నవారు మాత్రమే నిజ ధ్రువీకరణ పత్రాలతో పాఠశాలలో సంప్రదించాలి. ఆన్‌లైన్‌లోనే డ్రా విధానం అనేది ఉంటుంది. కంప్యూటరే ర్యాండమ్‌గా విద్యార్థులను ఎంపిక చేస్తుంది.

ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి : దరఖాస్తులో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రాధాన్య అంశాలను తప్పనిసరిగా పాటించాలని బోధన్ కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు తెలిపారు. నాలుగు కేటగిరీల్లో దరఖాస్తు చేసేవారికి ఆయా ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి అని అన్నారు. ఆర్టీఐ కోటాలో సీటు పొందినప్పటికీ కేటగిరీని తప్పుగా ఎంచుకుంటే సీటు రాదన్నారు. సాధారణ ప్రజలు దరఖాస్తు చేసే క్రమంలో ఐదో కేటగిరీని ఎంచుకోవడం ఉత్తమమని పేర్కొన్నారు.






# డిగ్రీ అర్హతతో అసిస్టెంట్ కమాండెంట్ జాబ్స్

మేటి యూనిఫామ్ జాబ్స్ ఆశించేవారు రాయాల్సిన పరీక్షల్లో ముఖ్యమైంది. యూపీఎస్సీ నిర్వహించే అసిస్టెంట్ కమాండెంట్. ఏసీపీ, డీఎస్పీతో సమాన హోదా ఉన్న జాబ్ ఇది. ఫిజికల్ టెస్టు, పరీక్ష, ఇంటర్వ్యూలతో నియామకాలు ఉంటాయి. ఎంపిక అయినవారు లెవెల్-10 వేతనంతో సాయుధ దళాల్లో సేవలు అందించవచ్చు. ఇటీవలే 357 పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల అయింది.

అసిస్టెంట్ కమాండెంట్ జాబ్‌కి ఎంపికి అయినవారు అంతర్గత భద్రత ప్రధాన లక్ష్యంగా సాయుధ బలగాలు అయిన సెంట్రల్ రిజర్వ్‌డ్ పోలీస్ ఫోర్సు (సీఆర్‌పీఎఫ్), బోర్డర్ సెక్యూరిటీ ఫోర్సు (బీఎస్ఎఫ్), సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్సు (సీఐఎస్ఎఫ్), సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ), ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్సు (ఐటీబీపీ) లో విధులు నిర్వహిస్తారు. వీరికి గ్రూప్-ఎ గెజిటెడ్ ఆఫీసర్ హోదా వస్తుంది. పాతిక సంవత్సరాలలోపు వయసు ఉన్న గ్రాడ్యుయేట్లంతా పోటీపడవచ్చు. మహిళలకు కూడా అవకాశం ఉంది. లెవెల్-10 రూ.56,100 మూలవేతనం, హెచ్ఆర్ఏ, డీఏ, అలవెన్సులతో మొదటి నెల నుంచే రూ.లక్ష కంటే అధిక జీతం పొందవచ్చు. పదోన్నతులతో పాటు పని చేస్తున్న విభాగానికి ప్రధాన అధికారీ కావచ్చు.

**ప్రశ్నలిలా** : పేపర్ 1 : 6 అంశాల్లో అభ్యర్థి సమర్థతను పరీక్షిస్తారు. మెంటల్ ఎబిలిటీలో క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (న్యూమరికల్ ఎబిలిటీ, డేటా ఇంటర్‌ప్రిటేషన్), రీజనింగ్ ప్రశ్నలు వస్తాయి. జనరల్ సైన్స్‌లో దైనందిన జీవితంతో ముడిపడే ప్రశ్నలు ఉంటాయి. ఇందులో బయోటెక్నాలజీ, ఐటీ, పర్యావరణం అంశాలకు ప్రాధాన్యం. వర్తమాన సంఘటనలు విభాగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రాధాన్యం సంతరించుకున్న వివిధ అంశాలను చదవాలి. కళలు, నాగరికత, క్రీడలు, సాహిత్యం, పాలనా విభాగాలు, వర్తకం, ప్రపంచీకరణ, పరిశ్రమలు, మొదలైనవాటికి ప్రాధాన్యం. ఇండియన్ పాలిటీ అండ్ ఎకానమీలో భారత రాజ్యాంగం, దేశ రాజకీయ వ్యవస్థ, ప్రజా పరిపాలన భారత ఆర్థిక పురోగతి, సామాజిక వ్యవస్థ, ప్రాంతీయ, అంతర్జాతీయ భద్రతా సమస్యలు, మానవ హక్కులు, వాటి సూచికలు మొదలైన వాటిపై ప్రశ్నలు ఉంటాయి. భారత దేశ చరిత్ర విభాగం నుంచి ఆర్థిక, సామాజిక, రాజకీయ అంశాలతో ముడిపడే అంశాలను ప్రశ్నిస్తారు. అలాగే జాతీయవాదం, స్వాతంత్ర్య ఉద్యమం సంఘటలకు సంబంధించిన ప్రశ్నలూ వస్తాయి. భూగోళశాస్త్రంలో సామాజిక, భౌతిక, ఆర్థిక అంశాలకు సంబంధించిన జాతీయ, ప్రపంచ సంఘటనలకు ప్రాధాన్యం ఉంది.

**పేపర్ 2** : ఇందులో 2 భాగాలు. పార్ట్-ఏలో వ్యాసాలపై ప్రశ్నలు వస్తాయి. వీటికి 80 మార్కులు. ఇంగ్లిష్ లేదా హిందీలో జవాబు రాయాలి. ఇందులో భాగంగా ఆధునిక భారతదేశ చరిత్రలో స్వాతంత్ర్య ఉద్యమం, పాలిటీ, జాగ్రఫీ, భద్రత, ఎకానమీ, మానవ హక్కుల సంఘటనలు, అనలిటికల్ ఎబిలిటీ మొదలైన ప్రశ్నలు వస్తాయి. పార్ట్-బీలో అభ్యర్థి ఇంగ్లీష్ నైపుణ్యాలను పరీక్షిస్తారు. ప్రెసీ, కాంప్రహెన్షన్, లాంగ్వేజ్ స్కిల్స్ నుంచి 120 మార్కులకు ప్రశ్నలు వస్తాయి. ఇంగ్లీష్‌లోనే జవాబులు రాయాలి.

**పరీక్ష ఎలా ఉంటుందంటే?** : మొత్తం 2 పేపర్లు. పేపర్-1కు 250 మార్కులు. వ్యవధి రెండు గంటలు. జనరల్ ఎబిలిటీ అండ్ ఇంటెలిజెన్స్‌ల్లో 125 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు. తప్పుగా గుర్తించిన ప్రతి జవాబుకూ మూడో వంతు మార్కులు తగ్గిస్తారు. పేపర్-2 డిస్క్రిప్టివ్. దీనికి 200 మార్కులు. వ్యవధి మూడు గంటలు. ఇందులో ఎస్సే, జనరల్ స్టడీస్, కాంప్రహెన్షన్ నుంచి ప్రశ్నలు ఉంటాయి. పేపర్-1లో అర్హత సాధిస్తేనే పేపర్-2 మూల్యాంకనం చేస్తారు. పేపర్-2లో కనీసం 25% అంటే 50 మార్కులు పొందాలి. ఇలా అర్హుల జాబితా నుంచి రిజర్వేషన్లు, మెరిట్ ప్రకారం కొంత మందిని ఎంపిక చేసి, ఫిజికల్ టెస్టులు నిర్వహిస్తారు.

**ఫిజికల్ టెస్టులు** : పురుషులకు 50 కి.గ్రా. బరువు, 165 సెం.మీ. ఎత్తు, 81 సెం.మీ. ఛాతీ విస్తీర్ణం ఉండాలి. ఊపిరి పీల్చిన తరువాత 5 సెం.మీ. పెరగాలి. మహిళలకు 46 కి.గ్రా. బరువు, 157 సెం.మీ. ఎత్తు ఉండాలి. వంద మీటర్ల దూరాన్ని పురుషులు 16, మహిళలు 18 సెకన్లలో పూర్తి చేయాలి. అనంతరం 800 మీటర్ల దూరాన్ని పురుషులు 3 నిమిషాల 45 సెకన్లలో, మహిళలు 4 నిమిషాల 45 సెకన్లల్లో పూర్తి చేయాలి. లాంగ్ జంప్‌లో 3 ప్రయత్నాల్లో పురుషులు కనీసం ఒకసారి 3.5 మీటర్లు, మహిళలు అయితే 3 మీటర్లు దూరం దూకాలి. షాట్‌పుట్‌లో 7.26 కి.గ్రా. దిమ్మను పురుషులు 3 ప్రయత్నాల్లో ఒకసారైనా 4.5 మీటర్ల దూరానికి విసరాలి. మహిళలకు దీన్ని మినహాయించారు. ఫిజికల్ టెస్టుల్లో అర్హత పొందితే చాలు. మార్కులు ఉండవు.

**ఇంటర్వ్యూ** : ఫిజికల్ టెస్టుల్లో అర్హత సాధించిన వారికే మెడికల్ పరీక్షలు నిర్వహిస్తారు. అందులో విజయవంత అయితే మౌఖిక పరీక్ష ఉంటుంది. దీనికి 150 మార్కులు. రాత పరీక్ష, ఇంటర్వ్యూలో సాధించిన మార్కుల మెరిట్, రిజర్వేషన్లు అనుసరించి, తుది నియామకాలుంటాయి. గత కటాఫ్‌ల ప్రకారం పరీక్ష, ఇంటర్వ్యూల్లో 330 మార్కులు పొందిన జనరల్ అభ్యర్థులకు జాబ్ వస్తుంది.

**ముఖ్యమైన వివరాలు :**

ఖాళీలు : 357. బీఎస్ఎఫ్ 24, సీఐఎస్ఎఫ్ 92, ఐటీబీపీ 4, సీఆర్‌పీఎఫ్ 204, ఎస్ఎస్‌బీ 33.

అర్హత : ఏదైనా డిగ్రీ

వయసు : ఆగస్టు 1, 2025 నాటికి 20-25 సంవత్సరాలు మధ్య ఉండాలి. ఆగస్టు 2, 2000 - ఆగస్టు 1, 2005 మధ్య పుట్టిన అర్హులు. ఎస్సీ, ఎస్టీలకు ఐదు సంవత్సారాలు; ఓబీసీలకు మూడు సంవత్సరాలు గరిష్ఠ వయసులో సడలింపులు వర్తిస్తాయి.

ఆన్‌లైన్ దరఖాస్తుల గడువు : ఈ నెల 25, 2025 సాయంత్రం ఆరు వరకు.

దరఖాస్తు ఫీజు : మహిళలు, ఎస్టీ, ఎస్సీలు చెల్లించనవసరం లేదు. మిగిలినవారికి రూ.200

పరీక్ష తేదీ : ఆగస్టు 3, 2025

తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు : విశాఖపట్నం, హైదరాబాద్, తిరుపతి.

మరిన్ని వివరాలకు https://upsc.gov.in/ వెబ్‌సైట్‌ను సందర్శించండి.

# నైట్ ఔట్స్ ప్లాన్ చేస్తున్నారా?



పరీక్షలు జీవితంలో ఓ భాగం మాత్రమే. క్రికెట్‌లో ఎంత ఒత్తిడి ఉన్నా బ్యాటర్ బాల్‌పై మాత్రమే దృష్టి పెట్టి సిక్సర్, ఫోర్ ఎలా కొడతాడో విద్యార్థులు కూడా అలాగే ఒత్తిడిని అధిగమించి చదువుపై దృష్టిసారించాలి. దినచర్య, అభ్యసన కోసం ప్రణాళిక రూపొందించుకుని చిత్తశుద్ధి, ఏకాగ్రతతో సాధన చేయాలి. పురోగతి సాధించాలంటే సరైన నిద్ర, పోషకాహారం చాలా ముఖ్యం. అందరికీ 24 గంటల సమయమే ఉంటుంది. ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకున్నవారే విజయాలు సాధిస్తారు.మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ పెడుతున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు వేకువ జామునే విద్యార్థుల ఇంటి తలుపుతట్టే కార్యక్రమానికి యాదాద్రి కలెక్టర్ హనుమంతరావు శ్రీకారం చుట్టారు. మార్చిలో ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు మానసిక విశ్లేషకులు, ఉపాధ్యాయులు, వైద్యులు పలు సూచనలు చేస్తున్నారు.పరీక్షకు ముందు రోజు అర్ధరాత్రి వరకు మేల్కొని పుస్తకాలు చదివితే నష్టమే అధికంగా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. పరీక్షల వేళ మంచి నిద్ర విద్యార్థులకు అవసరం.ఆహార విషయంలో జాగ్రత్తగా ఉండాలి. అతిగా తినడం, అస్సలే భోజనం చేయకుండా ఉండకూడదు. శాకాహారం మితంగా తీసుకోవాలి. కనీసం ఎనిమిది గ్లాసుల మంచి నీరు, ఆకుకూరలు, పాలు, తాజా పండ్లు, తీసుకుంటే మంచిది. మసాలా పదార్థాలు తగ్గించాలి.గంటల తరబడి చదివితే మెదడులో ఏమీ నిక్షిప్తం కాదు. చదివేప్పుడు మధ్య మధ్యలో కొంత సమయాన్ని మనసుకు నచ్చిన ఆట ఆడటం, సంగీతం వినడం, బొమ్మలు గీయడం లేదా నడకకు కొద్ది సమయాన్ని వెచ్చిస్తే మనసుకు సాంత్వన చేకూరి చదివింది గుర్తుంటుంది.పరీక్ష రాసి వచ్చిన తర్వాత ఆ పరీక్షలపై చర్చించకపోవడం మేలు. మార్కులు తగ్గొచ్చని స్నేహితులతో చర్చిస్తే బాధ, మానసిక ఒత్తిడి ఎక్కువై ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తుంది.ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథం ఉత్తమ ఫలితాలను అందిస్తుంది. ఏ పని అయినా చేయగలననే ఆత్మవిశ్వాసం పెంచుకోవాలి. కాళ్లు, చేతులు లేని వారు ప్రపంచ రికార్డులు సృష్టిస్తున్నారు. అన్ని సదుపాయాలున్నా మనం, ఏడాది పాటు చదివి ఉత్తమ ఫలితాలు సాధించలేమా? అనే ప్రశ్న వేసుకుంటే, ఆత్మవిశ్వాసం పెరిగి ఎక్కువ మార్కులు సాధించవచ్చు.

# అరిగేవే ఆరగించు - సత్ఫలితం సాధించు

-పరీక్షల వేళ విద్యార్థుల ఆహార అలవాట్లపై వైద్య నిపుణుల కీలక సూచనలు

**పరీక్షలకు సన్నద్ధమయ్యే సమయం ఇది. పది, ఇంటర్ విద్యార్థులు ప్రిపరేషన్‌లో నిమగ్నమయ్యారు. ఉత్తమ గ్రేడ్, మార్కులు రావాలని ఆహారం, నిద్రను కొందరు నిర్లక్ష్యం చేస్తుంటారు. తల్లిదండ్రులు ఈ సమయంలో పిల్లలను పట్టించుకోవాలి. విద్యార్థుల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంపునకు ఎలాంటి ఆహారం తీసుకోవాలనే అంశంపై వైద్య నిపుణులు జనరల్ ఫిజిషియన్ రాగవేణి, పోషకాహార వైద్యులు సూచనలిచ్చారు. మరి అవేంటో చూద్దామా?ఉదయం కచ్చితంగా అల్పాహారం తీసుకోవాలి.**

అందులో తేలికగా జీర్ణమయ్యే ఆహారం ఉండేలా చూసుకోవాలి. దోశ, ఇడ్లీ, వడ, ఊతప్పం, పెసరట్టు వంటివి మంచిది. వీటిలో ప్రొటీన్లు అత్యధికంగా ఉంటాయి. పల్లి చట్నీ శరీరానికి రక్షణగా పని చేస్తుంది. మధ్యాహ్నం, రాత్రి భోజనం, సాయంత్రం అల్పాహారం తప్పకుండా తీసుకోవాలి. భోజనాన్ని 75 శాతం తీసుకోవాలి. 25 శాతం ఖాళీ కడుపుతో ఉండాలి. ఎత్తు, వయసుకు తగిన సమతులాహారం ఉండాలి.

**జంక్ ఫుడ్ పక్కన పెట్టాలి** : శీతల పానీయాలు, ఐస్‌క్రీంలు, చిప్స్, బర్గర్లు, నూడుల్స్, స్వీట్లు, సమోసాలకు దూరంగా ఉండాలి. ఇంట్లో వండుకునే ఆహారం తీసుకోవాలి. పరీక్షలు పూర్తయ్యేవరకు బయట ఫుడ్ తినకుండా ఉంటే మంచిది. ప్రధానంగా బొబ్బర్లు, ఉడికించిన కోడిగుడ్లు, శనగలు, వాల్‌నట్స్, బాదం, పిస్తా, పుచ్చకాయ, కొబ్బరినీళ్లు, మొలకెత్తిన, నానబెట్టిన గింజలు, పల్లి పట్టీలు, నువ్వుల లడ్డు, గుమ్మడి గింజలు, క్యారెట్, బీట్రూట్, నిమ్మరసం, చెరకు రసం, రాగిజావ, అంబలి, కీర, దోస, మజ్జిగలను తీసుకోవడం మంచిది. పాలిష్ పట్టని బియ్యం అన్నానికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఆదుర్దాను ఇవి తగ్గిస్తాయి. డార్క్ చాక్లెట్లు తీసుకోవచ్చు. ఈ పదార్థాలు జ్ఞాపకశక్తికి ఉపయోగపడతాయి.

**వాటి నియంత్రణపై అవగాహన** : కారం, పులుపు, నూనెలు, మసాల వినియోగం తగ్గించాలి. పిల్లలకు కచ్చితంగా ఉప్పు వినియోగంలో నియంత్రణపై అవగాహన పెంచాలి. వాటి వినియోగం వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలపై అవగాహన ఉంటే మంచి అలవాట్లు అలవడతాయి.

**మేలు చేసే తాజా** : కాలానుగుణంగా తాజాగా ఉండే పండ్లు మాత్రమే తినాలి. ఆకుకూరలు తీసుకోవాలి. పండ్లను వివిధ రంగుల్లోనివి తీసుకోవాలి. జీర్ణవ్యవస్థకు చక్కగా పనిచేస్తాయి.

**ప్రశాంతంగా నిద్ర** : ప్రతి రోజు రాత్రికి 10 గంటల లోపు నిద్రపోయిస తెల్లవారుజామున 4 గంటలకు లేచే అలవాటు చేసుకోవాలి. కాలకృత్యాలు తీర్చుకొని చదువు కొనసాగించాలి. తెల్లవారుజాము మనసు ప్రశాంతంగా ఉంటుంది. కనీసం రోజుకు 6 లీటర్ల నీటిని తాగాలి. శరీరంలో డీహైడ్రేషన్ అయి కళ్లు తిరిగే ప్రమాదం ఉంటుంది. మాంసాహారం మితంగా తీసుకోవాలి. కొద్ది నిమిషాల పాటు నడక, యోగా, ధ్యానం చేయాలి. సరిపోయేంత నిద్ర లేక పరీక్షల సమయంలో ఆరోగ్యం దెబ్బతింటుంది.

# గేట్ స్కోరుతో గెయిల్ ఉద్యోగాలు


న్యూ దిల్లీలోని ప్రభుత్వరంగ సంస్థ గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (గెయిల్) 73 ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ ఉద్యోగాలను ప్రకటించింది. గేట్-2025 స్కోరు ఆధారంగా ఈ పోస్టులను భర్తీ చేస్తారు. మొత్తం ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ పోస్టుల్లో కెమికల్-21, ఇన్‌స్ట్రుమెంటేషన్-17, ఎలక్ట్రికల్-14, మెకానికల్-8, బీఐఎస్-13 ఉన్నాయి.

అర్హతలు: సంబంధిత విభాగాల్లో బీఈ/ బీటెక్/ బీఎస్సీ ఇంజినీరింగ్ 65 శాతం మార్కులతో పూర్తి చేయాలి. గేట్-2025 స్కోరు ఉండాలి. ఫుల్‌టైమ్ రెగ్యులర్ కోర్సులు చేసినవారు, ఇంటిగ్రేటెడ్ డ్యూయల్ డిగ్రీ చేసినవారు, 2024-2025లో ఇంజినీరింగ్ చివరి ఏడాది చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. 2023, అంతకుముందు ఇంజినీరింగ్ చేసినవారు దరఖాస్తుకు అనర్హులు. గ్రూప్ డిస్కషన్ పర్సనల్ ఇంటర్వ్యూలో ఎంపికైనవారి వివరాలను వెబ్‌సైట్‌లో పేర్లను ఇస్తారు.

ఎంపిక: గేట్-2025 స్కోరు ఆధారంగా అభ్యర్థులను షార్ట్‌లిస్టు చేస్తారు. ఆ తర్వాత గ్రూప్ డిస్కషన్/ పర్సనల్ ఇంటర్వ్యూకు ఎంపిక చేస్తారు. గేట్-2024, అంతకు ముందు మార్కులను పరిగణనలోకి తీసుకోరు. ఉద్యోగులైతే ఇంటర్వ్యూ సమయంలో నో అబ్జెక్షన్ సర్టిఫికెట్‌ను సమర్పించాలి. ఎంపికైనవారు ఏడాది ప్రొబేషన్‌లో పనిచేయాల్సి ఉంటుంది.

వయస్సు : ఈ ఉద్యోగానికి వయస్సు 26 సంవత్సరాలు మించకూడదు. ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు, మాజీ సైనికోద్యోగులకు మూడేళ్లు, దివ్యాంగులకు పది నుంచి పదిహేనేళ్ల సడలింపు ఉంటుంది.

వేతనం : రూ.60,000-1,80,000. ప్రొబేషన్ సమయంలో




రూ.60,000 వేతనం చెల్లిస్తారు. మూలవేతనంతో పాటు అలవెన్స్‌లు, పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే, హెచ్ఆర్ఏ/ మెడికల్, గ్రూప్ ఇన్సూరెన్స్ మొదలైన సదుపాయాలు ఉంటాయి. ఒకరు ఒక్క దరఖాస్తును మాత్రమే పంపాలి. ఒకటికంటే ఎక్కువ పంపితే అన్నింటినీ తిరస్కరిస్తారు. ఇవి జాగ్రత్తగా చూసుకోని దరఖాస్తు చేసుకోవాలి.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ 18.03.2025 వరకు ఉంటుంది.

## పదో తరగతి ఫలితాల్లో నూరు శాతం
# ఉత్తీర్ణత సాధించిన జయ స్కూల్




**కోదాడ ఏప్రిల్ 30 (సాక్ష్యం)** పట్టణంలోని జయ పాఠశాలకు చెందిన 98 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. ముగ్గురు విద్యార్థులు 580కి పైగా మార్కులు సాధించారన్నారు. ఆరుగురు 550 మార్కులు, 68 మంది 500కు పైగా మార్కులు సాధించారన్నారు. శరణ్య 586 మార్కులు, హర్షవర్ధిని 583 మార్కులు, వేద 580 మార్కులు సాధించినట్లు వివరించారు. డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు విద్యార్థులను అభినందించారు.

## నిబంధనలకు విరుద్ధంగా
# వాహనాలు నడిపితే చర్యలు

పట్టణ సీఐ శివశంకర్



**కోదాడ ఏప్రిల్ 30 (సాక్ష్యం)** పట్టణంలో ద్విచక్ర వాహనదారులు నిబంధనలకు విరుద్ధంగా ట్రిబుల్ రైటింగ్, ర్యాష్ డ్రైవింగ్, మైనర్ పిల్లల బైక్ డ్రైవింగ్ వంటి చర్యలకు పాల్పడుతుంటే ప్రజలు వెంటనే అప్రమత్తమై ఫోటోలు, వీడియోలు తీసి 87126 86009 నెంబరుకు వాట్సాప్ చేయాలని పట్టణ సీఐ శివశంకర్ బుధవారం విజ్ఞప్తి చేశారు. వాట్సాప్ ద్వారా సమాచారం పంపినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. నిబంధనలు బ్రేక్ చేసినవారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# పులి వెంకటేశ్వర్లు మృతి బాధాకరం



**కోదాడ ఏప్రిల్ 30 ( సాక్ష్యం)** మండల పరిధిఇలోని గుడిబండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పులి వెంకటేశ్వర్లు మృతి బాధాకరం అని పార్టీ మండలా అధ్యక్షుడు తూమాటి నాగిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. మృతుడి కుటుంబానికి పార్టీ అండగా ఉ ంటుందన్నారు. ఇర్లా నరోత్తమ్ రెడ్డి, కుక్కడపు నాగరాజు, పులి తిరుపతి బాబు ఉన్నారు.

## శ్రీ విశ్వగురు మహాత్మ బసవేశ్వర
# నూతన విగ్రహ ఆవిష్కరణ దినోత్సవం

**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం బసవేశ్వర జయంతి వేడుకల్లో పాల్గొన్న ముఖ్య అతిథి శ్రీ గురు శివయోగి శివచార్య స్వాములవారు లింగైక్య కాశెట్టి విశ్వనాథం పుణ్య దంపతులు జ్ఞాపకార్థం శ్రీ మంన్నృఫ శాలివాహన 19 47 విజయ అభ్యుదయ విశ్వవసు నామ సంవత్సరం వైశాఖ శుద్ధ తదియ బుధవారం అక్షయ తృతీయ బస్వ జయంతి జయంతి ఉత్సవాల్లో వేడుకల్లో బిజెపి నాయకులు మాజీ మున్సిపల్ తోట చంద్రశేఖర్ చిన్న పటేల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రధాని మోడీ రష్యా పర్యటన రద్దు

విక్టరీ వేడుకల్లో పాల్గొనడం లేదని వెల్లడి

**న్యూఢిల్లీ,ఏప్రిల్30సాక్ష్యం న్యూస్** ప్రధానమంత్రి మోదీ రష్యా పర్యటన రద్దయ్యిం. మే నెలలో రష్యా నిర్వహించనున్న విక్టరీ డే వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొనడం లేదని వెల్లడైం. ఈ విషయాన్ని రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ప్రకటించిం. భారత్–పాక్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ మాస్కో పర్యటనకు మోదీ వెళ్లడం లేదని తెలుస్తోం. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా విక్టరీ డేపేరుతో రష్యా ఏటా వేడుకలు జరుపుతుం. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా విక్టరీ డేపేరుతో రష్యా ఏటా వేడుకలు జరుపుతుం. మాస్కోలోని రెడ్ స్క్వేర్‌లో మే 9న భారీ స్థాయిలో సైనిక కవాతు నిర్వహిస్తారు. 80వ వార్షికోత్సవం సందర్భంగా ఈసారి మిత్ర దేశాధినేతలను పుతిన్ (÷ఎశెపన షప) ఆహ్వానించారు. ఇందులో భాగంగా ప్రధానమంత్రి మోదీకి ఆహ్వానం అంం. ఈ వేడుకల్లో పాల్గొననున్నట్లు– చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

# జిఎంఎ ఇన్ ఫ్రా డెవలపర్స్ కార్యాలయం ప్రారంభం

మై హోమ్ గ్రూప్స్ డైరెక్టర్ జూపల్లి వినోద్ రావు





**కోదాడ ఏప్రిల్ 30 (సాక్ష్యం)** వినియోగదారుల నమ్మకానికి అనుగుణంగా నాణ్యమైన నిర్మాణాలు చేపట్టి నిర్మాణరంగంలో రాణించాలని మై హోమ్ గ్రూప్స్ డైరెక్టర్ జూపల్లి వినోద్ రావు తెలిపారు. బుధవారం కోదాడ పట్టణం ప్రమీల టవర్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జిఎంఏ ఇన్ ఫ్రా డెవలపర్స్ కార్యాలయాన్ని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, సంస్థ ఎండి జాకీర్ హుస్సేన్ తో కలిసి వారు ప్రారంభించారు. అనంతరం కార్యాలయంలో సంస్థ బ్రోచర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. గుడిబండ రోడ్డు లో గల తమ కార్యాలయంలో జిఎంఏ సంస్థ వారు నూతన భవనాన్ని పూర్తి నాణ్యతతో నిర్మించి సకాలంలో అందించినందుకు గాను వారికి అభినందనలు తెలిపారు. సంస్థ ఎండి జాకీర్ హుస్సేన్, అల్తాఫ్ హుస్సేన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌశిక్, రాజశేఖర్, అశోక్, ఎజాజ్ ,కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు మొహమ్మద్ అజీమ్ భాయ్ బాబురావు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు






**కోదాడ ఏప్రిల్ 30 (సాక్ష్యం)** తీవాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో అక్షయ తృతీయ సందర్భంగా బుదవారం నాడు కోదాడ లోని విజయ సాయి ఎంటర్ ప్రైజెస్ యజమాని సన్నె శశికుమార్ సరిత లు వారి కుటుంబ సభ్యులు సంజన రోహిత్ ల సహకారం తో కోదాడ మెయిన్ రోడ్డు లో వారి షాప్ ముందు పాదచారులకు,వాహనదారులకు 200 మందికి పైగా పులిహోర,మజ్జిగ పంపిణీ చేశారు.చల్లా అనూష పుట్టిన రోజు సందర్భంగా శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల కేంద్రం లో అల్పాహార పంపిణీ,తోట రమేష్ రజినికుమారి ల వివాహ వార్షికోత్సవ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు గర్భిణీలకు బిస్కట్లు అరటిపండ్లు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు దాతలను, కుటుంబ సభ్యులను వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు అభినందించారు. సెక్రటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఐ పి సి లు, చల్లా విజయ శేఖర్, పబ్బా గీత దేవి, డి ఐ చల్లా లక్ష్మీ నరసయ్య, డిపిఓ బండారు శ్రీనివాసరావు, ఆర్యవైశ్య నాయకులు రాయపూడి వెంకటనారాయణ,. పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ అభివృద్ధే నా లక్ష్యం ఎమ్మెల్యే శ్రీ గణేష్



**కంటోన్మెంట్ ఏప్రిల్ 30 (సాక్ష్యం న్యూస్)** కంటోన్మెంట్ వార్డు నంబర్ 6, సిఖ్ రోడ్, జూపిటర్ కాలనీ లో 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అండర్ గ్రౌడ్ సివరేజ్ పైప్‌లైన్ ను కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మదా మల్లిఖార్జున్ తో కలిసి ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యమని, అందుకే ఒక్కో వార్డులోని సమస్యలను తీరుస్తూ ముందుకెళు తున్నామని ఎమ్మెల్యే అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సమస్యలే లేని నియోకవర్గంగా రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. తమ కాలనీ సమస్యలను తీర్చినందుకు స్థానికులు ఎమ్మెల్యే శ్రీగణేష్ కు ధన్యవాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ తో పాటు బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మద, కంటోన్మెంట్ బోర్డ్ మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

# చందాపూర్‌లో ఘనంగా బసవేశ్వరుని జయంతి వేడుకలు






**సాక్షి%శీ% న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లాసదాశివపేట మండలంలో చందాపూర్ గ్రామంలోసమాజంలో ప్రేమ దయ సమానత్వం ఉ ండాలని మహాత్మ బసవేశ్వరుని బోధనలు ప్రతి ఒక్కరు అనుసరించాలని చందాపూర్ వీరశైవ సమాజం అధ్యక్షుడు కరచర్ల చంద్రమౌళి అన్నారు బుధవారం సదాశివపేట మండల పరిధిలోని చందాపూర్ లో 892మహాత్మ బసవేశ్వరుని జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి వీరశైవ సమాజం సభ్యులు నాయకులు పూలమాలు అర్పించి జయంతి వేడుకలను ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అయ్యప్ప స్వామి వీరశైవ సమాజం సభ్యులు పాల్గొన్నారు.

## బసవేశ్వర జయంతి కార్యక్రమాల్లో
# శాసన సభ్యులు డా పట్లోల సంజీవ రెడ్డి

**నారాయణఖేడ్ నియోజకవర్గం ఏప్రిల్ 30( సాక్ష్యం న్యూస్ )** ఈరోజు నారాయణఖేడ్ లో కుల వ్యవస్థను వ్యతిరేకించి%ఔ%సమానత్వాన్ని ప్రబోధించిన అభ్యుదయవాది శ్రీ బసవేశ్వర 892వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి నివాళు అర్పించారు.వారి సూచించిన మార్గంలో ప్రజలు నడవాలి అని చెడు మార్గనికి దూరంగా ఉ %శీ%డాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో పీసీసీ సభ్యులు శంకరయ్య స్వామి.రాకేష్ శెట్కార్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు.ఆనంద్ స్వరూప్ శెట్కార్ మున్సిపాలిటీ మాజీ చేర్మెన్.సాగర్ శెట్కార్ యూత్ నాయకులు మరియు లింగాయత్ సమాజ్ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## 10వ తరగతి ఫలితాలలో
# గ్రీన్ గ్రోవ్ విద్యార్థుల విజయ దుందుభి



**చౌటుప్పల్ ఏప్రిల్ 30 (సాక్ష్యం)** చౌటుప్పల్ మండలంలో గల క్వీన్స్ హైస్కూల్ ( గ్రీన్ గ్రోవ్ క్యాంపస్ ) విద్యార్థులు 2025 సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో 50% పైగా విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించి మండల స్థాయిలో ప్రథమంగా నిలిచారు, ఏ వన్ గ్రేడ్లు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి,, మరియు పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి అభినందించి విద్యార్థులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గ్రీన్ గ్రోవ్ పాఠశాల 100% ఉత్తీర్ణత సాధిస్తూ ఈ సంవత్సరం కూడా ఆ విజయాన్ని అందుకున్నందుకు సంతోషాన్ని వెలిబుచ్చారు. విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలతో పాటు చక్కటి ఐఐటీ ఫౌండేషన్ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తూ విద్యార్థుల భవితకు పునాది వేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా
# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఉత్తీర్ణత



**చౌటుప్పల్ ఏప్రిల్ 30 (సాక్ష్యం)** 10వ తరగతి 2025 సంవత్సరం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా చౌటుప్పల్ మున్సిపాలిటీ లింగోజిగూడెంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించి తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఉత్తీర్ణులైన విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పాఠశాలలో 9 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాసి 100% ఫలితాలు సాధించడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. బట్టు అనూష అనే విద్యార్థిని 503 మార్కులతో చౌటుప్పల్ మండల స్థాయి ర్యాంకును సాధించిందని తెలిపారు. మంచి మార్కులతో విద్యార్థులు ఉత్తీర్ణులైనందుకు గ్రామ ప్రజలు కూడా అభినందించారని తెలిపారు. మునుముందు పాఠశాలలో విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్, ఉ పాధ్యాయులు మాధవ రెడ్డి ,అరుణ, పురుషోత్తమ చారి,విజయలక్ష్మి,రమేష్ రెడ్డి, బండి అనిల్ కుమార్ రెడ్డి, దేవేందర్ పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో
# పతిభ చాటిన వరగంటి సాయి చరిత





**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని శివంపేట్ గ్రామానికి చెందిన వరగంటి సాయి చరిత గోలి సాయి తపస్వి లు కొంపల్లి లో ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నారు. బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాలలో 600మార్కులకు గాను 574 మరియు 570 మార్కులు సాధించడం విశేషం మంచి మార్కులు సాధించడం తో వారి తల్లితండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.భవిష్యత్ లో కూడా ఇలాగే మంచి మార్కులు సాధిస్తూ ఎన్నో విజయాలు సాధించాలని ఆ దేవున్ని కోరుకుంటున్నామని తల్లిదండ్రులు అన్నారు.

## శివంపేట మండలంలో
# ఎస్ఎస్సి ఫలితాలలో బాలికలదే పై చేయి!

ఎంఈఓ బుచ్చ నాయక్!





**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో బాలికలదే పై చేయగా ఉ త్తీర్ణత సాధించడం జరిగిందని మండల విద్యాధికారి బుచ్చానాయక్ తెలిపారు. శివంపేట మండల టాపర్ గా గోమారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని కే ,రిక్షిత550 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది అని ద్వితీయ స్థానంలో పెద్ద గొట్టిముక్కల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని శ్రీవల్లి 545 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారని తెలిపారు. వీరిని ప్రధానోపాధ్యాయులు, ఉ పాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు అభినందించారు.

# పదవ తరగతి ఫలితాలలో ప్రతిభ చాటిన కామలి మనోజ్!



**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని పెద్ద గొట్టిముక్ల గ్రామానికి చెందిన కామాలి మనోజ్ తండ్రి నాగేష్. గోమారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువును అభ్యసించారు. బుధవారం వెలువడిన 10వ తరగతి ఫలితాలలో 600 మార్కులకు గాను 535 మార్కులు సాధించారు. గోమారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి ఇన్నిమార్కులు సాధించడం గొప్ప విషయమని తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాగే మంచి మార్కులు సాధిస్తూ ఎన్నో విజయాలు సాధించాలని ఆ దేవుని కోరుకుంటున్నామని తల్లిదండ్రులు అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన
# డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్

– మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు






**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బాల్య తండా కు చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు జరుపుల కాలు నాయక్ పద్మావతి గార్ల కూతురు సంగీత వెడ్స్ నవీన్ నాయక్ ల వివాహ వేడుక కాలు నాయక్ స్వగృహంలో జరిగినది ఇట్టి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే .డి.ఎస్. రెడ్యా నాయక్. మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామడుగు అచ్యుత్ రావు గుగులోత్ వెంకన్న , నా రెడ్డి సుదర్శన్ రెడ్డి , దామోదర్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి శారద రవీందర్ , వెంకన్న , హుస్సేన్, మక్షుద్, శ్రీను, బాలాజీ, రాంబాబు, హరినాయక్, వెంకన్న , హరి, తదితరులు పాల్గొన్నారు

# కృత్రిమ మేధస్సుతో కంటి లెన్సు అమరిక



**వరంగల్ - ఏప్రిల్ 30 సాక్ష్యం న్యూస్** హనుమకొండ నగరంలోని శరత్ మాక్సివిజన్ ఐ హాస్పిటల్ తెలంగాణలోనే మొట్టమొదటిసారిగా కృత్రిమ మేధస్సు (%ూ×%)తో రూపొందించిన కంటిలోని లెన్స్ను అమర్చినట్లు ప్రకటించింది. మాక్సివిజన్ ఐ హాస్పిటల్ గ్రూప్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ చిలుకూరి శరత్ బాబు నేతృత్వంలో ఈ ప్రక్రియ జరిగిందని శరత్ మాక్సివిజన్ ఐ హాస్పిటల్ ఒక ప్రకటనలో తెలిపింది. తెలంగాణలోనే మొట్టమొదటిసారిగా రేనర్ రేవన్ గెలాక్సీ ఇంట్రాఆక్యులర్ లెన్సులు (%×ూం%) విజయవంతంగా అమర్చడం ద్వారా శరత్ మాక్సివిజన్ ఐ హాస్పిటల్ నేత్ర సంరక్షణలో ఒక కొత్త శిఖరాన్ని చేరుకుంది. ఈ అత్యాధునిక %ూ×%-తో రూపొందించిన సాంకేతికత, అన్ని దూరాల నుండి - దూరం, మధ్యస్థం మరియు దగ్గర - అద్భుతమైన దృష్టిని అందించడం ద్వారా రోగులకు నిజమైన కళ్లద్దాల స్వాతంత్ర్యాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. దీని ప్రత్యేకమైన స్పైరల్ ఆప్టికల్ డిజైన్ రాత్రిపూట దృష్టిలో కలిగే ఇబ్బందులను కూడా గణనీయంగా తగ్గిస్తుంది. ఈ అభివృద్ధి అత్యాధునిక పరిష్కారాలను అందించడానికి మరియు రోగుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి శరత్ మాక్సివిజన్ యొక్క నిరంతర నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రతినిధి మాట్లాడుతూ, "%ూ×% నేత్ర వైద్య శాస్త్రాన్ని ఎలా విప్లవాత్మకంగా మారుస్తుందో చూడటానికి మేము చాలా సంతోషిస్తున్నాము మరియు ఈ అద్భుతమైన విజయాన్ని సాధ్యం చేసిన మా అంకితభావం కలిగిన బృందానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాము" అని అన్నారు.

# ఘనంగా పోచమ్మకు బండ్ల ఊరేగింపు





**మెదక్ టేక్మాల్, 30,( సాక్ష్యం న్యూస్ ):-** శివసత్తుల పూనకాలు.. ఎలకుర్తి నల్లపోచమ్మదేవి ఆలయానికి జాతర శోభ వచ్చింది. టేక్మాల్ మండల పరిధిలోని ఎలకుర్తి గ్రామంలోని నల్లపోచమ్మ, దుర్గమ్మ,జాతర ఉత్సవాల్లో భాగంగా బుధవారం బండ్ల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులు బండ్లను ఊరేగించి, మొక్కులు తీర్చుకున్నారు. యువత నృత్యాలు కేరింతలు, ఆకట్టుకున్నాయి. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా టేక్మాల్ పోలీస్ సిబ్బంది భక్తులకు రక్షణ కల్పించారు. మహేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, లచ్చి రెడ్డి, మధు రెడ్డి, నరేందర్ రెడ్డి, సంజీవ రెడ్డి, మనోజ్ రెడ్డి, కందిపల్లి మానయ్య, కందిపల్లి కిరణ్ కుమార్, మాధవ రెడ్డి,సంగమేశ్వర్ రెడ్డి,బాపు రెడ్డి, కందిపల్లి వెంకట్ రాంలు వి ఆర్ ఓ, కే ఈశ్వరయ్య, తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ముఠా గోపాల్



**హైదరాబాద్, ఏప్రిల్ 30, సాక్ష్యం న్యూస్ :** ముషీరాబాద్ నియోజకవర్గం అడిక్‌మెట్ డివిజన్ జెవి హై స్కూల్ వీధిలో రూ.4.50 లక్షల నిధులతో నిర్మించనున్న సివరేజి పైప్‌లైన్ పనులకు బుధవారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై వాటర్ వర్క్స్ మేనేజర్ శివతో పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ... నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులన్నింటిని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మీడియా ఇన్‌చార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఖలీల్, యూనుస్, లక్ష్మీపతి, బొట్టు శ్రీనివాస్, మేడి సత్యనారాయణ, రామస్వామి, హరీష్, స్థానికులు శ్రీను నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి రైల్వే టెర్మినల్ రవాణా సౌకర్యాన్ని కల్పించడంలో ప్రభుత్వం విఫలం: బిజెపి నేతలు

- మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ఎస్ ప్రభాకర్ నేతృత్వంలో నిరసన





**సికింద్రాబాద్, సాక్ష్యం ....**చర్లపల్లి రైల్వే టర్మినల్ ప్రారంభమై 4 నెలలు అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ సరైన సౌకర్యాలు కల్పించలేదు అందువలన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వెంటనే రోడ్ల విస్తరణ చేపట్టాలని వివిధ దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని రైల్వే టర్మినల్ పరిసర ప్రాంతాల్లో రహదారులలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ నేతృత్వంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల నర్సింగరావు, నవీన్ గౌడ్, అంజి కొరపాక, తదితరులు పాల్గొన్నారు.

# "పోలీసు శాఖకు అమూల్య సేవలు పదవీ విరమణ పొందిన అధికారులకు ఘన సన్మానం"



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈరోజు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను ఘనంగా సన్మానించారు. పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తు ప్రజలకు భద్రత కల్పిస్తూ, ప్రజాసేవకు అంకితంగా పనిచేసిన వారి సేవలను గుర్తిస్తూ ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది.

**పదావీవిరమణ పొందిన వారి వివరాలు**

1) భూక్యా కిషన్, ఏ ఎస్ ఐ-1962, జిల్లా స్పెషల్ బ్రాంచ్ లో విధులు నిర్వహిస్తున్నారు,
2) సోమా కుమారస్వామి ఏ ఎస్ ఐ - 881,కొత్తగూడ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నారు.
3) స్వర్ణపాక పాపయ్య, హెచ్ సి 1575, గంగారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు.
4) మహమ్మద్ అహ్మద్, ఏ ఎస్ ఐ- 848, డి సి ఆర్ బిలో విధులు నిర్వహిస్తున్నారు.
5) పెద్దిరెడ్డి రమేష్, ఏ ఎస్ ఐ- 875, మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పదవీ విరమణ పొందిన అధికారులు తమ జీవితంలో ముఖ్యమైన భాగాన్ని పోలీసు శాఖకు అంకితం చేశారు. వారి కృషి, నిబద్ధత, సేవాభావం శాశ్వతంగా గుర్తించబడతాయి. వారు నూతన అధికారులకు ప్రేరణగా నిలిచారు. పదవీ విరమణ అనంతరం వారు ఆరోగ్యంగా, సుఖంగా జీవించాలని, కుటుంబంతో ఆనందంగా కాలాన్ని గడిపించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం," అని అన్నారు.సన్మానితులుగా పాల్గొన్న పదవీ విరమణ పొందిన అధికారులు తమ అనుభవాలను పంచుకుంటూ, పోలీస్ జీవితంలోని ముఖ్యమైన ఘట్టాలను గుర్తు చేసుకున్నారు. వారు సేవ చేసిన సంవత్సరాలను గర్వంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పిలు తిరుపతిరావు, గంద్రతి మోహన్, విజయ్ ప్రతాప్, సీఐలు నరేందర్, సరవయ్య, సత్యనారాయణ, ఆర్.ఐలు నాగేశ్వర్రావు, అనిల్ ఇతర సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వారంతా పదవీ విరమణ పొందిన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అధికారులను అడ్డం పెట్టుకొని మేడే జెండా గద్దె (అమరుల స్మృతి చిహ్నాం)ను కూల్చివేయించిన కాంగ్రెస్ నాయకులు

- మేడే సాక్షిగా అమరవీరులకు అవమానం
- కుల సంఘం ముసుగులో కాంగ్రెస్ నేతల దిగజారుడు రాజకీయాలు
- అమరుల స్మృతి చిహ్నాం కూల్చివేతపై స్థానిక ఎమ్మెల్యే స్పందించాలి
- సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి సాంబయ్య



**పాలకుర్తి, ఏప్రిల్ 30(సాక్ష్యం న్యూస్):-** మేడే సందర్భంగా పాలకుర్తి చౌరస్తాలో నిర్మించిన అమరు వీరుల స్మృతి చిహ్నాన్ని కొందరు కాంగ్రెస్ నేతలు దుర్బుద్ధితో కూల్చివేయడాన్ని సిపిఐ (ఎంఎల్) లిపరేషన్ జనగాం జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య తీవ్రంగా ఖండించారు. బుధవారం పాలకుర్తిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మేడే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో మేడే గద్దె (అమరవీరుల స్మృతి చిహ్నాం) నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. దీని నిర్మాణానికి స్థానిక పంచాయతీ కార్యదర్శిని సంప్రదించామని, అలాగే ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి వారి మౌఖిక అనుమతితో నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. పక్కనే కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటు కోసం ఏర్పాటు చేసిన దిమ్మ ఉందని, దానికి ఎలాంటి ఆటంకం కలగకుండా రోడ్డు మధ్యలో డివైడర్ పైన స్మృతి చిహ్నాం నిర్మాణం చేశామని తెలిపారు.మేము సామాజిక అవగాహన తో రాజీవ్ గాంధీ విగ్రహం కూల్చాలనే అఖిల పక్ష భేటీలో రాజీవ్ విగ్రహాన్ని కాపాడాలని కోరిన సంగతి కాంగ్రెస్ నేతలు అప్పుడే మారిచిపోయారా? అని ఆయన అన్నారు. అయితే స్థానిక కాంగ్రెస్ నాయకులు కుల సంఘం ముసుగులో అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి స్మృతి చిహ్నాన్ని దగ్గరుండి తొలగించారని తెలిపారు. తద్వారా పచ్చి అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతున్నారని, అధికారం ఉందని అహంకారంతో విర్రవీగుతున్నారని తెలిపారు. ఇలాంటి నీచమైన రాజకీయాలను మానుకోవాలని హితవు పలికారు. ఈ కూల్చివేత ఘటనపై స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందించాలని, వారి పార్టీ నాయకులు అనుచరులు చేస్తున్న అరాచకాలను గుర్తించాలని సూచించారు. అమరవీరుల స్మృతి చిహ్నాన్ని పున నిర్మించేందుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి సూచించారు. అధికారులు అధికార పార్టీ చేతిలో పావులుగా మారొద్దని, కాంగ్రెస్ పార్టీ నాయకుల తొత్తులుగా వ్యవహరించవద్దని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జీడీ సోమయ్య, తాల్లపెల్లి మల్లయ్య, మండల కార్యదర్శి కొనకటి కళింగరాజు, గాయాల బాబు. గ్యార రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం మండల టాపర్ గార రక్షిత





**ఏటూరునాగారం ఏప్రిల్ 30(సాక్ష్యం న్యూస్)** పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఏటూరునాగారం మండల రామన్నగూడెం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన గార రక్షిత మండల టాపర్ గా నిలిచిందని ఎంఈవో కొయ్యడ మల్లయ్య తెలిపారు. 600 మార్కులకు గాను 571 మార్కులు సాధించినట్లు తెలిపారు. రెండో స్థానంలో ఇర్సవడ్ల శరణ్య 559/600, ఏ ట ూ ర ు నా గా ర ం జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన హర్షిత్ 559/600 మార్కులు సాధించారని తెలిపారు. మండల టాపర్ గా రావడంతో ప్రధానోపాధ్యాయులు . మండల విద్యాశాఖ అధికారి. కొయ్యడ మల్లయ్య హర్షం వ్యక్తం చేశారు. మండలంలో 95.08 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

# సింగరేణి కార్మికుల శ్రమదోపిడీ

కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుకు డిమాండ్

**కొత్తగూడెం,ఏప్రిల్30 సాక్ష్యం న్యూస్ :**మేడే అనగానే తెలంగాణలో సింగరేణి, ఆర్టీసీ కార్మికులే గుర్తుకు వస్తారు. అనేక సంస్థలు ఉన్నా ఈ రెండు సంస్థల్లో కార్మికులకు ఇంకా న్యాయం జగ్సా ఉంది. శ్రమదోపిడీకి గురవుతున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసి ఆ వ్యవస్థనే రద్దు చేస్తామని ఇచ్చిన హామీ అమలు చేసి వారి సంక్షేమంపై దృష్టి పెట్టా. శ్రమదోపిడీకి గురవుతున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులను ఆదుకుని వారికి ఉద్యోగ భరోసా కృంచా. కేంద్ర ప్రభుత్వంతో సమానంగా ఉద్యోగులకు వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చారు కనుక కోల్ ఇండియాలో జరిగిన ఒప్పందాలను సింగరేణిలో అమలు చేయాల్సి ఉంది. ప్రధానంగా సింగరేణి కార్మికుల వల్లనే ఇవాళ బొగ్గు ఉత్పత్తి జరిగి విద్యుత్ రంగానికి కీలక భూమికను నిర్వహిస్తున్నారు. వీరు లేకుంటే థర్మల్ పవర్ లేదన్నది గుర్తించాలి. వృత్తిగతంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇందులో ఆరోగ్య సమస్య అతి ప్రధానమైనది. బొగ్గుబావుల్లో గి తమ ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గును వెలికి తీస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వారి పోరాటం మరువలేని. ప్రపంచ కార్మిక నోత్సవం స్ఫూర్తితో కార్మికులు మరింతగా ఉత్పత్తి క్షేత్రంలో పనిచేసేలా ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉం. సింగరేణి యాజమాన్యం వేతన ఒప్పందాలను, కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మిక హక్కులను కాలరాస్తుందన్న విమర్శలు ఉన్నాయి. అలాంటివి లేకుండా ఆదాయ వనరుగా ఉన్న కార్మికులను ఆదుకోవాల్సి ఉం. కోల్ బెల్ట్‌లో గెచిన ఎంపీలు సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముందు నిలబడా. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సి ఉం. సింగరేణిలో కొత్త బావులు విస్తరస్తామని, ఉపాధి పెంచుతామని, కార్మిక హక్కుల కాపాడుతామని ఇచ్చిన హామీలు అమలు కావాల్సి ఉం.అలాగే వారసత్వ ఉద్యోగాలు ఇంకా అందని ద్రాక్షగా మిగిలిం. సింగరేణిలో పనిచేసి బయటకు వచ్చిన కార్మికులు మళ్లీ ఏ పనీ చేయలేని స్థాయిలో నిసత్తువ కగి ఉంటారు. వారిని ఉత్పాదక శక్తిగా గుర్తించి ఆదుకోవడంలో ప్రభుత్వాలు ఉదారంగా వ్యవహరించి ఆదుకోవా. కొత్త బొగ్గుబావుల విస్తరణతోనే ఉద్యోగాలు సృష్టించ బడతాయి. అప్పుడే సింగరేణి మనుగడ కొనసాగుతుం. కార్మికుల సంక్షేమంపై సింగరేణి యాజమాన్యం దృష్టిసారించాలి. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్పత్తి పెరుగుతుందని గుర్తించాలి. ఇప్పటికైనా సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉం. పాలకులు సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కార్మికులు కోరుకుంటున్నారు. కోల్ ఇండియా ఒప్పందాలను అమలు చేయాలని, కార్మిక వ్యతిరేక విధానాలను యాజమాన్యం విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# వ్యసనం అనర్థ హేతువు (ఆధ్యాత్మిక చింతన)

**తిరుమల,ఏప్రిల్30 సాక్ష్యం** సోమరిని ఎవ్వరూ ఏమీ చేయలేరు. కష్టపడే తత్వం లేని వారిని దేవుడు కూడా ఆదుకోలేడు. ఎవరో వస్తారని ఏదో చేస్తాని భ్రమలో మునిగిపోతూ కర్తవ్యాన్ని మరచే మనిషిని దేవుడు కూడా బాగుపరచలేడు.మనిషికి భాగ్యదాయక క్షణాలు ఎప్పుడో కానీ రావు. అలా వచ్చినవాటిని చక్కగా ఉపయోగించుకొనేవాడికి జీవితం ఆనంద బృందావనం అవుతుం. సత్యం కఠినంగానే ఉంటుం. మనిషి సత్యవచస్సులోని ఆంతర్యాన్ని తెలుసుకొని ఆచరిస్తే, ఆ కఠినవచస్సు అమృతమయం అవుతుం. అనేక వ్యసనాలకు మనిషి బానిస అవుతాడు. అలాంటివాడికి వ్యసనాలను మానుకొమ్మని చెప్పే మాటలు రుచించవు. నిప్పుల్లోకి దూకే మిడతకు ఆ నిప్పు క్బావేస్తుందనే సత్యం తెలియదు. భయం కాని, భక్తి కాని లేని మనిషి తెగిన గాలిపటంలా ఎక్కడ పతనమవుతాడో ఎవరికీ తెలియదు. చేతులు కాలాక ఆకులు పట్టుకొన్న చందంగా, మనిషి అధోగతిపాలైన తరవాత జ్ఞానోదయమైనా చేయగలిగిందేమీ ఉండదు.

# ఎండల్లో ఉపాధి కార్మికులు అవస్థ

కూలీలకు కనీస సౌకర్యాలు సున్నా

కూలీ గిట్టకున్నా తప్పని పని

**విజయవాడ,ఏప్రిల్30 సాక్ష్యం న్యూస్** ఆంధ్రప్రదేశ్‌లోనూ ఎండలు ఠారెత్తిస్తున్నాయి. వడగాలులు ఉధృతంగా వీస్తున్నాయి. వేసవి తీవ్రత, వడగాల్పులతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. ఇళ్లకే పరిమితమైన ప్రజలు ఇప్పుడు ఎండలతో ఇంటినుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాల్లో ఉపాధి హామీ కార్మికులు ఎండలోనే పనులు చేస్తూ శ్రమను స్వేదంగా చిందిస్తున్నారు. వ్యవసాయ కార్మికుల వలసలను నివారించేందుకు వీలుగా ఈ ఏడా వారికి కనీస పనిదినాలను కల్పించాలన్న లక్ష్యంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నా ప్రత్యేక వసతులేమీ కల్పించడం లేదు. కూలీల రక్షణ చర్యలు తగిన రీతిలో లేవు. ప్రధానంగా మెడికల్ కిట్లు అందుబాటులో లేవు. ఎవరైనా ప్రమాదానికి గురైనా, వేసవి తీవ్రతకు పడిపోయినా ప్రథమ చికిత్స చేసేందుకు తగిన జాగ్రత్తల్లేవు. పంట కాల్వల పనులు ఎక్కువగా చేయిస్తున్నారు. మళ్లీ ఎండలో వెళ్లి ఎండలో పనులకు రావడం కష్టంగా ఉందని కూడా కూలీలు వాపోతున్నారు. అధికారులు ఇచ్చే కొలతల ప్రకారం పనులు చేయడం కష్టంగా ఉం. పలుగులతో కాల్వలను తవ్వేందుకు ప్రయత్నించగా చాలా మంది మహిళా కూలీలు చేతులు బొబ్బలు ఎక్కుతున్నాయి. ఎండ తీవ్రతకు పలుగులు కూడా కాలిపోతున్నాయని మధ్యాహ్నం మూడు గంటల సమయంలో వీటిని పట్టుకుని తవ్వకాలు నిర్వహించలేకపోతున్నామని మహిళా కూలీలు వాపోతున్నారు. మజ్జిగ, మంచినీళ్ల పంపిణీ అంతంత మాత్రంగానే ఉంది. తాగునీటిని కార్మికులు వారి ఇళ్ల నుంచే తీసుకువెళ్తున్నారు. వేతనాలు ప్రతి రెండు వారాలకు ఒకసారి చెల్లించాల్సి ఉండగా ఆరేడు వారాలకు కూడా కొన్ని ప్రాంతాల్లో వేతనాలు రావడం లేదని కార్మికులు చెబుతున్నారు. పనులు జరిగే ప్రదేశాల్లో విశ్రాంతి కోసం టెంట్లు వేయాలన్న నిబంధనలు ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వడదెబ్బ తగిలి ఉపాధి కూలి మృతి చెందినా కనీస సౌకర్యాల కల్పనలో జిల్లా యంత్రాంగం పట్టించు కోవడం లేదు. ఉపాధి కూలీల రక్షణ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. పనులు జరిగే ప్రదేశాల్లో విశ్రాంతి కోసం టెంట్లు వేయాలన్న నిబంధనలు ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వడదెబ్బ తగిలి ఉపాధి కూలి మృతి చెందినా కనీస సౌకర్యాల కల్పనలో జిల్లా యంత్రాంగం పట్టించు కోవడం లేదు. ఉపాధి కూలీల రక్షణ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.




# ఐపీఎల్‌కు ధోనీ గుడ్ బై చెప్పే సమయం వచ్చేసింది

## అడమ్ గిల్‌క్రిస్ట్ ఆసక్తికర వ్యాఖ్యలు

చెన్నై సూపర్ కింగ్స్ సీనియర్ బ్యాటర్ మహేంద్రసింగ్ ధోనీ 43ఏళ్ల వయసులోనూ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అయితే ధోనీ ఐపీఎల్ రిటైర్మెంట్‌పై ఇప్పటికే అనేక సార్లు చర్చ జరిగింది. ఇదే ఆఖరి సీజన్ అంటూ గత రెండేళ్లుగా ధోనీ ఐపీఎల్ కెరీర్‌పై ప్రచారం సాగుతోంది. కానీ, ఆ ప్రచారాలను కొట్టిపారేయడం, మళ్లీ కొత్త సీజన్‌లో ధోనీ బరిలోకి దిగడం మామూలు విషయమైంది. తాజాగా అతడి ఐపీఎల్ కెరీర్‌పై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ అడమ్ గిల్‌క్రిస్ట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్‌కు ధోనీ గుడ్ బై చెప్పే సమయం వచ్చేసిందని గిల్ క్రిస్ట్ అభిప్రాయపడ్డాడు. 2025 సీజన్ తర్వాత ఐపీఎల్‌కు ధోనీ రిటైర్మెంట్ ప్రకటించాలని అన్నాడు. క్రికెట్‌కు, ఐపీఎల్‌కు ధోనీ ఒక ఐకాన్ లాంటివాడని చెప్పిన గిల్లీ, ఇందులో అతడు కొత్తగా నిరూపించుకోవాల్సిందేమీ లేదని పేర్కొన్నాడు.'క్రికెట్‌లో ధోనీ కొత్తగా నిరూపించుకోవాల్సింది ఏమీ లేదు. ఫ్యూచర్‌లో ఏం చెయ్యాలో అతడికి తెలుసు. కానీ, వచ్చే ఏడాది ధోనీ ఐపీఎల్ బరిలోకి దిగాల్సిన అవసరం లేదు. ధోనీ నువ్వు ఓ ఛాంపియన్, వరల్డ్ క్రికెట్‌కు ఐకాన్‌లాంటివాడివి. లవ్ యూ' అని గిల్‌క్రిస్ట్ పంజాబ్‌తో మ్యాచ్ ముంగిట అన్నాడు.అయితే పలుమార్లు తన రిటైర్మెంట్ ప్రస్తావన రావడం వల్ల స్వయంగా ధోనీయే ఇటీవల దీనిపై స్పందించాడు. ఇప్పట్లో రిటైర్మెంట్ ప్రకటించేది లేదని అన్నాడు. 'ఇప్పటికిప్పుడు ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించను. నేను ఇంకా ఐపీఎల్‌లో ఆడుతున్నా. ఈ విషయంపై ఏడాదికి ఒకసారి ఆలోచిస్తా. ప్రస్తుతం నాకు 43ఏళ్లు. జులైలో నా ఏజ్ 44ఏళ్లు వస్తాయి. ఇంకా ఆడాలా? వద్దా అని నిర్ణయించుకోవడానికి నాకు 10 నెలల టైమ్ ఉంది. నా రిటైర్మెంట్ ఎప్పుడు అని నిర్ణయించేది నేను కాదు, నా శరీరం. సీజన్ ప్రారంభానికి ముందు శరీరం సహకరిస్తుందనిపిస్తే ఆడతా. 'ఇక చాలు' అని అనిపించేంతవరకు కొనసాగుతాను' అని ధోనీ క్లారిటీ ఇచ్చేశాడు.కాగా, ప్రస్తుత సీజన్‌లో చెన్నై పలవంగా ఆడుతోంది. తొమ్మిదింట రెండే విజయాలతో పాయింట్ల పట్టికలో చిట్ట చివరగా ఉంది. దీంతో ప్లేఆఫ్స్ చేరడం దాదాపు కష్టమే!

# కుల్దీప్, రింకూ 'చెంపదెబ్బ' కాంట్రవర్సీ..

ఐపీఎల్ అంటే ఉత్కంఠ మ్యాచ్‌లే కాదు, కాంట్రవర్సీలకు కేరాఫ్ అడ్రస్. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత సీజన్‌లోనూ దిల్లీ క్యాపిటల్స్- కోల్‌కతా నైట్‌రైడర్స్ మ్యాచ్‌లో అనూహ్య ఘటన జరిగింది. ఈ మ్యాచ్ అనంతరం దిల్లీ ప్లేయర్ కుల్దీప్, కేకేఆర్ ఆటగాడు రింకూ సింగ్‌ను రెండుసార్లు చెంపపై కొట్టాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కుల్దీప్ చర్యలపై నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. ఇది క్రీడా స్ఫూర్తికి విరుద్ధం అని కామెంట్ చేస్తున్నారు.ఈ క్రమంలో దిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ తాజాగా ఈ కాంట్రవర్సీకి చెక్ పెట్టింది. ఈ ఇద్దరూ కలిసి ఉన్న వీడియో ఒకటి షేర్ చేసింది. ఈ



వీడియోలో రింకూ- కుల్దీప్ హార్ట్ సింబల్స్‌తో కెమెరాకు ఫోజు ఇస్తూ సరదాగా మాట్లాడుకుంటున్నారు. అంతేకాకుండా ఈ వీడియోకు ఓన్లీ ప్యార్ (ప్రేమ) అంటూ దిల్లీ క్యాపిటల్స్ క్యాప్షన్ కాసుకొచ్చింది. దీంతో నెటిజన్లు కూల్ అవుతున్నారు.మ్యాచ్ ముగిసిన తర్వాత కుల్దీప్- రింకూ సహా ఇతర ప్లేయర్లు కలిసి స్టేడియంలో మాట్లాడుకుంటున్నారు. అప్పటిదాకా నవ్వుతూ సరదాగా మాట్లాడిన కుల్దీప్ ఉన్నట్టుండి రింకూపై ఓ చెంప దెబ్బ వేశాడు. ఏం జరిగిందో తెలియని కోల్‌కతా ప్లేయర్ రింకూ ఆశ్చర్యానికి లోనయ్యాడు. అయినప్పటికీ ఈ విషయాన్ని తాను ఫన్నీగానే తీసుకున్నాడు. అయితే వెంటనే కుల్దీప్ మరోసారి కొట్టడం వల్ల రింకూ అసహనానికి లోనైనట్లు ఆ విడియోలో కన్పించింది.కాగా, మ్యాచ్ విషయానికొస్తే కోల్‌కతా 14 పరుగుల తేడాతో నెగ్గింది. 205 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో దిల్లీ ఓవర్లన్నీ ఆడి 190-9 పరుగులకే పరిమితమైంది. డూప్లెసిస్ (62), అక్షర్ పటేల్ (43) రాణించారు. చివర్లో విప్రజ్ నిగమ్ (39) పోరాడినా ఫలితం దక్కలేదు. కేకేఆర్ బౌలర్లలో సునీల్ నరైన్ 3, వరుణ్ చక్రవర్తి 2, అనుకుల్ రాయ్, వైభవ్, రస్సెల్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన కోల్‌కతా 20 ఓవర్లలో 204-9 స్కోర్ చేసింది. రఘువంశీ (44), రింకూ సింగ్ (36) రాణించారు. గుర్బాజ్ (26), నరైన్ (27) వేగంగా ఆడారు.

# నాభార్తను జట్టులో నుంచి తప్పించడానికి ప్రయత్నాలు

## పుజారా భార్య షాకింగ్ కామెంట్స్

మిడిలార్డర్‌లో గోడ కట్టినట్లు ఉండిపోయే బ్యాటర్లలో రాహుల్ ద్రవిడ్ తర్వాత ఛతేశ్వర్ పుజారా అనే చెప్పాలి. ఈ టెస్టు స్పెషలిస్టు తన కెరీర్‌లో ఎన్నో అపురూప ఇన్నింగ్స్‌లు ఆడి జట్టుకు విజయాలను అందించాడు. అయితే ఇప్పుడు అతడికి జాతీయ జట్టులో చోటు మాత్రం దక్కడం




లేదు. తాజాగా జట్టులో నుంచి పుజారాను తప్పించడానికి జరిగిన ప్రయత్నాలు గురించి.. అతడి భార్య షాకింగ్ కామెంట్స్ చేసింది. 2018-19 బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సమయంలో జరిగిన విషయాన్ని ఇప్పుడు బయటపెట్టింది. ఈ విషయాన్ని ది డైరీ ఆఫ్ ఏ క్రికెటర్ వైఫ్ పుస్తకంలో ఆమె రాసుకొచ్చింది.2018-19 ఆస్ట్రేలియా పర్యటన (బోర్డర్-గావస్కర్ ట్రోఫీ)లో భారత్ 2-1 తేడాతో సిరీస్ కైవసం చేసుకోవడంలో కీలకపాత్ర పోషించాడు పుజారా. అయితే వాస్తవానికి ఆ సిరీస్ లోని మూడో టెస్టు(మెల్‌బోర్న్ టెస్ట్)కు ముందు పుజారాను జట్టు నుంచి తప్పించాలని చర్చలు జరిగాయట. "ఛతేశ్వర్ అప్పుడు తనకు దొరికిన మూడు రోజుల బ్రేక్ ను పూర్తిగా విశ్రాంతికే ఉపయోగించాడు. అతడు తనకు తగిలిన గాయానికి చికిత్స చేయించుకుంటూ, గదిలోనే ఎక్కువ సమయం గడిపాడు. అయితే అప్పుడు ఒకసారి రూమ్ లో నుంచి బయటకి వచ్చినప్పుడు, ఎవరో ఫోన్‌లో కాస్త గట్టిగా మాట్లాడుతుంటే ఇలా విన్నాడు. 'పుజార్ ఫిట్‌గా లేడు. అతడిని నెక్స్ట్ మ్యాచులో ఆడించకూడదు' అని అంటుంటే నా భర్త విని బాధపడ్డాడు. కానీ అప్పుడు ఆ విషయాన్ని ఆయన నాతో చెప్పలేదు.""ఆస్ట్రేలియా టూర్ ముగిశాక ఛతేశ్వర్ పుట్టిన రోజు నాకు ఈ విషయం తెలిసింది. అప్పుడు నేను సోషల్ మీడియాలో వచ్చిన విషెస్ చదువుతున్నాను. ఓ వ్యక్తి ఎంతో సున్నితంగా, హృదయాన్ని హత్తుకునేలా శుభాకాంక్షలు తెలిపాడు. ఆ మెసేజ్‌ని చదివి, 'ఎంతో అందమైన విషెస్, మంచి మాటలు!' అని ఛతేశ్వర్‌కు చెప్పాను. కానీ అతడు ఒక్క మాట కూడా సమాధానం ఇవ్వలేదు. దీంతో 'ఏమైంది?' అని అడిగాను. కానీ అతడు నోరు మెదపలేదు. కానీ చివరకు బలవంతంగా చెప్పించాను. 'విషెస్ అద్భుతంగా చెప్పారు అంటూ నువ్వు పొగడ్తలు కురిపిస్తున్న ఈ వ్యక్తే.. నన్ను ఫిట్‌నెస్ కారణంగా జట్టులోంచి తీసేయాలని అనుకున్నాడు'. అని నాతో చెప్పాడు. అది విని నేను ఆశ్చర్యపోయాను. నా భర్త ఆ సిరీస్ లో ఎన్నో బాధలు ఎదుర్కొన్నప్పటికీ, ఆ పర్యనటలో జరిగిన నాలుగు టెస్టుల్లోనూ అద్భుత ప్రదర్శన చేసి, భారత్ సిరీస్ గెలవడంలో కీలక పాత్ర పోషించారు." అని పుజారా భార్య రాసుకొచ్చింది.2018-19 బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో పుజారా అదిరే ప్రదర్శన చేశాడు. తొలి టెస్ట్ (అడిలైడ్)లో 123, 71 పరుగులు చేశాడు. పెర్త్ టెస్ట్‌లో తక్కువ పరుగులే చేసినా, మెల్‌బోర్న్, సిడ్నీ టెస్టుల్లో వరుసగా 106, 193 పరుగులతో తిరిగి ఫామ్ అందుకున్నాడు. ఆ సిరీస్‌లో 75 సగటుతో మొత్తం 521 పరుగులు చేసి, మూడు శతకాలు నమోదు చేసిన పుజారా, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును అందుకున్నాడు. ఓ సందర్భంలో పుజారా మాట్లాడుతూ.. "నా క్రికెట్ కెరీర్‌లో 2018-19 బోర్డర్- గవాస్కర్ ట్రోఫీ అత్యుత్తమ సిరీస్. అప్పుడు నేను బ్యాటింగ్ చేసిన విధానం, ఏకాగ్రత బాగుంది. ఆ సిరీస్‌లో శారీరకంగా, మానసికంగా చాలా ఒత్తిడి ఎదుర్కొన్నాను" అని చెప్పుకొచ్చాడు.

# అఫ్రిది వ్యాఖ్యలపై చలరేగిన వివాదం

సోషల్ మీడియాలో పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది- టీమ్ఇండియా మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ మాటల యుద్ధం వైరల్‌గా మారింది. 2025 ఏప్రిల్ 22న జమ్మూ- కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనిపై అఫ్రిది భారత సైన్యం గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో వివాదం మొదలైంది.దాడి తర్వాత అఫ్రిది ఒక పాకిస్థాన్ న్యూస్ ఛానెల్‌లో వింత వాదన చేశాడు. భారత సైన్యం తమ సొంత ప్రజల మరణాలకు పరోక్షంగా బాధ్యత వహించిందని, ఈ ఘటనకు సైన్యం ఆ ప్రాంతంలో లేకపోవడమే కారణమని అన్నాడు. కశ్మీర్‌లో 800,000 మంది సైన్యం ఉన్నప్పటికీ, వారు దాడిని నిరోధించడంలో విఫలమయ్యారని పేర్కొన్నాడు. భారతదేశం తరచుగా ఇటువంటి ఘటనలకు ఆధారాలు లేకుండా పాకిస్థాన్‌ని నిందిస్తుందని, భారతదేశంలో పటాకులు పేలినా, పాకిస్థాన్‌ని నిందిస్తారని అఫ్రిది ఆరోపించాడు. అతడి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ఈ క్రమంలోనే శిఖర్ ధావన్ స్పందించాడు. 'టైమ్స్ ఆఫ్ ఇండియా' కథనాన్ని ఉటంకిస్తూ, నిరాధారమైన ప్రకటనలు చేయడం మానేయమని సూచించాడు. ధావన్ 1999 కార్గిల్ యుద్ధంలో పాకిస్థాన్‌పై భారతదేశం సాధించిన విజయాన్ని గుర్తు చేశాడు. 'కార్గిల్ మే భీ హరయా థా, ఆల్రెడీ ఇత్నా గిరే హుయే హెూ ఔర్ కిత్నా గిరోగే, బేవాజా కామెంట్స్ పాస్ కర్నే సే అచా హై అప్నే దేశ్ కీ తారక్కీ మై దిమాగ్ లగావో ఏ%బూాటతీఅఎఖాటటఅఎఖుశ్రీ%. హుమేన్ హమారీ ఇండియన్ ఆర్మీ పర్ జాయ్ భారత్! గర్వా మాతా గర్వా!' (కార్గిల్‌లో కూడా మేము మిమ్మల్ని ఓడించాం. మీరు ఇప్పటికే చాలా కిందికి దిగజారిపోయారు, మీరు ఇంకా ఎంత కిందికి వెళతారు? అనవసరమైన వ్యాఖ్యలు చేయడానికి బదులుగా, మీ దేశ పురోగతిపై దృష్టి పెట్టండి. మన భారత సైన్యం పట్ల మాకు చాలా గర్వంగా ఉంది)' అని పోస్ట్ చేశాడు.శిఖర్ ధావన్ స్పందనపై అఫ్రిది ఎక్కువసేపు మౌనంగా ఉండలేదు. తన సోషల్ మీడియా %శ% (గతంలో ట్విట్టర్) హ్యాండిల్‌లో వ్యంగ్యంగా సమాధానమిచ్చాడు. 'చౌరో జీత్ హార్ కో, ఆవో తుమ్హే చాయ్ పిలాట హున్




శిఖర్. చఫెంటాస్టిక్టీయా' అని పోస్ట్ చేశాడు. అంటే 'గెలవడం లేదా ఓడిపోవడం మర్చిపో. రండి శిఖర్, నేను మీకు టీ అందిస్తాను' అని చెప్పాడు.ఈ వ్యాఖ్య 2019లో భారత వైమానిక దళ పైలట్ అభినందన్ వర్థమాన్‌ను పాకిస్థాన్ బంధించిన ఘటనను సూచిస్తూ చేసిన అవమానంగా అనిపించింది. అప్పుడు విచారణ సమయంలో, అభినందన్ ప్రశాంతంగా 'టీ అద్భుతంగా ఉంది' అని అన్నాడు. ఇది ఒత్తిడిలో భారతీయుడి ధైర్యం , ప్రశాంతతకు ప్రతీకగా మారింది. చాలా మంది సోషల్ మీడియా వినియోగదారులు అఫ్రిది 'చఫెంటాస్టిక్టీయా' కామెంట్‌ను ఆ ఘటనకు సూచనగా చూశారు. అఫ్రిది ఉద్దేశపూర్వకంగా మాట్లాడాడని విమర్శించారు.

# బ్యాటర్ల వైఫల్యంతోనే మ్యాచ్‌లో ఓడాం

## ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్

తమ బ్యాటర్ల వైఫల్యంతోనే గెలిచే మ్యాచ్‌లో ఓటమిపాలయ్యామని ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ అన్నాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్)తో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన ఢిల్లీ 14 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన అక్షర్ పటేల్.. పవర్ ప్లేలో రాణించకపోవడం విజయవకాశాలను దెబ్బతీసిందన్నాడు. బ్యాటింగ్‌కు




అనుకూలంగా ఉన్న వికెట్‌పై తమ బ్యాటర్లు తేలిపోయారని చెప్పాడు. 'పవర్ ప్లేలో మేం సరిగ్గా లేదు. మా బ్యాటింగ్ కూడా సరిగ్గా లేదు. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్నా.. మేం చాలా తేలిగ్గా వికెట్లు కోల్పోయాం. ఇలాంటి పిచ్‌లపై పవర్‌ప్లేలో మెరుగ్గా రాణించడం కీలకం. మా బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. కానీ, బ్యాటింగ్ వైఫల్యం మా ఓటమిని శాసించింది. బౌలింగ్‌లోనూ 15-20 పరుగులు అదనంగా ఇచ్చాం. ఈ మ్యాచ్ సానుకూలాంశం ఏంటంటే.. పవర్ ప్లే తర్వాత కేకేఆర్ భారీ స్కోర్ చేయకుండా అడ్డుకున్నాం. బ్యాటింగ్‌లో ఇద్దరు ముగ్గురు బ్యాటర్లు రాణించి ఉంటే మ్యాచ్ మరింత ఉత్కంఠగా మారేది. విప్రజ్ బ్యాటింగ్ చేసే సమయంలో గెలుస్తామనే ఆశలు కలిగాయి. అషుతోష్ శర్మ రాణించి ఉంటే.. మా తొలి మ్యాచ్ తరహా ఫలితం పునరావృతమయ్యేది. ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు నా వేలికి గాయమైంది. బంతిని ఆపే ప్రయత్నంలో ప్రాక్టీస్ పిచ్‌పై డైవ్ కొట్టడంతో చర్మం ఊడిపోయింది. బ్యాటింగ్ చేసేటప్పుడు బ్యాట్ హ్యాండిల్ ఆ ప్రదేశానికి తగలడంతో తీవ్ర నొప్పి వచ్చింది. మా తదుపరి మ్యాచ్‌కు 3-4 రోజుల విరామం ఉంది. ఆ మ్యాచ్‌లోపు కోలుకుంటానని ఆశిస్తున్నా.'అని అక్షర్ పటేల్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 204 పరుగుల భారీ స్కోర్ చేసింది. అంగ్‌క్రిష్ రఘువంశీ(32 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 44), రింకూ సింగ్(25 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 36) రాణించారు. ఢిల్లీ బౌలర్లలో మిచెల్ స్టార్క్ మూడు వికెట్లు తీయగా.. విప్రజ్ నిగమ్, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు పడగొట్టారు. అనంతరం ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 190 పరుగులు చేసింది. ఫాఫ్ డుప్లెసిస్(45 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 62), అక్షర్ పటేల్(23 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 43) రాణించినా ఆ జట్టుకు ఆశించిన ఫలితం దక్కలేదు. కేకేఆర్ బౌలర్లలో సునీల్ నరైన్ మూడు వికెట్లతో ఢిల్లీ పతనాన్ని శాసించాడు. వరుణ్ చక్రవర్తి(2/39) రెండు వికెట్లు తీయగా..అనుకూల్ రాయ్, వైభవ్ అరోరా చెరో వికెట్ తీసారు.

# ఇంగ్లాండ్ పర్యటనకు బోర్డు ప్లాన్

## రజత్ పాటిదార్, కరుణ్ నాయర్‌లపై దృష్టి

ఐపీఎల్ 2025 ముగిసిన తర్వాత, టీం ఇండియా ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ కోసం ఇంగ్లాండ్‌లో పర్యటిస్తుంది. భారత జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు బీసీసీఐ సన్నాహాలు ప్రారంభించింది. ఐదు టెస్ట్‌ల సిరీస్, దానికి ముందు జరిగే ఇండియా 'ఎ' పర్యటన కోసం బోర్డు ఆటగాళ్ల పేర్లను సిద్ధం చేసింది. టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రకారం, రోహిత్ శర్మ ఇండియా 'ఏ', టెస్ట్ జట్ల కోసం ఎంపిక చేసిన దాదాపు 35 మంది ఆటగాళ్ల షార్ట్‌లిస్ట్‌లో చోటు దక్కించుకున్నాడు. టెస్ట్ జట్టులో అతని స్థానం గురించి ఊహాగానాలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇంత ముఖ్యమైన పర్యటనలో అతన్ని కెప్టెన్సీ నుంచి తొలగించడానికి జట్టు సిద్ధంగా ఉందో లేదో సెలెక్టర్లు, బోర్డు ఇప్పటికీ ఖచ్చితంగా చెప్పలేకపోతున్నట్లు తెలుస్తోంది. బోర్డు ఇంగ్లాండ్ పర్యటనను ప్లాన్ చేయడం ప్రారంభించింది. మే రెండవ వారం నాటికి సెలెక్టర్లు జట్లను ఎంపిక చేసే అవకాశం ఉంది. సెలెక్టర్లకు అతిపెద్ద తలనొప్పి ఏమిటంటే, 5 లేదా 6వ స్థానంలో స్థిరమైన మిడిల్ ఆర్డర్ టెస్ట్ బ్యాట్స్‌మన్‌ను కనుగొనడమే. ఈ స్థానానికి సెలెక్టర్లు రజత్ పాటిదార్, కరుణ్ నాయర్‌లను చూస్తున్నారంట. మే 25న ఐపీఎల్ ముగిసిన వారం తర్వాత ప్రారంభం కానున్న ఇండియా 'ఎ' సిరీస్‌లో వీరిద్దరినీ రంగంలోకి దింపే ఛాన్స్ ఉంది. ఆసక్తికరంగా, శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్‌లను ఇంకా షార్ట్‌లిస్ట్‌లో చేర్చలేదంట. బీసీసీఐ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం- ఈ సిరీస్ సమయంలో బలమైన కెప్టెన్ అవసరమని బోర్డు భావిస్తున్నందున రోహిత్ ఈ పర్యటనకు వెళ్లే అవకాశం ఉంది. ఇది ఆస్ట్రేలియా పర్యటన వలె కష్టంగా ఉండే అవకాశం ఉంది. మిడిల్ ఆర్డర్‌లో సర్ఫరాజ్ ఖాన్ సామర్థ్యంపై జట్టు యాజమాన్యం చాలా తక్కువ నమ్మకం చూపించింది. నాయర్, పాటిదార్ రెడ్ బాల్ ఆటగాళ్ళు, మంచి ఫామ్‌లో ఉన్నారు. వీరిలో కనీసం ఒకరు ఇండియా 'ఎ' జట్టులో ఉంటారని భావిస్తున్నారు. అయ్యర్ విషయానికొస్తే, టెస్ట్ క్రికెట్‌లో అతని పేలవమైన ప్రదర్శన ఆధారంగా గత సంవత్సరం అతనిని తొలగించారు. తుది నిర్ణయం ఇంకా తీసుకోలేదు.



# పాక్ పట్ల బంగ్లాదేశ్ సానుభూతి!

## మే నెలలో పాకిస్థాన్‌లో బంగ్లాదేశ్ జట్టు పర్యటన

ఒకవైపు పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత 28 మంది అమాయకుల హత్యలకు ప్రతిస్పందించడానికి భారత్ సిద్ధమవుతుండగా.. మరోవైపు పాకిస్థాన్ ప్రపంచం నుంచి ఒంటరిగా మారుతున్నట్లు కనిపిస్తోంది. కనీసం క్రికెట్ ఆడేందుకు ఏ పెద్ద జట్టు కూడా పాకిస్థాన్‌లో పర్యటించాలని నిర్ణయించుకోదు. ఇంతలో బంగ్లాదేశ్ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు పట్ల సానుభూతి చూపిస్తున్నట్లు కనిపిస్తోంది. 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం బంగ్లాదేశ్ జట్టు మే నెలలో పాకిస్థాన్‌లో పర్యటిస్తుందని పీసీబీ ప్రకటించింది.ఈ సిరీస్ మే 25 నుంచి జూన్ 3 వరకు ఫైసలాబాద్, లాహోర్‌లలో జరుగుతుంది. ఈ సిరీస్ మొదట్లో ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్(%ఖీూ%) కింద మూడు వన్డేలు, మూడు టీ20లను కలిగి ఉండాలని షెడ్యూల్ చేయబడింది. కానీ ఇప్పుడు 5 టీ20లు ఆడనున్నట్లు నిర్ణయించబడిందని.. ఈ సిరీస్ ఎఫ్టీపీలో భాగమని పీసీబీ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇందులో మొదట వన్డేలు, మూడు టీ20 మ్యాచ్‌లు ఉండేవి.అయితే




వచ్చే ఏడాది జరగనున్న ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని వన్డేలకు బదులుగా మరో రెండు టీ20 మ్యాచ్‌లను నిర్వహించడానికి రెండు బోర్డులు పరస్పరం అంగీకరించాయి. 17 సంవత్సరాల విరామం తర్వాత ఇక్బాల్ స్టేడియం అంతర్జాతీయ క్రికెట్‌ను స్వాగతించనుంది. 1978, 2008 మధ్య ఇక్కడ 24 టెస్ట్ మ్యాచ్‌లు, 16 వన్డే మ్యాచ్‌లు జరిగాయి. ఈ చారిత్రాత్మక వేదికలో చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఏప్రిల్ 2008లో బంగ్లాదేశ్, పాకిస్థాన్ మధ్య వన్డే మ్యాచ్ జరిగింది. గత సంవత్సరం సెప్టెంబర్‌లో మొదటి ఛాంపియన్స్ వన్డే కప్, గత నెలలో జాతీయ టీ20 కప్‌ను ఈ మైదానంలో విజయవంతంగా నిర్వహించారు.ఈ సిరీస్‌లోని మొదటి, రెండో టీ20 మ్యాచ్‌లు మే 25, 27 తేదీలు ఇక్బాల్ స్టేడియంలో జరుగుతాయి. మిగిలిన మూడు టీ20 మ్యాచ్‌లు మే 30, జూన్ 1, 3 తేదీలలో లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో జరుగుతాయి. బంగ్లాదేశ్ జట్టు మే 21న పాకిస్థాన్ చేరుకుంటుంది. మే 22 నుంచి 24 వరకు ఇక్బాల్ స్టేడియంలో శిక్షణా సెషన్లలో పాల్గొంటుంది.

# ఫిల్ సాల్ట్ పై కోహ్లీ ఫ్యాన్స్ ట్రోల్

పీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) మంచి ప్రదర్శన చేస్తూ ముందుకెళ్తోంది. ఆడిన 10 మ్యాచుల్లో ఏడింటిలో గెలిచింది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. అయితే ఆర్సీబీ ఇంత మంచి ప్రదర్శన చేయడానికి కారణం వాళ్ల ఓపెనర్లు. ఓవైపు విరాట్ కోహ్లీ యాంకర్ పాత్ర చేస్తుండగా, మరోవైపు ఫిల్ సాల్ట్ దూకుడుగా ఆడుతూ ఆకట్టుకుంటున్నాడు. అయితే తాజాగా అతడి విరాట్ కోహ్లీతో తనకున్న అనుబంధం గురించి మాట్లాడి విమర్శలకు గురయ్యాడు. కోహ్లీ అభిమానులు అతడిని తెగ ట్రోల్ చేస్తున్నారు. 'ఓ సారి నువ్వు ఐపీఎల్ లో ఫ్రెండ్స్ ఉండరు అని చెప్పావ్ కదా.. మరి నువ్వు ఇప్పుడు విరాట్ తో ఓపెనింగ్ చేస్తున్నావు కదా, మీరు ఫ్రెండ్స్ కాదా?'... 'అవును మేం కొలిగ్స్' అని ఫిల్ సాల్ట్ సమాధానమిచ్చాడు. 'అంటే కోహ్లీ ఫ్రెండ్ కాదు, కేవలం కొలిగ్ అని చెబుతున్నావ్ అంతే కదా' అని హోస్ట్ తిరిగి అన్నాడు. ఆ వెంటనే 'నేను ఎవరెవరితో కలిసి క్రికెట్ ఆడానో వాళ్లంతా నా ఫ్రెండ్స్. ఈ ఇంటర్వ్యూలో మీకు ఎక్స్ ట్రా స్టఫ్ ఇవ్వాలనుకోవట్లేదు, అందుకే ఇలా చెప్పాను' అంటూ మళ్లీ తిరిగి సమాధానమిచ్చాడు. అయితే ఫిల్ సాల్ట్ చెప్పిన ఈ సమాధానం కొంతమంది క్రికెట్ అభిమానులకు, కోహ్లీ ఫ్యాన్స్ కు నచ్చలేదు. ఫ్రెండ్ కాదు కేవలం కొలిగ్ అని అంటావా అంటూ విమర్శిస్తున్నారు. సాల్ట్ ను




మెగా వేలంలో ఆర్సీబీ రూ.11.5 కోట్లకు కొనుగోలు చేసింది. ప్రస్తుతం ఈ సీజన్ లో అతడు మంచి ఫామ్ లో ఉన్నాడు. ఆడిన 9 ఇన్నింగ్స్ లో 168.30 స్ట్రైక్ రేటుతో 239 పరుగులు చేశాడు. అందులో రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలానే విరాట్ కోహ్లీ కూడా జట్టు విజయాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నాడు. ఆడిన 10 ఇన్నింగ్స్ లో 63.28 సగటు, 138.87 స్ట్రైక్ రేటుతో 443 పరుగులు చేశాడు. ఇందులో ఆరు హాఫ్ సెంచరీలు ఉండగా... నాలుగు ఛేజింగ్ లో వచ్చినవే. ఇంకా ఆరెంజ్ క్యాప్ రేసులో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఈ జాబితాలో గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ సాయి సుదర్శన్ టాప్ లో ఉన్నాడు.

# HIT 3 గ్రేట్ థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే సినిమా. ఇందులో వైలెన్స్ ఎంజాయ్ చేసేలా వుంటుంది.

## ఖచ్చితంగా టార్గెట్ ఆడియన్స్ కి రీచ్ అయి బ్లాక్ బస్టర్ అవుతుంది: నేచురల్ స్టార్ నాని

నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ HIT: ది 3rd కేస్. శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటించింది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. ఈ చిత్రం, టీజర్, ట్రైలర్ పాటలతో విడుదలకు ముందే దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. HIT: The 3rd Case మూవీ మే 1న పాన్ ఇండియాగా విడుదల కానుంది. ఈ సందర్భంగా నేచురల్ స్టార్ నాని విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**హిట్ 3 కోసం దేశం అంత తిరిగారు కదా.. ఎలా ఉంది రెస్పాన్స్ ?**

-బ్రహ్మాండంగా ఉంది. షూటింగ్ కోసం అలాగే ప్రమోషన్స్ కోసం దేశ మొత్తం తిరిగాం,. ఆడియన్స్ నుంచి చాలా మంచి రెస్పాన్స్ ఉంది. ఆడియన్స్ సినిమాని చూడాలని ఫిక్స్ అయిపోయారు. సినిమా రాకముందే అలాంటి ఒక పాజిటివ్ వైబ్ రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**హిట్ 3 టీజర్ ట్రైలర్ లో చాలా వైలెన్స్ కనిపిస్తుంది ..ఇది ఎలాంటి సినిమా ?**

హిట్ ఫ్రాంచైజీ లో వచ్చిన రెండు సినిమాలు కూడా ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్స్. హిట్ 3 వచ్చేసరికి యాక్షన్ వైలెన్స్ కథ డిమాండ్ ని బట్టి వచ్చింది. ఇది రెగ్యులర్ సినిమాల ఉండదు. చాలా రిలేటబుల్, స్టైలిష్ గా ఉంటుంది. ఆర్గానిక్ గా కుదిరిన కొన్ని ఎలిమెంట్స్ వల్ల సినిమాలో చూస్తున్నప్పుడే విజల్ వర్తీ మూమెంట్స్ చాలా ఉంటాయి . ఈ సినిమాని వైలెన్స్ కోసం తీయలేదు. కథలో ఆర్గానిక్ గా వైలెన్స్ ఉంది. అది సినిమా చూస్తున్నప్పుడు మీకే అర్థమవుతుంది.

**మీ సినిమాలకి ఫ్యామిలీ ఆడియన్స్ చాలా ఎక్కువగా వస్తుంటారు కదా.. ఈ సినిమా వైలెన్స్ కారణంగా ఏమైనా ఎఫెక్ట్ ఉంటుందా?**

అడ్వాన్స్ బుకింగ్స్ చాలా అద్భుతంగా ఉన్నాయి. ఇది ఒక డిఫరెంట్ జోనర్ సినిమా. టార్గెట్ ఆడియన్స్ ని మెప్పిస్తే ఖచ్చితంగా సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది. ఈ సినిమా టార్గెట్ ఆడియన్స్ ని ఖచ్చితంగా మెప్పిస్తుంది.

**మీరు బాయ్ నెక్స్ట్ డోర్ ఇమేజ్ తో స్టార్ట్ చేసి తర్వాత నేచురల్ స్టార్ గా.. ఇప్పుడు చాలా వైలెంట్ సినిమాలు చేస్తున్నారు.. ఈ ట్రాన్స్ఫర్మేషన్ ని ఎలా చూస్తారు?**

-నేను దీన్ని ట్రాన్స్ఫర్మేషన్ గా చూడటం లేదు. ప్రతి సినిమాని ఒక కొత్త జోనర్ లో చేయాలని ప్రయత్నం చేస్తాను. హాయ్ నాన్న, జెర్సీ, దసరా, ఇప్పుడు హిట్ 3 ఇలా డిఫరెంట్ జోనల్లో చేసిన సినిమాలే.
-హిట్3 వైలెన్స్ సబ్జెక్టు డిమాండ్ బట్టే ఉంటుంది. స్క్రీన్ పై వైలెన్స్ చూస్తున్నప్పుడు అది డిస్టర్బ్ చేసేలా ఉండదు. ఆ వైలెన్స్ ఎంజాయ్ చేసేలానే ఉంటుంది. సలార్ లో యాక్షన్ చూసినప్పుడు ఎలా ఎంజాయ్ చేశారు ఇందులో యాక్షన్ అలానే ఉంటుంది. అయితే కేసు తాలూకా ఇంటెన్సిటీ ఎక్కువ ఉంటుంది. ఒక కమర్షియల్ సినిమా వైలెన్స్ ఎలా ఉంటుందో ఇందులో కూడా అలాంటి వైలెన్సే ఉంటుంది.

**డిఓపి షాన్ వర్గీస్ గారి గురించి ?**

-షాన్ గారు అద్భుతమైన కెమెరామెన్. ఆయన విజువల్ తో ఒక స్టోరీ చెప్పాలని ప్రయత్నిస్తారు. ఆయన పెట్టే ప్రతి ఫ్రేమ్ వెనక ఒక మంచి ఉద్దేశం ఉంటుంది. ఆయన ఒక షాట్ పెడితే అది ఆడియన్స్ ని ఏం ఫీలయ్యాలా చేస్తుందో అనే క్లారిటీతోనే పెడతారు. ఆయన విజువల్స్ ఎమోషన్ ని ఎన్హాన్స్ చేస్తాయి. ఈ సినిమాకి వెరీ ఇంపాక్ట్ ఫుల్ కెమెరా వర్క్ ఇచ్చారు.

**మిక్కి జే మేయర్ గారిని మ్యూజిక్ కోసం తీసుకోవడానికి కారణం ఏమిటి?**

-మిక్కి మంచి క్రాఫ్ట్ మ్యాన్, ఇప్పటివరకు మంచి ఫీల్ గుడ్ సినిమాలు చేశారు. ఆయన ఎప్పుడు కూడా థ్రిల్లర్ చేయలేదు. ఆయన ఒకవేళ థ్రిల్లర్ చేస్తే ఆ సౌండ్ చాలా కొత్తగా ఉంటుంది. ఆ ఉద్దేశంతో ఆయన్ని తీసుకోవడం జరిగింది. ఆయన బ్యాగ్రౌండ్ స్కోర్ ఆడియన్స్ ఒక న్యూ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది.

**ఈ సినిమాలో కొంత భాగం పహల్గమ్ లో షూట్ చేశామని విన్నాం**

-పహల్గమ్ డిఫరెంట్ లోకేషన్స్ లో 18 రోజులు షూట్ చేశాం. మొన్న జరిగిన ఘటన మమ్మల్ని కలిసివేసింది. అలాగే ఈ సినిమా సూట్ చేస్తున్నప్పుడే డిఓపి డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఓ వ్యక్తి అనారోగ్య కారణాల వల్ల కోల్పోవడం జరిగింది. ఆ ఘటన కూడా మమ్మల్ని చాలా బాధించింది.

**హీరోయిన్ శ్రీనిధి శెట్టి గురించి?**

-ఈ సినిమాలో ప్రతి పాత్రకి ఒక పర్పస్ ఉంటుంది . శ్రీనిధి చాలా అద్భుతంగా పెర్ఫామ్ చేసింది. ఆ క్యారెక్టర్ గురించి ఇప్పుడే ఎక్కువ విషయాలు రివిల్ చేయకూడదు. తన సొంత సినిమా అన్నట్టుగా చాలా సపోర్టివ్ గా ప్రమోషన్స్ లో కూడా చాలా యాక్టివ్గా పాల్గొంది. తనకి డియన్స్ లో చాలా మంచి క్రేజ ఉంది. తను ఈ సినిమాకి చాలా ప్లస్ అయింది.

**ఇలాంటి రా అండ్ ఇంటెన్స్ క్యారెక్టర్స్ చేయడం, ఆ క్యారెక్టర్ నుంచి బయటపడటం కష్టం కదా..?**

-ఏదైనా ఎక్సైట్మెంట్ ఉంటే కష్టం అనిపించదు. నేను నా వర్క్ ని చాలా ఎంజాయ్ చేస్తాను. అందుకే నాకు ఇది కష్టం అనిపించదు.

**హిట్ 3 సినిమా మీరే చేయడానికి కారణం ఏమిటి?**

అది సబ్జెక్టు డిమాండ్. ఈ సినిమా నేనే ఎందుకు చేశాను. ఈ సినిమా నేను చేయడానికి కారణం ఏంటనేది మీరు సినిమా చూసినప్పుడు మీకే తెలుస్తుందని భావిస్తున్నాను.

**రాజమౌళి గారు హిట్ ఫ్రాంచైజ్ లో వచ్చిన సినిమాలకి చీఫ్ గెస్ట్ గా రావడం ఎలా అనిపిస్తుంది?**

-రాజమౌళి గారు అంటే నాకు ఒక ఫ్యామిలీ మెంబర్. ఈవెంట్ కి మిస్ అవ్వకూడదని ఎంత బిజీలో ఉన్న ఆయన రావడం మాకు గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. మూడు సినిమాలు కి చీఫ్ గెస్ట్ గా వచ్చారు. నెక్స్ట్ వచ్చే సినిమాకి ఆయన చీఫ్ గెస్ట్ గా రాకపోతే ఎలా అనే టెన్షను మొదలైంది(నవ్వుతూ).

**హిట్ 3 కి అడ్వాన్స్ బుకింగ్స్ వైల్డ్ ఫైర్ లాగా ఉన్నాయి.. మీరు ఎలాంటి ఓపెనింగ్స్ ఎలాంటి నంబర్స్ ఎక్స్పెక్ట్ చేస్తున్నారు?**

-నెంబర్ గేమ్ లో నేను కొంచెం వీక్. అయితే ఈ మధ్య ఆడియన్స్ థియేటర్స్ కి రావడం లేదని తరచుగా వింటున్నాం. కానీ హిట్ 3 అడ్వాన్స్ బుకింగ్ చూస్తుంటే చాలా ఆనందంగా అనిపిస్తుంది. మనం ఎక్సయిట్ చేసే కంటెంట్ ఇస్తే ఆడియన్స్ కచ్చితంగా ఆడియన్స్ థియేటర్ కి వస్తారని నా అభిప్రాయం.

**హిట్ 3లో ఎలాంటి ఎమోషన్ ఉంటుంది?**

ఈ సినిమాలో చాలా మంచి ఎమోషనల్ హై ఉంది. అది ఒక ప్రామిస్ రిలేటెడ్ ఎమోషన్. అది చాలా బ్యూటిఫుల్ గా హోల్డ్ అవుతుంది. అది మీరు బిగ్ స్క్రీన్ పై చూడాల్సిందే.

**హిట్ 3తో పాటు మరికొన్ని సినిమాలు వస్తున్నాయి ఈ పోటీని ఎలా చూస్తారు?**

-అన్ని సినిమాలు బాగా ఆడితేనే మన సినిమా ఇంకా బాగా ఆడుతుంది. సినిమాలో ఉన్న అందరం అన్ని సినిమాలు అద్భుతంగా ఆడాలని కోరుకోవాలి. అన్ని సినిమాలు వాడితే అందరి బిజినెస్ లు పైకి వెళ్తాయి. ఓవరాల్ గా ఇండస్ట్రీ అద్భుతంగా ఉంటుంది.

**మీ నుంచి సినిమా వస్తుందంటే కచ్చితంగా హిట్ అవుతుందనే నమ్మకం ఆడియన్స్ లో కలిగింది. అలాంటి నమ్మకాన్ని తెచ్చుకున్నందుకు ఎలా ఫీలవుతున్నారు ?**

-నా పనిని నేను నిజాయితీగా చేసుకుంటూ వెళ్లడం వల్ల ప్రేక్షకుల్లో నమ్మకం కలిగింది. నన్ను ఆడియన్స్ ని సపరేట్ చేయను. నేను ప్రేక్షకుల్లో ఒకడినే అనే నమ్మకంతోనే సినిమాలు చేసుకుంటూ వెళుతన్నాను.

**హిట్ లో వచ్చిన రెండు సినిమాలకి.. దీనికి ఎలాంటి తేడా ఉంటుంది ?**

గత రెండు సినిమాలకి ఈ సినిమానికి స్పష్టమైన తేడా ఉంది. అది ట్రైలర్ టీజర్ లోనే చెప్పేసాం. ఈ సినిమా వరల్డ్ వేరు. ఇది మంచి థియేటర్ ఎక్స్పీరియన్స్ ఇచ్చే సినిమా అందుకే అడ్వాన్స్ బుకింగ్స్ కూడా ఈ రేంజ్ లో ఉంటున్నాయని అనుకుంటున్నాను.

**డైరెక్టర్ శైలేష్ కొలను గురించి?**

-శైలేష్ ఇలాంటి ఇంటెన్స్ యాక్షన్ సినిమాలు తీస్తున్నాడు కానీ తను చాలా సెన్సాఫ్ హ్యూమర్ ఉన్న మనిషి. మాటల్లోనే జోకులు పేలిపోతుంటాయి. తనకి ఒక మంచి కామెడీ స్క్రిప్ట్ రాయమని చెప్తుంటాను. తను కామెడీ రాస్తే చాలా బ్రహ్మాండంగా వుంటుంది.

**పారడైజ్ లో వైలెన్స్ హిట్ 3కి మించి ఉంటుందా?**



ఈ రెండు దేనికవే ప్రత్యేకమైన సినిమాలు. పారడైజ్ ఒక ఎపిక్ స్కేల్ లో ఉంటుంది. హిట్ 3 ఒక ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్.

**చిరంజీవి గారి అభిమాని అయిన మీరు ఆయనతో సినిమా నిర్మించడం ఎలా అనిపిస్తుంది?**

అది నాకు ఇంకా డైజెస్ట్ కావడం లేదు. (నవ్వుతూ) ఇదొక ప్రౌడ్ మూమెంట్.



## ఆహా ఓటీటీ సూపర్ హిట్ వెబ్ సిరీస్ "త్రీ రోజెస్" సీజన్ 2 నుంచి యాక్ట్రెస్ కుషిత కల్లపు గ్లింప్స్ రిలీజ్

ఈషా రెబ్బా, హర్ష చెముడు, ప్రిన్స్ సిసిల్, హేమ, సత్యం రాజేశ్, కుషిత కల్లపు ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ త్రీ రోజెస్. ఆహా ఓటీటీలో సూపర్ హిట్టయిన ఈ సిరీస్ కు ఇప్పుడు సీజన్ 2 రాబోతోంది. ఈ సిరీస్ ను మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి షో రన్నర్ గా వ్యవహరిస్తున్నారు. రవి నంబూరి, సందీప్ బొల్ల రచన చేయగా..కిరణ్ కె కరవల్ల దర్శకత్వం వహించారు.

ఈ రోజు త్రీ రోజెస్ సీజన్ 2 నుంచి యాక్ట్రెస్ కుషిత కల్లపు గ్లింప్స్ రిలీజ్ చేశారు. కుషిత కల్లపు క్యారెక్టర్ బోల్డ్, ఫియర్స్, గ్లామరస్ గా ఉండి ఆకట్టుకుంటోంది. త్రీ రోజెస్ సీజన్ 2 కు ఆమె క్యారెక్టర్ వన్ ఆఫ్ ది అట్రాక్షన్ కాబోతోంది. తెలుగు అమ్మాయిలను ఎంకరేజ్ చేస్తున్న ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ ఈ సిరీస్ లో కుషితకు కీలకమైన క్యారెక్టర్ ఇచ్చారు. కుషితకు సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. త్రీ రోజెస్ సీజన్ 2 లో ఆమె క్యారెక్టర్ వైవిధ్యంగా ఉంటూ, యూత్ ను బాగా ఆకట్టుకునేలా వైరల్ కంటెంట్ తో ఉండనుంది. ఇప్పటికే త్రీ రోజెస్ సీజన్ 2 నుంచి రిలీజ్ చేసిన హీరోయిన్ ఈషా రెబ్బా గ్లింప్స్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. త్వరలోనే త్రీ రోజెస్ సీజన్ 2 ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది.



## డిఫరెంట్ సై-ఫై యాక్షన్ థ్రిల్లర్ మూవీ "కిల్లర్" గ్లింప్స్ రిలీజ్

"శుక్ర", "మాటరాని మౌనమిది", "ఏ మాస్టర్ పీస్" వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ "కిల్లర్" అనే సెన్సేషనల్ సై-ఫై యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన హీరోగా పాత్రలో నటిస్తుండటం విశేషం. జ్యోతి పూర్వజ్ హీరోయిన్ గా నటిస్తుండగా...విశాల్ రాజ్, దశరథ, చందూ, గౌతమ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఏయు అండ్ఐ మరియు మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభరెడ్డి ఈ కొలాబ్రేషన్ లో నిర్మాణమవుతున్న రెండవ చిత్రమిది.

ఈ రోజు "కిల్లర్" మూవీ గ్లింప్స్ తెలుగుతో పాటు కన్నడ భాషల్లో రిలీజ్ చేశారు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్, సూపర్ హీరో..ఇలాంటి ఎలిమెంట్స్ తో గ్లింప్స్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. "కిల్లర్" మూవీ గ్లింప్స్ ఎలా ఉందో చూస్తే - ప్రాచీన వైమానిక శాస్త్రంలో ఆశ్చర్యపరిచే మానవ మేథస్సు రహస్యాలు వెల్లడించారు. ఆత్మ కలిగిన యంత్రాలు చూస్తారంటూ వైమానిక శాస్త్రంలో చెప్పిందే నిజం కాబోతోందా అంటూ ఈ గ్లింప్స్ ప్రారంభమైంది. డి బౌండ్ అనే డిజార్డర్ తో బాధపడుతున్న హీరోయిన్ రాయ్, పూర్తిగా కోలుకుంటే పునర్జన్మ ఎత్తినట్లే అని, అప్పుడు ఆమెకు ఎదురు నిలవడం ఎవరి వల్లా కాదని గ్లింప్స్ లో చూపించారు. సూపర్ షీ క్యారెక్టర్ లో జ్యోతి రాయ్ చేసిన స్టన్నింగ్ యాక్షన్, సెటిల్డ్ పర్ ఫార్మెన్స్ హైలైట్ గా నిలుస్తోంది. లవ్, రొమాన్స్, రివేంజ్, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, థ్రిల్లర్ అంశాలతో ఈ సినిమా రూపొందించినట్లు గ్లింప్స్ తో తెలుస్తోంది. మొదలెడదామా అంటూ గ్లింప్స్ చివరలో హీరో, డైరెక్టర్ పూర్వాజ్ పవర్ ఫుల్ డైలాగ్ తో ఆకట్టుకున్నారు. హై క్వాలిటీ మేకింగ్, వీఎఫ్ఎక్స్ గ్లింప్స్ కు ఆకర్షణగా నిలుస్తున్నాయి.

ప్రస్తుతం చిత్రీకరణ తుది దశకు చేరుకుంటున్న "కిల్లర్" సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది.

# జైలర్-2లో రజనీతో బాలయ్య

రజనీకాంత్ జైలర్ సినిమాలో అనేకమంది స్టార్ నటులు తారసపడతారు. మోహన్ లాల్ వంటి దిగ్గజ నటులు ఇందులో కనిపిస్తారు. ఇప్పుడు జైలర్-2 తెరకెక్కుతోంది.

ఈ సినిమాలో బాలకృష్ణ కూడా నటించబోతున్నారన్న వార్త బాలయ్య అభిమానుల్లో జోష్ నింపింది. రజనీకాంత్ ,బాలకృష్ణ కలిసి తెరపై సందడి చేయబోతున్నాఘని కోలీవుడ్ వర్గాలు అంటున్నాయి. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'జైలర్2' మూవీ షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది. ఇందులో ఓ కీలక పాత్ర కోసం నందమూరి బాలకృష్ణను చిత్ర బృందం సంప్రదించిందట. అందుకు ఆయన సుముఖత వ్యక్తం చేసినట్లు- తమిళ



చిత్ర వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, దీనిపై చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. రజనీ-నెల్సన్ కాంబినేషన్‌లో వచ్చిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'జైలర్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. నెల్సన్ టేకింగ్, ఎలివేషన్స్‌కు తోడు రజనీకాంత్ స్టైలిష్ నటన సినిమాకు అదనపు బలాన్ని ఇచ్చింది. ఆ మూవీ కొనసాగింపుగా 'జైలర్2' రూపొందుతోంది.

తొలి భాగంలో శివరాజ్‌కుమార్, మోహన్‌లాల్, జాకీష్రాఫ్ వంటి నటీనటులు సినిమాను మలుపుతిప్పే అతిథి పాత్రల్లో మెరిశారు. ఇప్పుడు అలాంటి పాత్రనే బాలకృష్ణ పోషించబోతున్నారని టాక్. జైలర్'లోనూ బాలకృష్ణను తీసుకుందామని తాను అనుకున్నట్లు నెల్సన్ ఓ సందర్భంలో చెప్పారు. అయితే, బాలకృష్ణకు ఉన్న ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆ పాత్రను తీర్చిదిద్దలేకపోవడంతో ముందుకు వెళ్లలేదని అన్నారు. ఇప్పుడు నెల్సన్ ఆ పని పూర్తి చేసినట్లు తెలుస్తోంది.

# నిర్మాతగా వైవిధ్యమైన కథలు ఎంచుకుంటా

నటిగా వైవిధ్యమైన పాత్రలతో అలరించిన సమంత నిర్మాతగానూ తొలి అడుగు వేసేందుకు సిద్ధమైంది. తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నిర్మించిన తొలి సినిమా 'శుభం' మే 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఒకే రకమైన చిత్రాలకు పరిమితం కావాలని నేను అనుకోవడం లేదు. ఎన్నో కథలు వినడానికి సిద్ధంగా ఉన్నాను. ఒక మహిళగా నాకు ఎలాంటి చిత్రాలు నచ్చుతాయో అలాంటి వాటిని నిర్మించాలని భావిస్తున్నా. రొటీ-న్‌కు భిన్నమైన కథలను రూపొందిస్తానని తెలిపారు. 'శుభం' సినిమా కచ్చితంగా ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకుంటుందని నమ్మకం ఉందన్నారు.



సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల 'శుభం'ని తెరకెక్కించారు. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. వినోదం నిండిన హారర్ థ్రిల్లర్‌గా ముస్తాబైనట్లు ట్రైలర్ ఆధారంగా అర్థమవుతోంది. ఓ ఊర్లోని మహిళలంతా ఒక సీరియల్ చూస్తూ దెయ్యం పట్టినట్లు-గా ప్రవర్తించడం.. వాళ్ల బారి నుంచి ప్రాణాలు కాపాడుకునేందుకు ఆ ఊర్లోని మగవాళ్లంతా అష్టకష్టాలు పడటం.. ఆఖర్లో సమంత మాతాజీగా ప్రత్యేక పాత్రలో కనిపించడం - ట్రైలర్‌లో ఆకర్షణగా నిలిచాయి. అయితే నటిగా కంటే నిర్మాతగానే ఎక్కువ విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. రిస్క్ తీసుకుంటేనే జీవితంలో ముందుకు సాగుతామన్నారు. రిస్క్ తీసుకోకుండా అభివృద్ధిని ఆశించలేం. నాకు సవాళ్లను ఎదుర్కోవడం ఇష్టం. ఎన్నోసార్లు రిస్క్ తీసుకున్నాను. 15 సంవత్సరాల నా కెరీర్‌లో కథల గురించి తెలుసుకున్నాను. ఆ అనుభవంతోనే నిర్మాతగా మారాను. నాకు మంచి టీమ్ దొరికింది. సినిమాలో భాగమైనప్పుడు నటిగా కంటే నిర్మాతగా ఎక్కువ బాధ్యతలు ఉంటాయని అర్థమైంది. ఎన్నో విషయాలను పరిశీలించాలి. నేను ఈ సినిమా షూటింగ్ సమయంలో ప్రొడ్యూసర్‌గా ఎన్నో విషయాల గురించి సమగ్రంగా తెలుసుకున్నాను. ఇంకా తెలుసు కోవాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని భావిస్తున్నట్లు చెప్పారు. ఖ

## కింగ్‌డమ్' చిత్రం నుండి మొదటి గీతం 'హృదయం లోపల' ప్రోమో విడుదల

'కింగ్‌డమ్' చిత్రం నుండి అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మొదటి గీతం 'హృదయం లోపల' ప్రోమో విడుదలైంది. విడుదలైన క్షణాల్లోనే అందరి మనసుని దోచేసింది.కథానాయకుడు విజయ్ దేవరకొండ, దర్శకుడు గౌతమ్ తిన్ననూరి, సంగీత దర్శకుడు అనిరుధ్ త్రయం చేతులు కలిపితే అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా ప్రోమో ఉంది. ప్రోమోలో విజయ్, భాగ్యశ్రీ బోర్సే జోడీ చూడ ముచ్చటగా ఉంది. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ చక్కగా కుదిరింది. పూర్తి గీతం మే 2వ తేదీన విడుదల కానుంది."వారు బ్రతకడానికి ప్రేమను నటిస్తారు, కానీ త్వరలోనే అది నిజమనిపిస్తుంది." అనే వాక్యాన్ని నిర్మాతలు జోడించారు. దానిని బట్టి చూస్తే.. ప్రధాన పాత్రలు మొదట ప్రేమలో ఉన్నట్లు నటిస్తాయి, కానీ చివరికి నిజంగానే ప్రేమలో పడిపోతాయని అర్థమవుతోంది.విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. సినిమా పట్ల ఆసక్తిని, అంచనాలను రెట్టింపు చేస్తున్నాయి. జోమోన్ టి. జాన్ మరియు గిరీష్ గంగాధరన్ ఛాయాగ్రహణం అత్యున్నత స్థాయిలో ఉంది. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఈ చిత్ర ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.
మే 2న విడుదల కానున్న 'హృదయం లోపల' గీతం ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రోమోలో అనిరుధ్ సంగీతం కట్టిపడేసింది. అలాగే అనిరుధ్, అనుమిత నదేశన్ తమదైన గాత్రంతో మెప్పించారు. ఈ మనోహరమైన గీతానికి కెకె సాహిత్యం అందించారు. దార్గై తన కొరియోగ్రఫీతో ఈ పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చారు.దర్శకుడు గౌతమ్ తిన్ననూరి అద్భుతమైన కథను, అంతే అద్భుతంగా తెరకెక్కిస్తూ 'కింగ్‌డమ్'తో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి సిద్ధమవుతున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్, శ్రీకరా స్టూడియోస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756